సండే మ్యాగజైన్
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-4-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 85 పేజీలు: 8+16 వెల: 8.00


మణిపూర్‌లో మళ్లీ పెరిగిన ఉద్రిక్తతలు
కేదార్‌నాథ్‌కు 90 వేల మంది భక్తుల రాక
5

666 క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా
దేశవ్యాప్తంగా 23 ప్రాంతాల్లో తీవ్ర నష్టం
ఉక్రెయిన్‌పై రష్యా ముప్పేట దాడి 3



పాకిస్థాన్‌లో 1.1కోట్ల మంది ఆకలికేకలు 5



పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం
గ్యాస్ సరఫరాలో తీవ్రస్థాయికి సమస్యలు
కొత్త కనెక్షన్లకు బ్రేక్ 5







## అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీలుగా గ్రీన్ సిగ్నల్

### పెండింగ్ ఫైలుపై ఆమోదముద్రవేసిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా

### మూడేళ్లుగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీల వివాదంతో ఆలస్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణ రాష్ట్రంలో మంత్రి అజారుద్దీన్, కోదండ రామ్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు లైన్‌క్లియర్ అయింది. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల ఫైల్‌పై గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వెలువ డనుంది. అయితే ఇప్పటికి గత మూడేళ్లుగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోతారు. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు త్వరగా ఆమోదం తెలపాలని ఇటీవల సీఎం గవర్నర్‌ను కోరారు. గత సంవత్సరం అక్టోబరు 31న మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ మైనార్టీ సంక్షేమ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 30వ తేదీతో ఆయనకు ఆరునెలల గడువు ముగియనుంది ఆయన మంత్రిగా కొనసాగాలంటే ప్రమాణ స్వీకారం చేసిన రోజునుంచి ఆరునెలలలోపు శాసనసభ లేదా శాసన మండలిలో సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇటీవల సీఎం లోక్‌భవన్‌లో గవర్నర్ ప్రతాప్‌సింగ్ శుక్లాతో ప్రత్యేక సమావేశమైన విషయం తెలిసిందే. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్ పేర్లను రాష్ట్ర మంత్రివర్గం ఇదివరకే ఆమోదించి పంపగా ఫైల్ లోక్‌భవన్‌లో పెండింగ్‌లో ఉంది. ఇదే విషయంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి గవర్నర్‌ను కలిసి వివరించిన విషయం తెలిసిందే. అయితే ఈ సమావేశానికి ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి గవర్నర్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ నిర్వహించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గవర్నర్ వెంటనే తమ >>2



శనివారం ప్రధాని మోదీతో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్

## నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా డా.అశోక్

### కొత్త కమిటీ నియామకం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాత వార్త:** నీతి ఆయోగ్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. దీనికి కొత్త టీమ్‌ను ఏర్పాటు చేస్తూకేంద్రం నిర్ణయం తీసుకుంది. నీతి ఆయోగ్‌కు వైస్ చైర్మన్‌గా సీనియర్ ఆర్థికవేత్త డాక్టర్ అశోక్ లాహిరిని నియమించింది. అలాగే మాలిక్యులర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ గోబర్ధన్ దాస్ సభ్యుడిగా నియమితులయ్యారు. వైస్ >>2

మే9న ప్రధాని తెలంగాణకు రాక 2

# ఏరోస్పేస్ హబ్

### సాంకేతికంగా తెలంగాణ ముందుకు

### రాకెట్ విక్రమ్-1ను శ్రీహరికోటకు జెండా ఊపి పంపిన సిఎం రేవంత్‌రెడ్డి

### రాకెట్‌ను రూపొందించిన స్కైరూట్ ఏరోస్పేస్ బృందాన్ని ప్రశంసించిన సిఎం

### రెండేళ్లలో ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతుల్లో 117.9 శాతం వృద్ధి

### స్కిల్స్ వర్సిటీ పరిధిలోకి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు: సిఎం రేవంత్



శనివారం హైదరాబాద్‌లో ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1ను పరిశీలిస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్25:** దేశంలో ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ అవతరించనుందని, రాష్ట్రం ఏరోస్పేస్ రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ హైదరాబాద్ నగరంలోనే రూపకల్పన చేసి, అభివృద్ధి చేసిన ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1ను శ్రీహరికోటకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్ బాబుతో కలిపి జెండా ఊపి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశపు మొట్ట మొదటి ప్రైవేటు ఆర్బిటల్ ప్రయోగ ప్రయత్నం చేయడానికి స్కైరూట్ సిద్ధంగా ఉండటం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ప్రయోగ స్థలానికి రాకెట్ లాంఛనంగా బయలుదేరింది. రాబోయే నెలల్లో భారతదేశపు మొట్టమొదటి ప్రైవేటు ఆర్బిటల్ ప్రయోగానికి స్కైరూట్ సిద్ధమవనుంది. ఈ సందర్భంగా స్కైరూట్ బృందాన్ని సీఎం ప్రశంసించారు. ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకువెళ్లేందుకు భారతదేశపు మొట్టమొదటి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌ను స్కైరూట్ హైదరాబాద్ లో అభివృద్ధి చేయడం ఏరోస్పేస్ రంగంలో ఈ రాష్ట్ర వృద్ధికి ఇదొక మైలురాయి అని అభివర్ణించారు. ఈ సంస్థ 2022లో తన తొలి రాకెట్‌ను ప్రయోగించిందని, అయితే, ఇంత తక్కువ సమయంలోనే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం హర్షణీయమన్నారు. ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ భారతదేశంలోనే మొదటి స్థానంలో ఉందని సీఎం పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజాలు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఉన్నాయన్నారు. 2047 నాటికి ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్నది తెలంగాణ లక్ష్యమని సీఎం రేవంత్ తెలిపారు. ఏరోస్పేస్ రంగాన్ని ఒక కీలక వృద్ధిరంగంగా తమ ప్రభుత్వం >>2

## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదలీ



### సంజయ్‌కుమార్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు..

### పంచాయతీరాజ్ స్పెషల్ సిఎస్‌గా దాన కిశోర్..

### టిఆర్ అండ్ బికి ప్రావీణ్య

### పరిశ్రమల శాఖకు కృష్ణా ఆదిత్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు అయ్యాయి. సెక్రటరీల నుంచి జిల్లా కలెక్టర్ల వరకు భారీగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు బదిలీలు చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న సంజయ్‌కుమార్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిశోర్‌ను పంచాయతీరాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేశారు. గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆయన కొనసాగనున్నారు. టిఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శిగా ప్రావీణ్య నియామకం అయ్యారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శింగా కృష్ణాఆదిత్య, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బిఎం సంతోష్,ఇంటర్ బోర్డ్ డైరెక్టర్‌గా అభిలాష అభినవ్, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా జి.వి, శ్యామ్ ప్రసాద్‌లాల్ >>2

## చర్చల కోసం పాక్ వెళ్లొద్దు: ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** ఇరాన్‌తో చర్చలకోసమని పాకిస్తాన్‌కు వెళ్లబోయే అమెరికా ప్రతినిధిబృందానికి ఆదేశం వెళ్లవద్దని ట్రంప్ ఆదేశించారు. ఫలితంలేని చర్చలకోసం అంతదూరం ఎందుకని తానే వద్దన్నట్లుట్రంప్ ప్రకటించారు. అమెరికాతో నేరుగా చర్చలు ఉండవని చెప్పిన ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ ఆరాగ్చీ బృందం పాకిస్తాన్‌నేతలతో >>2



## ఇక సర్కార్ 'మెట్రో'

### 1 నుంచి మెట్రోరైలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి

### బోర్డు చైర్మన్‌గా సిఎస్ కె.రామకృష్ణారావు

### ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ నియామకం

### సభ్యులుగా జయేశ్, వికాస్‌రాజ్, సుల్తానియా, శివధర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్25:** తెలంగాణ రాష్ట్రంలో మెట్రో రైలు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థలో భారీ మలుపు చోటు చేసుకుంది. ఇన్నాళ్లూ ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పిపిపి) నడుతుస్తున్న హైదరాబాద్ మెట్రో రైలును పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుంటూ తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈక్రమంలో ఎల్ అండ్ టి మెట్రో రైల్ హైదరాబాద్ సంస్థకు ఉన్న 100శాతం ఈక్విటీ వాటాను సుమారు రూ.15వేల కోట్ల వ్యయంతో కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ఈ ప్రక్రియను ముగించింది. ఈ మేరకు మే 1 నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి హైదరాబాద్ మెట్రోరైలు రానుంది. ఈమేరకు హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణకు ప్రభుత్వం కమిటీ వేసింది. సీఎస్ రామకృష్ణారావు ఛైర్మన్‌గా మెట్రోరైలు కమిటీ ఏర్పాటు చేయగా హెచ్ఎంఆర్ఎల్ నిర్వహణకు 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. హెచ్ఎంఆర్ఎల్ ఎండీగా ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు తీసుకోనున్నారు. హెచ్ఎంఆర్ఎల్ డైరెక్టర్లుగా జయేశ్‌రంజన్, వికాస్‌రాజ్(రోడ్డు రవాణా), సందీప్ కుమార్ సుల్తానియా(ఆర్థిక శాఖ), శివధర్‌రెడ్డి(డిజిపి), అశోక్‌రెడ్డి(హైదరాబాద్ జలమండలి ఎండీ), జితేశ్ వి.పాటిల్ ఉండగా హెచ్ఎంఆర్ఎల్ జాయింట్ ఎండీగా శివేంద్రప్రతాప్ నియామకమయ్యారు. ఈ నెలాఖరులోగా(ఏప్రిల్) హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు స్వాధీనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. ఈ మేరకు మొదటి దశ స్వాధీనానికి అవసరమైనటువంటి ప్రక్రియకు సంబంధించి జీవో నం.127ను మెట్రోపాలిటన్ ప్రాంతం, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ జారీచేశారు. ఎల్అండ్‌టీకి ఉన్న 100 శాతం ఈక్విటీ వాటా >>2

## కాంగ్రెస్‌కు తిరుగులేదు



### ఎన్ని పార్టీలు వచ్చినా మళ్లీ అధికారం 'చేతి'కే

### కవిత పార్టీకి ప్రజామోదం ఉండదు: పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కవిత పార్టీ వచ్చిన రేపు ఎన్నిపార్టీలు వచ్చిన కాంగ్రెస్‌కి తిరుగులేదనీ మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమనీ టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తంచేశారు.గాంధీ భవన్‌శనివారం విలేఖరులతో మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ 2014 నుంచి 2023 బిఆర్ ఎస్ దోపిడీలో కవిత కి భాగస్వామ్యం ఉందనీ, దోపిడి పై కవిత వివరణ ఇవ్వడం లేదనీ అందువల్ల ఆమె పార్టీకి ప్రజామోదం ఉండదనీ అభిప్రాయపడ్డారు. ప్రజా స్వామ్యంలో కొత్త పార్టీలకు స్వాగతం,కవిత పార్టీ పెట్టినందుకు అభినందనలు కానీ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తన భాగస్వామ్యంను ఉన్న మాట మరిచిపోవద్దని గుర్తుచేశారు. మహిళ సాధికారత కోసం కృషి చేస్తున్న వ్యాఖ్యలు సిఎం రేవంత్ పై కవిత వ్యాఖ్యలు అర్థరహితమనీఅన్నారు. మహిళ కేంద్రంగా ప్రజా పాలన ప్రజల ఆకాంక్షల మేరకు పాలన రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతోందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పట్టణీకరణ వరకు ప్రజలు సంతృప్తిగా ఉన్నారనీ ఆయన పాలనపై విమర్శలు చేయడం కవిత స్థాయికితగదని చెప్పారు. కెసిఆర్ చుట్టూ గుంట నక్కలు ఉన్నాయా? పంది కొక్కులు ఉన్నాయా? పదేళ్లలో కవితకి తెలియదా? అని ప్రశ్నించారు. కెటిఆర్ గురించి కవితకే ఎక్కువ తెలుసనీ కెటిఆర్‌కు రాజకీయం తెలియదని >>2

## తొలుత ఇళ్లు.. రెండోదశలో జనగణన

### రాష్ట్రంలోని ప్రతి కుటుంబ సమాచారం సేకరిస్తాం

### నేటి నుంచి మే 10 వరకు 'సెల్ఫ్ ఎన్యూమరేషన్'

### జనగణన రాష్ట్ర డైరెక్టర్ భారతీ హోళికేరి 2



శనివారం మునీరాబాద్ శంభారావులో ప్రసంగిస్తున్న కవిత

## కవిత నాయకత్వంలో కొత్త 'టీఆర్ఎస్'

### తెలంగాణకు మళ్లీ ఉద్యమ ఆత్మకావాలి

### యువ, మహిళా నాయకత్వాలను బలోపేతం చేస్తాం

### కెసిఆర్ ప్రస్తుతం ఓ మరమనిషి

### 'తెలంగాణ రాష్ట్ర సేన'తో కొత్త రాజకీయ యుగం: కవిత

**మేడ్చల్, ఏప్రిల్ 25. ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమ లక్ష్యాలు దారి తప్పాయని కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఆరోపించారు. తెలంగాణ రాజకీయాలు ధనికుల, పెత్తందారి వ్యవస్థలో మగ్గుతున్నాయని, అభివృద్ధి, సామాజిక >>2



శనివారం హైదరాబాద్‌లో లొంగిపోయిన మావోయిస్టులు



శనివారం లొంగిపోయిన మావోయిస్టుల ఆయుధాలను పరిశీలిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి

## మరో 47 మంది మావోయిస్టులు లొంగుబాటు

### వారందరు దండకారణ్య దళాలకు చెందిన వారే..

### ఛత్తీస్‌గఢ్ కూడా మావోయిస్టు రహితం: డిజిపి శివధర్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, పీపుల్స్ లెబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్, దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీలోని మూడు, తొమ్మిది, 30వ బెటాలియన్‌కు చెందిన 47 మంది అజ్ఞాత నక్సలైట్లు శనివారం డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా వీరు తమ వద్ద వున్న 32 ఆయుధాలను, 515 తూటాలు, మందు పాతరలను పేల్చేందుకు వాడే వంద కిలోల కార్డ్‌టెక్స్ వైర్లు, 26 మ్యాగజైన్లను సమర్పించారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్ రె డ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇప్పటికే మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారగా ఛత్తీస్‌ఘడ్ కూడా ఇదే దిశలోకొనసాగుతోందని అన్నారు. కేంద్రం ఈ విషయాన్ని ప్రకటించిందని ఆయన వెల్లడించారు. ఛత్తీస్‌ఘడ్ నుంచి ఇదే ఆఖరి పెద్దలొంగుబాటుగా ఆయన అబివర్ణించారు. మావోయిస్టులు ఆ యుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన మరోమారు పిలుపునిచ్చారు. ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్య ప్రాంతంలో వున్న నక్సలైట్లలో మెజారిటి వర్గం ఇప్పటికే లొంగిపోయారని, మిగిలిన వారు అరకొరగా వుండే వీలుందని, వీరు కూడా త్వరలో లొంగిపోయే వీలుందని ఆయన తె లిపారు. లొంగిపోయిన >>2



శనివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలిసిన డిజి పదోన్నతి పొందిన సిటీ కమిషనర్ సజ్జనార్. చిత్రంలో డిజిపి శివధర్‌రెడ్డి

## సిఎం రేవంత్‌ని కలిసిన పదోన్నతులు పొందిన ఐపిఎస్ అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** డిజిలుగా పదోన్నతులు అందుకున్న ఆరుగురు సీనియర్ ఐపిఎస్ అధికారులు శనివారం నాడు సిఎం రేవంత్ రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వీరి వెంట డిజిపి శివధర్ రెడ్డి కూడా వున్నారు. సిఎంతో భేటీ అయిన వారిలో 1995 బ్యాచ్‌కు చెందిన శాంతి భద్రతల డిజి మహేష్ భగవత్, పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాస రావు, ఎస్‌పిఎఫ్ డిజి స్వాతి లక్రా, 1996 బ్యాచ్‌కు చెందిన సిటీ పోలీసు కమిషనర్ సజ్జన్నర్, గ్రేహౌండ్స్ డిజి అనిల్ కుమార్, సిఐడి బాస్ చారుసిన్హా వున్నారు. ఈ సందర్భంగా పదోన్నతులు అందుకున్న ఐపిఎస్‌లను సిఎం అభినందించారు.

## చర్చల కోసం పాక్ వెళ్లొద్దు: ట్రంప్

>> సమావేశం అయి తమ డిమాండ్ల జాబితాను అందచేసి తిరిగి వెళ్లిపోయింది. దీనితో ట్రంప్ ఆగ్రహానికి లోనయ్యారు. అలాగే వైట్‌హౌస్‌నుంచి ఈవ్ విట్కాఫ్, జారెడ్‌కుష్ణర్‌లు కూడా శాంతిచర్చల కోసం ఇస్లామాబాద్‌కు బయలుదేరేందుకు సిద్ధం అయ్యారు. ఉపాధ్యక్షుడు జెడివాన్స్ మాత్రం చర్చలను వైట్‌హౌస్‌నుంచి పర్యవేక్షిస్తారు. ఫలితంలేని చర్చలకోసం ఎందుకని చెప్పానని, అయితే ఇరాన్ తమను ఎప్పుడయినా సంప్రదించవచ్చని అన్నారు.

## మే9న ప్రధాని తెలంగాణకు రాక

**హైదరాబాద్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో మే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు లాంఛనంగా శంకుస్థాపన చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో కేంద్రం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది.ఎంఎంటిఎస్ రెండవ దశను జాతికి అంకితం చేస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ఈ ఆసుపత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది.

## రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదలీ

>> నియమితులయ్యారు. మొత్తం 30 మంది బదలీ కాగా,అందులో కొందరికి వివిధ శాఖలకు ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు.

**వివరాలు ఇలా ఉన్నాయి.**

| ఐఎఎస్ అధికారి | పోస్ట్ |
|---|---|
| సంజయ్‌కుమార్ | స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ భవన్,ఢిల్లీ |
| ఎం.దానకిషోర్ | స్పెషల్ సిఎస్, పంచాయతీరాజ్ |
| బి.విజయేందిర | సెక్రటరీ,ఎస్సీడి డిపార్ట్‌మెంట్ |
| హరిచందన దాసరి | సెక్రటరీ,ఎల్ఈటీ అండ్ ఎఫ్ |
| కృష్ణ ఆదిత్య | స్పెషల్ సెక్రటరీ,ఇండస్ట్రీస్ |
| హనుమంతు కొండిబా | సీఈవో, ఆరోగ్యశ్రీ |
| పి.ప్రావిణ్య | స్పెషల్ సెక్రటరీ, టిఆర్ అండ్‌బి |
| బిఎం సంతోష్ | స్పెషల్ సెక్రటరీ, ట్రైబల్ వెల్ఫేర్ |
| అనుదీప్ దురిశెట్టి | జాయింట్ సెక్రటరీ,ఐటీఈ అండ్ సి |
| అభిలాష్ అభినవ్ | డైరెక్టర్,కార్యదర్శి, ఇంటర్మీడియట్ |
| శ్యామ్ ప్రసాద్‌లాల్ | డైరెక్టర్ సివిల్ సప్లయీస్ |
| జి.ముకుందరెడ్డి | స్పెషల్ కమిషనర్ ఐఅండ్ పిఆర్ |
| అపూర్వ్ చౌహాన్ | ప్రాజెక్ట్ డైరెక్టర్(సిఎంఆర్ఓ), సిసిఎల్ఏ |
| భావేశ్ మిశ్రా | కలెక్టర్,నిర్మల్ డిస్ట్రిక్ట్ |
| ప్రియాకం అలా | కలెక్టర్,హైదరాబాద్ |
| ప్రతీక్ జైన్ | కలెక్టర్,సంగారెడ్డి |
| దివాకర టిఎస్ | కలెక్టర్,ఖమ్మం |
| హేమంత్ సహదేవ్ | కలెక్టర్,ములుగు |
| చెక్కా ప్రియాంక | కలెక్టర్,నారాయణపేట్ |
| హేమంత్ కేశవ్ | కలెక్టర్,నాగర్‌కర్నూల్ |
| మంద మకరందు | పిఒ ఐటిడిఏ, ఉట్నూర్ |
| లెనిన్ వత్సల్ టొప్పో | పిఒ,ఐటిడిఏ,ఏటూరునాగారం |
| కోప్పిశెట్టి కిరణ్మయి | అదనపు కలెక్టర్,రంగారెడ్డి |
| యువరాజ్ మార్మట్ | అదనపు కలెక్టర్,ఆసిఫాబాద్ |
| పి.ఉదయ్‌కుమార్ | జోనల్ కమిషనర్,జిహెచ్ఎంసీ, గోల్కొండ |
| బదావత్ సంతోష్ | జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసీ, ఖైరతాబాద్ |
| నారాయణ అమిత్ | జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసీ, శేరిలింగంపల్లి |
| వికాస్ మహతో | జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసీ, ఎల్‌బినగర్ |
| మయాంక్ సింగ్ | జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసీ, కూకట్‌పల్లి |
| ఎస్.శ్రీనివాస్‌రెడ్డి | జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసీ, రాజేంద్రనగర్ |

## గ్రీన్ సిగ్నల్

>> ఆమోదం తెలుపుతారా? అదనపు సమాచారం కావాలని ప్రభుత్వాన్ని కోరతారా? అనే సందేహాలు ఉండేవి. చివరిగా గవర్నర్ ఆమోదంతో అందరి సందేహాలు తొలగిపోయాయి. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్ 2024 ఆగస్టు 16న ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆయనను ఎమ్మెల్సీగా నియమిస్తూ తెలంగాణ గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆయనను ఎమ్మెల్సీగా నియమిస్తూ 2024 జనవరి 27న జారీ చేసిన్ గెజిట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర హైకోర్టు అప్పట్లో కొట్టివేసింది. ఆ ఉత్తర్వులను ఆయన సుప్రీం కోర్టులో సవాల్ చేయలేదని, అందువల్ల 2024 ఆగస్టు 14న సుప్రీం కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా ప్రయోజనం పొందే అర్హత వారికి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే సమయంలో కొంత పొరపడ్డామని, గవర్నర్ ఇకమీదట ఏదైనా కొత్త నియామకాలు చేపడితే అవి కోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటాయని చెప్పడం తమ ఉద్దేశం అని తెలిపింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను పరిగణనలోకి తీసుకుని మధ్యంతర ఉర్వులను సవరిస్తున్నట్లు ప్రకటించింది. తర్వాత 2025 ఆగస్టు 30న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసే ప్రక్రియను చేపట్టింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, మహమ్మద్ అజారుద్దీన్ పేర్లను గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వీరి నియామక ఫైళ్లపై శనివారం సంతకం చేశారు. ఎట్టకేలకు గవర్నర్ ఆమోదముద్ర పడటంతో ఎమ్మెల్సీల నామినేషన్‌పై కొన్ని గంటల్లో గెజిట్ నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి. గెజిట్ వచ్చిన వెంటనేఏ ఆదివారం లేదా సోమవారం కోదండరామ్, అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేసే అవకాశం ఉంది.

**తనకు మంత్రి పదవిపై ఆశలేదు: కోదండరామ్**

ఎమ్మెల్సీగా నియామకం ఖరారైన అనంతరం తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవిపై ఎలాంటి ఆశ లేదని, ప్రజా సమస్యలపై గొంతు వినిపించేందుకే ఎమ్మెల్సీ బాధ్యతను స్వీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.వ్యక్తిగత లాభంకంటే ప్రజా ప్రయోజనాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

**26-04-2026, ఆదివారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**వైశాఖమాసం, ఉత్తరాయణం**
**వసంత ఋతువు, శుక్లపక్షం, అశ్విని కార్తె**
దశమి సా.6.11
మఖ రా.8.30
వర్జ్యం : ఉ.8.19-ఉ.9.57, 2)తె.4.47-ఉ.6.26
దు.సా.4.40-సా.5.31
శుభసమయం: ఉ.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం:** విలువైన వస్తువులు భద్రత కొత్త వస్తువులను కొనుగోలుచేయునప్పుడు ఇన్సూరెన్స్ విషయమై మరువకండి.

**వృషభం:** అప్పు ఇవ్వడం, అప్పు తీసుకోవడం రెండు ముప్పుగా పరిణ మిస్తాయి. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వస్త్రలాభం.

**మిథునం:** అర్థం లేని రాద్ధాంతాలతో కాలాన్ని వృధాగా గడుపుతున్నటువంటి శ్రేయోభిలాషులకు హితోపదేశం చేస్తారు.

**కర్కాటకం:** అభివృద్ధే ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తారు. కొంత పురోభివృద్ధిని కూడా సాధిస్తారు. బంధువుల కలయిక.

**సింహం:** కార్యాలయంలో మెరుగైన పనితనాన్ని కనబరచి అధికారుల మెప్పును అందుకోగలుగుతారు. వస్త్రలాభం.

**కన్య:** వృత్తి పరంగా మీరు చూపే శ్రద్ధ ప్రశంసనీయంగా ఉంటుంది. వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడుతాయి.

**తుల :** నూతనగృహం, వాహనం కొనుగోలు దాదాపుగా ఖాయమవుతుంది. సోదరులను కలుస్తారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** కీలక విషయాలలో ఆచితూచి వ్యవహరించడం మంచిది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన తగాదాలు తొలుగుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. పుణ్యక్షేత్ర సందర్శనం దక్కుతుంది. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబ ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సుదీర్ఘమైన ఫోన్ సంభాషణలు సాగిస్తారు. వస్త్రలాభం.

**మీనం:** లాభం నష్టం రెండూ నరి సమానంగా ఉంటాయి. వస్తు భద్రతపట్ల జాగ్రత వహించండి. ఆరోగ్యం జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఏరోస్పేస్ హబ్

>> పరిగణిస్తున్నట్టు వివరించారు. డిసెంబర్ 2023 నుంచి ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ అసాధారణ వృద్ధి నమోదు చేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2023-24, 2024-25 మధ్యలో దేశంలోనే ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9శాతం అత్యధిక వృద్ధిని నమోదు చేసిందన్నారు. అయితే, ఈ వృద్ధికి విమాన విడిభాగాలు, రక్షణ పరికరాలే ప్రధానంగా దోహద పడ్డాయన్నారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక దిగ్గజాలతో భాగస్వామ్యాల ద్వారా ఏరోస్పేస్ రంగం అవసరాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలపై తమ ప్రజా ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. అందుకు అవసరమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభతో స్కైరూట్ వంటి కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి తమ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రతిభావంతులకు నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) త్వరలో ఉన్నతీకరించబడనున్న పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఆయన వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా, ఏటీసీలను, పాలిటెక్నిక్ కళాశాలలు, రెండింటినీ స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తామన్నారు. ఈ సంస్థల్లో శిక్షకులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంపైనే తాము దృష్టి కేంద్రీకరించినట్టు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏటీసీల్లో సిబ్బందికి టాటా టెక్నాలజీస్ ఇప్పటికే శిక్షణ అందిస్తున్నట్టు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనకు స్పందనగా... స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ, కోఫౌండర్ పవన్ కుమార్ చందన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కలిసి పనిచేయడానికి ఆసక్తిని వ్యక్తం చేశారు. స్కిల్స్ యూనివర్సిటీ ఆలోచన ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా తమకు అవసరమైన ప్రతిభావంతులు దొరకడం సుగమం అవుతుందని పవన్ కుమార్ అన్నారు. పరిశ్రమలుగా తాము ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నైపుణ్యత, శిక్షణే అని ఆయన చెప్పారు. స్కిల్స్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కావడం తమకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇక హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఉన్న ఏటీసీను సందర్శించాల్సిందిగా ముఖ్యమంత్రి స్కైరూట్ సంస్థను ఆహ్వానించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పాఠ్యప్రణాళికను మార్చడంలో స్కిల్స్ యూనివర్సిటీ కల్పిస్తున్న వెసులుబాటును ఆయన సందర్భంగా గుర్తు చేశారు. ఇక రాష్ట్ర పాఠశాల విద్యా వ్యవస్థలోని లోపాలను పరిష్కరించడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికల గురించి కూడా సీఎం ప్రస్తావించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదని ఆయన అన్నారు. దీనిని పరిష్కరించడానికి తాము ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, స్కైరూట్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ నాగ భరత్ డాకా, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఏరోస్పేస్ పార్క్‌లో ..స్కైరూట్ ఏరోస్పేస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించారు.

## కవిత నాయకత్వంలో కొత్త 'టిఆర్ఎస్'

>> న్యాయమే ధ్యేయంగా ప్రజల ముందుకు కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నామని చెప్పారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ గ్రామంలోని అద్వయ కన్వెన్షన్ హాలులో కొత్త రాజకీయ శంఖారావం పూరించి తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీని కవిత ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, రాష్ట్రం ఏర్పడినా ఉద్యమ లక్ష్యాలు మార్గం తప్పాయని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోరాడిన సామాన్య కార్యకర్తలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పక్కన పెట్టారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రజల ఆత్మగౌరవ పోరాటమైతే, నాటి ఉద్యమ ఫలితాలు నేడు కొందరి చేతుల్లో కేంద్రీకృతమయ్యాయని విమర్శించారు. ప్రజల పార్టీగా ప్రారంభమైన వ్యవస్థ ఇప్పుడు ధనికుల పార్టీగా మారిపోయిందని, కార్యకర్తలకు తలుపులు మూసుకుపోయాయని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయాలు ప్రజలకు కాకుండా కొంతమంది నాయకులకు మాత్రమే పరిమితమయ్యాయని ఆమె ఆరోపించారు. ప్రతి గ్రామం నుంచి, ప్రతి వార్డు నుంచి యువ నాయకత్వాన్ని తీసుకువస్తామని, రాజకీయాల్లో కొత్త తరానికి పెద్దపీట వేస్తామని ప్రకటించారు. యువతలో ఉన్న శక్తిని అభివృద్ధి దిశగా మలచడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో వీరోచితంగా పోరాడారని మహిళలకు అధికార వ్యవస్థలో తగిన స్థానం దక్కలేదని అన్నారు. మహిళలు కేవలం ఓటర్లుగా కాకుండా



శనివారం మునీరాబాద్‌లో కవిత కొత్త పార్టీ శంఖారావంలో కళాకారుల నృత్యాలు

నిర్ణయాధికారులుగా ఎదగాలని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

సామాజిక న్యాయం లేకుండా తెలంగాణ అభివృద్ధి అసంపూర్ణమని ఆమె స్పష్టం చేశారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాలు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందేనన్నారు. కొద్దిమంది మాత్రమే ఎదిగితే దాన్ని అభివృద్ధి అనలేమని, ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరితేనే నిజమైన తెలంగాణగా భావిస్తామని చెప్పారు. రైతు కష్టపడి పండించిన పంటకు సరైన ధర రావడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు ఇంకా సమస్యగానే ఉన్నాయని అన్నారు. గ్రామాలు బలపడితేనే రాష్ట్రం బలపడుతుందని పేర్కొన్నారు.

ఇచ్చిన హామీలను మరిచి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. సమాజిక న్యాయానికి బీజేపీ బద్ధ వ్యతిరేకి అని, ఆంధ్రాలో ఉన్న ఐదు గ్రామాలను ఆ పార్టీ ఎంపీలు తెలంగాణకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆనాటి కేసీఆర్ వేరు నేటి కేసీఆర్ వేరు మర మనిషిగా ఉన్నారని, కేసీఆర్ ఉద్యమ రథ చక్రం దారి తప్పి విరిగిపోయిందన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే పలకరించడానికి రాకుండా గుంట నక్కల చేతిలో బందీ అయిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు రావడం లేదని, పరీక్షల్లో గందరగోళం జరుగుతోందని, చదువుకున్న యువత నిరాశలో ఉందని అన్నారు. యువతను కేవలం ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని విమర్శించారు. మహిళలకు సరైన ప్రాధాన్యం లేదు తెలంగాణ ఉద్యమంలో మహిళలు ముందుండి పోరాడినా, అధికారంలో వారికి తగిన గుర్తింపు, భాగస్వామ్యం రాలేదని అన్నారు. మహిళలను రాజకీయాల్లో ప్రతీకలుగా మాత్రమే వాడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ప్రత్యామ్నాయం అవసరమని, ప్రస్తుత రాజకీయ పార్టీలు ప్రజల్లో నమ్మకం కోల్పోతున్నాయని, ప్రజలకు కొత్త ప్రత్యామ్నాయం అవసరమైందని అందుకే టీఆర్ఎస్ మీ ముందుకు వచ్చిందని తెలిపారు.

## నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా డా.అశోక్

>> ఛైర్మన్‌గా నియమితులైన అశోక్ లాహిరి నాలుగు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉన్న దేశంలోని అత్యంత సీనియర్ ఆర్థికవేత్తలలో ఒకరుగా ఉన్నారు. ఆయన గతంలో భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా పనిచేశారు. అంతేకాకుండా ఫైనాన్స్ కమిషన్ సభ్యునిగా కూడా విశేష సేవలందించారు. అదేవిధంగా ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి ముఖ్యమైన అంతర్జాతీయ సంస్థల్లో వివిధ హోదాల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది. ఇక నీతి ఆయోగ్ సభ్యునిగా ఎంపికైన డాక్టర్ గోబర్ధన్ దాస్ మూడు దశాబ్దాలుగా మాలిక్యులర్ సైన్స్ ప్రొఫెసర్‌గా విశేష గుర్తింపు పొందారు. ఇమ్యునాలజీ, అంటు వ్యాధులు, సెల్ బయాలజీ విభాగాల్లో ఆయన పేరుగాంచారు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో ఆయనకున్న అపార జ్ఞానం దేశ విధాన రూపకల్పనలో కీలక పాత్ర పోషించనుందని కేంద్రం పేర్కొంది.

## మావోయిస్టులు లొంగుబాటు

>> మావోయిస్టులకు తెలంగాణలో పునరావాస పథకంతో పాటు కేంద్రం నుంచి అందుతున్న ప్యాకేజి అమలు చేస్తున్నామని డిజిపి తెలిపారు. 2024 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 818 మంది నక్సలైట్లు లొంగిపోగా ఇందులో 2026లోనే 260 మంది వున్నారని డిజిపి తెలిపారు. 2024లో 49 మంది, 2025లో 509 మంది లొంగిపోయారని ఆయన తెలిపారు. లొంగిపోయిన నక్సలైట్లు తమ వద్ద వున్న 334 ఆయుధాలను స్వాధీనం చేశారని, ఇందులో ఈ ఏడాదిలోనే 238 వున్నాయని డిజిపి తెలిపారు. గడచిన రెండేళ్ల వ్యవధిలో రాష్ట్రంలో నక్స లైట్లను పెద్ద సంఖ్యలో లొంగిపోయేలా చేసేందుకు పోలీసు శాఖ తీవ్రంగా శ్రమించిందని ఆయన చెప్పారు. నక్సలైట్ల లొంగుబాటు వెనుక స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) ఐజి సుమతి నేతృత్వంలోని పోలీసు బృందం విశేషంగా కృషి చేసిందని ఆయన కొనియాడారు. దీంతో పాటు గ్రే హౌ ండ్స్, నిఘా విభాగం సహకారం కూడా కలిసి వచ్చిందని. మొత్తం మీద భారీగా నక్సలైట్ల లొంగుబాటు వెనుక పోలీసుల సమిష్టి వ్యూహం వు oదని శివధర్ రెడ్డి తెలిపారు. తాజా లొంగుబాటులో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ నుంచి డివిజన్ కమిటీ సభ్యుడు హేమ్లా ఐతుతో పాటు పది మంది ఏరియా కమిటీ సభ్యులు, 15 మంది సభ్యులు వున్నారని, వీరితో పాటు పీపుల్స్ లెబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నుంచి డివిజన్ కమిటీ సభ్యురాలు బాడిసె సుందరితో పాటు మరో డిసిఎం, ఇద్దరు క్షేత్రస్థాయి సభ్యులు, దక్షిణ బస్తర్ డివిజన్ కమిటీలోని మూడు, తొమ్మిది, 30 వ బెటాలియన్ నుంచి ఒక డివిజన్ కమిటీ సభ్యుడితో పాటు మరో 16 మంది లొంగిపోయారని ఆయన తెలిపారు. లొంగిపోయిన 47 మంది న క్సలైట్లకు కోటి 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు డిజిపి తెలిపారు. దీంతో పాటు కేంద్ర హోం శాఖ నుంచి ప్రత్యేక ప్యాకేజి కింద మరికొంత ఆర్థిక సహాయం అందుతుందని ఆయన తెలిపారు.

**తెలంగాణ నుంచి నలుగురు నక్సలైట్లు మిగిలారు... వారు కూడా లొంగిపోవడం మంచిది**

కాగా మావోయిస్టు పార్టీ శకం ముగిసిందని, ఆ పార్టీలో తెలంగాణ నుంచి కేవలం నలుగురు మాత్రమే మిగిలారని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఆ పార్టీలో తెలంగాణ నుంచి అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి ఆయన సతీమణి జాడి రత్నాభాయి అలియాస్ సుజాత, పసు నూరి నరహరి అలియాస్ సంతోషం, వార్త శేఖర్ అలియాస్ మంగు వున్నారని వీరు కూడా వెంటనే లొంగిపోవాలని డిజిపి పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల నక్సలైట్లు తెలంగాణలో లొంగిపోవడం వెనుక ఇక్కడ అమలవుతున్న పునరావాస చర్యలు ఒక కారణంగా ఆయన తెలిపారు. నక్సలైట్ల విషయంలో పోలీసుల వ్యూహం మంచి ఫలితాలను ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల డిజి మహేష్ భగవత్‌తో పాటు గ్రేహౌండ్స్ డిజి అనిల్‌కుమార్, ఎస్ఐబి ఐజి సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ఇక సర్కార్ 'మెట్రో'

>> కొనుగోలు చేయడం, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్, ఒప్పందాల అమలు, ఇతర అంశాలతోపాటు కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సులతో హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) ఎండీ పలు ప్రతిపాదనలు చేశారు. వీటిపై గురువారం కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. టేకోవర్‌కు సంబంధించి షేర్ పర్చేజ్ అగ్రిమెంట్, ఐఆర్ఎఫ్‌సీ నుంచి లోన్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అండర్‌టేకింగ్ లేఖ, ప్రభుత్వ గ్యారంటీ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి డైరెక్ట్ డెబిట్ మాండేట్, రుణ టర్మ్‌షీట్, త్రైపాక్షిక ఒప్పందం, హెచ్ఎండీఏ నుంచి ఈక్విటీ నిధుల సమీకరణతోపాటు పలు అంశాలను ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, మెట్రో ప్రాజెక్టు స్వాధీన ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన షేర్ పర్చేజ్ అగ్రిమెంట్, త్రైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేసేందుకు హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్ ఎంఆర్ ఎల్) ఎండీకి ప్రభుత్వం అనుమతిచ్చింది. రూ.13,615 కోట్ల రుణం మంజూరుకు సంబంధించి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్ఎఫ్‌సీ) టర్మ్‌షీట్‌ను సర్కారు ఆమోదించింది. లావాదేవీని పూర్తి చేసేందుకు గ్యారంటీ పత్రాలు, అండర్‌టేకింగ్ లేఖ, డెబిట్ మాండేట్‌లపై సంతకం చేయడానికి ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి లేదా ఆయన నియమించిన అధికారికి అధికారం ప్రభుత్వం ఇచ్చింది. స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా సంబంధిత పక్షాలతో ఎల్అండ్‌టీ సంస్థ, ఐఆర్ఎఫ్‌సీ, ఐడీబీఐతో కలిసి ఎస్క్రో అకౌంట్ లు తెరవడానికి, ఒప్పందాలు చేసుకోవడానికి అనుమతిని మంజూరు చేసింది. ప్రాజెక్టు ఈక్విటీ కోసం సుమారు రూ.1,385 కోట్లను హెచ్ఎండీఏ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ద్వారా సమీకరణకు ఆమోదించింది. మెట్రో సిబ్బంది నియామకానికి సంబంధించి ఎల్అండ్‌టీతో ఒప్పందానికి, ఇతర ఒప్పందాలు, పత్రాలపై సంతకం చేసేందుకు హెచ్ఎంఆర్ఎల్ ఎండీకి అధికారాలను అప్పగించింది. ఈక్విటీ మొత్తం రూ.2 వేల కోట్ల కంటే తక్కువగా ఉన్నందువల్ల కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ప్రస్తావన లేకుండానే లావాదేవీని కొనసాగించేందుకు హెచ్ఎంఆర్ఎల్‌కు అనుమతి ఇచ్చింది.

## కాంగ్రెస్‌కు తిరుగులేదు

>> కవిత వ్యాఖ్యల్లో నిజం ఉండొచ్చని అనుమానం వ్యక్తంచేశారు. రాజకీయాల్లో ఆశ ఉండాలి, అత్యాశ ఉండకూడదనీ సిఎం సిఎంగా కవిత పిలిపించుకోవడంపై ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీలుగా మాజీ క్రికెటర్ , తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ పేర్లకు గవర్నర్ శివ ప్రతాప్ శుకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామమని అన్నారు సమాజానికి సేవ చేసిన వ్యక్తులకు శాసన మండలిలో స్థానం కల్పించడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలాన్ని ప్రతిబింబిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా జీవితం, క్రీడా రంగం, సామాజిక ఉద్యమాల్లో విశిష్ట సేవలు అందించిన అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ అవకాశం రావడం సముచిత నిర్ణయమని తెలిపారు. అలాగే తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ పోషించినపాత్ర చారిత్రాత్మకమని మహేష్ కొనియాడారు. ఉద్యమ దశలో ప్రజల ఆకాంక్షలను బలంగా వినిపించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో చర్చకు తీసుకెళ్లిన నాయకుల్లో కోదండరామ్ ఒకరని అన్నారు. అలాంటి వ్యక్తికి శాసన మండలిలో అవకాశం కల్పించడం రాష్ట్రానికి మేలు చేసే నిర్ణయమని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో వివిధ రంగాల అనుభవం ఉన్న వ్యక్తులు శాసనసభలు, శాసన మండలిలో ఉండటం ద్వారా పాలన మరింత సమర్థవంతంగా మారుతుందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రానికి ఉద్యమ అనుభవం, సామాజిక అవగాహన,ఉన్న నాయకుల అవసరం ఎంతో ఉందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తోందని చెప్పారు. గవర్నర్ ఆమోదంతో ఈ ప్రక్రియ ముందుకు సాగడం ప్రజాస్వామ్య పరిపక్వతకు నిదర్శనమని పేర్కొన్నారు. అజారుద్దీన్, కోదండరామ్‌లకు ఎమ్మెల్సీ పదవులు రావడం ద్వారా శాసన మండలి చర్చలు మరింత ప్రజా ప్రయోజనకరంగా మారుతాయని, రాష్ట్ర అభివృద్ధికి వారి అనుభవం ఉపయోగపడుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## తొలుత ఇళ్లు.. రెండోదశలో జనగణన

### రాష్ట్రంలోని ప్రతి కుటుంబ సమాచారం సేకరిస్తాం: జనగణన రాష్ట్ర డైరెక్టర్ భారతీ హోళికేరి

**హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** రాష్ట్ర పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని,ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని లెక్కిస్తామని జనగణన రాష్ట్ర డైరెక్టర్ భారతీ హోళికేరి తెలిపారు. ఈమేరకు శనివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా డైరెక్టర్ భారతీహోలికేరి మాట్లాడుతూ ఆస్పత్రి, బడి, గుడి, గుడిసె, అద్దె భవనం ఇలా ఏదైనా సరే జనగణన జరుగుతుందని తెలిపారు. మొదటిదశలో వచ్చే నెల 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి భవనాన్ని మార్కుచేయడంతోపాటు అందులో ఎన్ని భవనం ఎన్ని ఇళ్లు ఉన్నాయనేది మార్కు చేస్తారని వాటిని బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తామని తెలిపారు. రెండో దశలో 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారం సేకరిస్తామని తెలిపారు. అలాగే ఆదివారం (ఏప్రిల్ 26)నుంచి మే 10 వరకు తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉందని అందుకోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోర్టల్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు వీలు కల్పించామని ఇది 15 రోజులపాటు కొనసాగుతుందన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ 16 భాషల్లో అందుబాటులో ఉంటుందని, సమాచార భద్రతపై ఎలాంటి భయాందోళన చెందవద్దని సూచించారు. జనగణనతో పాటే కులగణన ఉంటుందని, తొలివిడతలో ఇళ్లకు సంబంధించిన వివరాల నమోదు ఉంటుందని, మే 11 నుంచి జూన్ 19 వరకు నివాసాలపై మార్కింగ్ చేస్తామని, మూడు, నాలుగు రోజుల్లో నివాసాల మార్కింగ్ పూర్తి అవుతుందని వివరించారు. మొదటిసారి డిజిటల్ రూపంలో జనాభా లెక్కల సేకరణ చేస్తున్నామని, ప్రజలు స్వతహాగా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో 33 ప్రశ్నలు ఉంటాయని సెల్ఫ్ ఎన్యుమరేషన్ తర్వాత రెండో దశలో ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికీ వస్తారని అన్నారు. 33 ప్రశ్నల్లో 27 ప్రశ్నలకే ప్రజలు జవాబు ఇవ్వాల్సి ఉంటుందని, మిగతా 6 ప్రశ్నలకు ఎన్యుమరేటర్ ఇంటికి వస్తే వివరాలు చెప్పాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ తప్పనిసరి కాదని, ఆప్షన్ మాత్రమేనని అన్నారు. దేశంలో ఎక్కడ ఉన్నా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని తెలిపారు. జనగణన కోసం 1855 నంబర్‌తో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని, ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు హెల్ప్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

## ఎమ్మెల్సీగా నియామకమైన కోదండరామ్‌కు సిపిఐ నాయకుల శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్‌కు సీపీఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ కోటా ద్వారా ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్‌కు సిపిఐ నాయకులు శనివారం నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కోదండరామ్‌ను కలిసిన వారిలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కలపల్లి శ్రీనివాసరావు, ఇటి నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కొలవేణి శంకర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో వారి అనుభవం, రాష్ట్ర అభివృద్ధికి మరింత దోహదపడాలని. శాసనమండలిలో వారి సేవలు ప్రజల ఆశయాలకు అనుగుణంగా కొనసాగాలని సీపీఐ నాయకులు ఆకాంక్షి చారు.

# ఉక్రెయిన్‌పై రష్యా ముప్పేట దాడి



### 666 క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా

### 47 క్షిపణుల ప్రయోగం, దేశవ్యాప్తంగా 23 ప్రాంతాల్లో తీవ్రనష్టం

**కీవ్ ఏప్రిల్ 25:** రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం మరోసారి అత్యంత భీకరంగా మారింది. 24, 25 తేదీల్లో రష్యా జరిపిన భారీ వైమానిక దాడి ఉక్రెయిన్‌ను అతలాకుతలం చేసింది. నిజానికి ఈ దాడి రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని ఊహించని మలుపు తిప్పింది. గడిచిన 24 గంటల్లో ఉక్రెయిన్‌లోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా రష్యా మునుపెన్నడూ లేని విధంగా అతిపెద్ద వైమానిక దాడికి పాల్పడింది. ఏకంగా 666 క్షిపణులు, డ్రోన్లతో ఉక్రెయిన్ గగనతలాన్ని రష్యా గడగడలాడించింది. ఉక్రెయిన్ వాయుసేన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 6 గంటల నుంచి రష్యా ఈ విధ్వంసాన్ని ప్రారంభించింది. ఈ దాడిలో రష్యా మొత్తం 47 మిస్సైళ్లను ప్రయోగించింది. ఇందులో 12 బాలిస్టిక్ క్షిపణులు క్రూయిజ్ మిస్సైళ్లు, 5 కాలిబర్ మిస్సైళ్లు ఉన్నాయి. డ్రోన్ల విషయానికి వస్తే ఏకంగా 619 డ్రోన్లను రష్యా ఉక్రెయిన్ వైపు పంపింది. వీటిలో ఎక్కువ భాగం ఇరాన్ తయారీ షహీద్ రకానికి చెందిన కామికాజ్ డ్రోన్లే కావడం గమనార్హం. ఇవి నేరుగా లక్ష్యాన్ని ఢీకొని పేలిపోతాయి. ఇంతటి భారీ దాడిని ఉక్రెయిన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థంగా ఎదుర్కొంది. కీవ్ వాయుసేన దాదాపు 610 లక్ష్యాలను గాలిలోనే కూల్చివేసింది. ఇందులో 30 మిస్సైళ్లు, 580 డ్రోన్లు ఉన్నాయి. ముఖ్యంగా 26 సి101 మిస్సైళ్లను, 4 కాలిబర్ మిస్సైళ్లను పేల్చివేయడం ద్వారా పెను ప్రమాదాన్ని తప్పించామని ఉక్రెయిన్ ప్రకటించింది. అయితే ఉక్రెయిన్ తన రక్షణ వ్యవస్థతో రష్యా దాడులను అడ్డుకున్నప్పటికీ, కొన్ని మిస్సైళ్లు లక్ష్యాలను తాకాయి. సుమారు 13 మిస్సైళ్లు, 36 డ్రోన్లు ఉక్రెయిన్ గడ్డపై పడ్డాయి. దీనివల్ల దేశవ్యాప్తంగా 23 ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. మరో 9 చోట్ల కూల్చివేసిన డ్రోన్ల శిధిలాలు పడి ఆస్తులు ధ్వంసమ య్యాయి. ఈసారి రష్యా తన వ్యూహాన్ని మార్చి భూమి, సముద్రం, గగనతలం నుంచి ముప్పేట దాడులు చేసింది. రష్యాలోని మిల్లెరోవో, కుర్స్క్, బ్రయాన్స్క్ ప్రాంతాల నుంచి భూమి ద్వారా, కాస్పియన్ సముద్రం, క్రిమియా నుంచి సముద్రం ద్వారా క్షిపణులను ప్రయోగిం చింది. రష్యా అనుసరిస్తున్న ఈమల్టీ డైమెన్షనల్ అటాక్ వ్యూహం ఇప్పుడు ఉక్రెయిన్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

## మాదకద్రవ్యాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

### మొదటి మూడు నెలల్లో 91 కేసుల నమోదు

### 209 మంది నేరగాళ్ల అరెస్టు, రూ.2.29 కోట్ల విలువైన డ్రగ్స్ జప్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** సైబరాబాద్ పరిధిలో మాదక ద్రవ్యాలపై ఎస్‌ఓటి, శాంతి భద్రతల పోలీసులు ఉక్కుపాదం మోపు తున్నారు. ఈ యేడాది మొదటి మూడు నెలల కాలంలో (జనవరి నుంచి మార్చి నెలాఖరు వరకు) సైబరాబాద్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో డ్రగ్స్‌కు సంబం ధించి 91 కేసులు నమోదు చేయగా ఈ సందర్భంగా 209 మంది నేరగాళ్లను అరెస్టు చేయడంతో పాటు రెండు కోట్ల 29 లక్షల 30 వేల 330 రూపాయల మాదకద్రవ్యాలను జప్తు చేశారు. సైబరాబాద్ ఎస్‌ఓటి డిసిపి శోభన్ కుమార్ ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో 62 కేసుల్లో 333.159 కిలోల గంజాయితో పాటు 33కిలోల గంజాచి చాక్లెట్లు, గంజాయి మొక్కలు పట్టుబడ్డాయి. తొమ్మిది కేసుల్లో 105. 144 గ్రాముల ఎండిఎంఎ, 33 ఎల్ఎస్‌డి బ్లాట్లు, 43111 కిలోల హాష్ ఆయిల్, 32.79 గ్రాముల హెరాయిన్, మార్ఫిన్, 3512 గ్రాముల ఓపి ఎం పౌడర్, 76.01 గ్రాముల ఓజి కుష్ ఆయిల్‌ను జప్తు చేశారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎలాంటి సమాచారం వున్నా వెంటనే పోలీసులకు తెలపా లని డిసిపి శోభన్ కుమార్ కోరారు.

## ఆర్టీసీ చరిత్రలో పిఆర్‌సి 11 శాతం ప్రకటించడం మైలురాయి

### రాష్ట్రవ్యాప్తంగా కార్మికులతో కలిసి కాంగ్రెస్‌శ్రేణుల సంబురాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఆర్టీసీ చరిత్రలో పిఆర్‌సి 11శాతం ప్రకటించడం ఒక మైలురాయిగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివర్ణించారు. ఆర్టీసి కార్మికులతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా శనివారం సంబరాలు జరుపుకొన్నాయి. రవాణా శాఖ మంత్రి పొన్నం జూమ్ మీటింగ్ ఆదేశాలను అనుసరించి అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, అధికార ప్రతినిధులత ఆర్‌టిసి జెఎసితో జరిగిన వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులతో జరిగిన చర్చలు సఫలమవడంతో తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసి ఉద్యోగులు, కాంగ్రెస్ శ్రేణులు ఉమ్మడిగా బస్టాండ్ల వద్ద, డిపోల వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు, కూడలిలలో మిఠాయిలు పంచి బాణసంచాను పేల్చిసంబరాలు జరుపుకొన్నారు. గాంధీభవన్‌లో హైదరారాబాద్ సెంట్రల్ ఖైరతబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్మికుల జీవితాల్లో వెలుగునింపిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు, ఎంపిలు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సి లు, కార్పొరేషన్ చైర్మన్ లు, అధికార ప్రతినిధులు ఆర్టీసి కార్మికులతో కలిసి పండుగ సంబరాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు. రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికుల చిరకాల స్వప్నం ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని హామి ఇచ్చామని తెలిపారు. కార్మికులతో మనకు శతృత్వం లేదు, వారు మన కుటుంబ సభ్యులని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న శంకర్‌గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ ఉద్యోగులకు 2013 బాండ్స్, 2017 పీఆర్సీ, డీఏలు ప్రకటన జరిగిందని తెలుపాలని కోరారు.

## కెసిఆర్‌పై కాంగ్రెస్ చేసిన ప్రతి ఆరోపణకు కవితే రుజువు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబం పై కాంగ్రెస్ చేసిన ప్రతీ ఆరోపణకు కవిత రుపం లో నిజనిర్దారణ అయిందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పి కార్యాలయంలో ఆయన శనివారం విలేఖరులతో మాట్లాడుతూ సొంత కుటుంబ సభ్యుల ఫోన్ లు ట్యాప్ చేసిన విషయం పై విచారణ సంస్థలు దృష్టి పెట్టాలనీ సూచించారు. టెలిఫోన్ ట్యాపింగ్. బిఆర్ఎస్ అవినీతిపై కవిత ప్రశ్నలకు బిఆర్ఎస్ సమాధానం చెప్పాలనీ ఆయన కోరారు. కెసిఆర్ విషయం లో కవిత చెప్పిందే గతంలో రేవంత్ రెడ్డి చాలా సార్లు చెప్పారు. కెసిఆర్, కెటిఆర్ పై కోపం తోనే కవిత పార్టీ పెట్టిందనీ ఆయన అన్నారు. రాష్ట్రంలో కొత్త పార్టీ కు స్పేస్ లేదనీ అభిప్రాయపడ్డారు. కవిత పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నామనీ బిఆర్ఎస్ పై ఎదురు దాడి చేసేందుకు కొత్త పార్టీ వేదిక ను ఆమె వాడుకుందనీ అన్నారు. ఆర్‌టిసి కార్మికులు పిట్టల్లా రాలిపోతుంటె బిఆర్ఎస్ నేతలు ఆనాడు సంబరాలు చేసుకున్నారనీ విమర్శించారు. ఆర్‌టిసి ని బిఆర్ఎస్ రాజకీయం చేస్తోందని అందుకే ఆర్టీసీ ని ఆదుకునే ప్రయత్నం చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం. కార్మికుల పక్షాన నిలబడి ,సమ్మె విరమించేలా మా ప్రభుత్వం చొరవ తీసుకుందనీ చెప్పారు.

కెసిఆర్ అసలు రంగు బయటపెట్టిన కవిత : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కెసిఆర్ అసలు రంగును కవిత బయట పెట్టినందు కు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కవిత పార్టీ పెట్టుకున్నారనీ మాకు అభ్యంతరం లేదనీ మాకు ఆ పార్టీతో జరిగే నష్టం కూడాలేదని ధీమా వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యం లో పార్టీ పెట్టుకునే హక్కు అందరికి ఉందనీ తెలిపారు కవిత పార్టీ చేతులు కాలిన తరవాత ఆకులు పట్టుకున్నట్లు ఉందనీ ఎద్దేవా చేశారు. కెసిఆర్ పదేళ్ల పాలన లో పాపాలను కవిత ప్రశ్నించి ఉంటే ప్రజలు నమ్మే వారనీ చెప్పారు..జాతిపిత పోయి ఇప్పుడు అమ్మ వచ్చిందనీ ఎద్దేవా చేశారు. అమ్మ పాలన తీసుకువస్తానని కవితమ్మ చెపుతోందనీ తెలంగాణ ప్రజలకు అయ్య, అమ్మ పాలన వద్దనీ ప్రజా పాలన కావాలనీ చెప్పారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్న విషయాన్ని కవిత అంగీకరించారనీ కెసిఆర్, హరీష్ రావు, కెటిఆర్ బండారాన్ని బయటపెట్టినందుకు సంతోషమనీ అన్నారు. కాళేశ్వరంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని మేం మొదటి నుంచి చెపుతున్నామనీ అవినీతి జరిగిందని ప్రసంగాలు కవిత దంచడం కాదు ఆమె అప్రూవర్ గా మారాలనీ కోరారు. విజిలెన్స్ తో పాటు అన్ని ఏజెన్సీలకు కవిత ఫిర్యాదు చేయాలనీ డిమాండ్ చేశారు.

## రెండేళ్లలో 50 శాతం ప్రభుత్వ సేవలన్నీ ఎఐతోనే!

### ఎమిరేట్స్ సర్కారు నిర్ణయం

**అబూదాబి, ఏప్రిల్ 25:** గల్ఫ్ దేశమైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇకపై 50 శాతం ప్రభుత్వ సేవలు, కార్యకలాపాలు ఏఐతోనే నడుస్తాయని ప్రకటించింది. ఏజెంటిక్ ఏఐ వినియోగాన్ని విస్తరించనున్నట్లు వెల్లడించింది. 2028 నాటికి ఈ మార్పులు తీసుకురానున్నట్లు యూఏఈ ప్రధాని



షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మఖ్తుమ్ వెల్లడించారు. ప్రపంచంలోనే ఈ స్థాయిలో కృత్రిమ మేధను వినియోగించే తొలి దేశంగా యూఏఈ నిలవనుంది. ఇక్కడ ఏఐ ఓ సపోర్ట్ టూల్‌గా మాత్రమే కాకుండా ఒక ఎగ్జిక్యూటివ్ పార్ట్‌నర్‌గా మారనుందని యూఏఈ ప్రధాని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలను మెరుగుపర్చడానికి, నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఈ సాంకేతికతను ఉపయోగిస్తామని తెలిపారు. ఏజెంటిక్ ఏఐ అంటే ఇప్పటివరకూ ఉపయోగిస్తోన్న ఏఐ వ్యవస్థలు సాధారణంగా మనం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాయి. కానీ ఏజెంటిక్ ఏఐ అంతటితో ఆగదు. ఒక లక్ష్యం ఇస్తే దాన్ని సాధించడానికి అవసరమైన దశలను తానే నిర్ణయించుకుని, అవసరమైన చర్యలు తీసుకుని, పని పూర్తయ్యేవరకు ముందుకుసాగుతుంది. అంటే ఇది కేవలం సమాధానం చెప్పే ఏఐ కాదు. ఇప్పటివరకూ ఏఐ ఒక సాధనంలా పనిచేసింది. మనకు అవసరం ఉంటే ఉపయోగించుకునేలా ఉండేది. కానీ ఇప్పుడు ఏజెంటిక్ ఏఐ మనతో కలిసి పనిచేసే సహచరుడిలా మారుతున్నది. ఇది అవసరాన్ని అర్థం చేసుకుని, అనేక దశల్లో పనిచేసి, కొంతవరకు నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంటోంది. కాగా ఇది చిన్న మార్పు కాదని, సహాయక టెక్నాలజీ నుంచి సహకార టెక్నాలజీకి ప్రయాణమని టెక్ నిపుణులు చెబుతున్నారు.

## అటల్ పెన్షన్ యోజనలో 9 కోట్ల మంది చేరిక

### చరిత్రాత్మక మైలురాయిని సాధించిన పథకం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక సామాజిక భద్రతా పథకమైన అటల్ పెన్షన్ యోజనకు భారీ స్థాయిలో దరఖాస్తులు వస్తున్నాయి. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీచే నిర్వహించబడుతున్న ఈ అటల్ పెన్షన్ యోజన-2026 పథకంలో ఇప్పటి వరకూ 9 కోట్ల మంది చందాదారులుగా చేరారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాల సమాచారం ప్రకారం ఈ చందాదారులతో మొత్తం స్థూల నమోదులను అధిగమించి పెన్షన్ యోజన పథకం ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఈ పథకం యొక్క పెరుగుతున్న విస్తరణ, ప్రభావానికి మరో నిదర్శనంగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నమోదులు 1.35 కోట్ల చందాదారులను దాటాయి. ఇది పథకం ప్రారంభమైనప్పటి నుండి ఒకే ఆర్థిక సంవత్సరంలో నమోదైన అత్యధిక నమోదులను సూచిస్తుంది. దేశంలోని పౌరులందరికీ సార్వత్రిక సామాజిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలనే దార్శనికతతో 2015 మే 9న ప్రారంభించబడిన అటల్ పెన్షన్ యోజన పథకం ప్రధానంగా పేదలు, అణగారిన వర్గాలు, అసంఘటిత రంగ కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా అమలు చేస్తున్న వాటా ఆధారిత పింఛను పథకం. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు, ప్రత్యేక ఆర్థిక బ్యాంకులు, సహకార బ్యాంకులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలు, స్థానిక ప్రభుత్వ అనుబంధ సంస్థలు, స్థానిక అభివృద్ధి సంస్థలు, తపాలా శాఖ యొక్క నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వం నుండి లభించిన నిరంతర మద్దతుతో ఈ పథకం గణనీయమైన వృద్ధిని సాధించిందని అధికారులు తెలిపారు. విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, బహుభాషా అవగాహన సామగ్రి, మీడియా ప్రచారాలు మరియు క్రమమైన పనితీరు సమీక్షల ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు జిల్లాలకు ఈ పథకం పరిధిని విస్తరించడంలో చురుకైన పాత్ర పోషించింది. ప్రధానంగా ఈ పథక మూడు రకాల ప్రయోజనాలను అందించడం ద్వారా సంపూర్ణ సురక్షా కవచ్ (పూర్తి భద్రతా కవచం) కల్పించడానికి రూపొందించబడింది. చందాదారులు 60 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత వారికి నెలకు రూ. వెయ్యి నుండి రూ.5 వేల వరకు హామీతో కూడిన పింఛను చెల్లించనుంది. అలాగే చందాదారు మరణానంతరం అదే పింఛను జీవిత భాగస్వామికి కొనసాగిస్తుంది. ఇక ఈ ఇద్దరూ మరణించిన తర్వాత 60 సంవత్సరాల వయస్సు వరకు పోగుపడిన మూలధనాన్ని నామినీకి తిరిగి చెల్లించడం విశేషం. ఆదాయపు పన్ను చెల్లించే వారు మినహా, 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల భారత పౌరులందరికీ ఈ పథకం అందుబాటులో ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## టిటిడి ట్రస్టులకు రూ.30 లక్షల విరాళం



**తిరుమల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇతోధికంగా సేవలందించేందుకు పలు రకాల ట్రస్ట్‌లు, పథకాలు నిర్వహిస్తోంది. వీటికి దాతలు తమ వంతుగా విరాళాలందిస్తున్నారు. శనివారం ఉదయం టిటిడి శ్రీ వేంక టేశ్వర అన్నప్రసా దం ట్రస్ట్ కు 10 లక్షలు రూపాయలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు 10 లక్షలు, శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాల ట్రస్ట్ కు .10 లక్షలు రూపాయలు మొత్తం 30లక్షలు రూపాయలు అమెరికాలోని టెక్సాస్‌లో నివాసముంటున్న ఐటి సంస్థ యజమాని ససపు శ్రీనివాస్ విరాళాలను అందించారు. డిడిలను టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్రకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన చీఫ్ ఇంజనీర్ డి. శ్రీనివాస్ రావు, రైల్వే అధికారి సురేష్ కుమార్ ఉన్నారు.

## పిఎం ఇ బస్ సేవా పథకంలో రాష్ట్రానికి 151 బస్సులు

### కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ మరో కీలక అడుగు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్తు మంత్రిత్వశాఖ పరిధిలోని కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్(సీఈఎస్ఎల్) మరో కీలక అడుగు వేసింది. పీఎం ఈబస్ సేవా పథకం కింద 3,604 ఎలక్ట్రిక్ బస్సుల కోసం శనివారం టెండర్ విడుదల చేసింది. వీటిని 17 రాష్ట్రాల్లోని 45 నగరాలకు పంపిణీ చేయనున్నారు. ఇందులో తెలంగాణలోని వరంగల్‌కు 100, నిజామాబాద్‌కు 51 బస్సులు రానుండగా, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి 300 బస్సులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్ వాహనాల వాడకాన్ని తగ్గిస్తూ పర్యావరణాన్ని రక్షి ంచేందుకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహించాలనే లక్ష్ యంతో 2023 ఆగస్టులో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పీఎం ఈబస్ సేవా పేరిట ఓ పథకాన్ని తీసుకొచ్చింది. 3 లక్షల నుండి 40 లక్షల జనాభా కలిగిన పట్టణాల్లో రవాణా అవసరాలను తీర్చడానికి పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని ఈ సేవా పథకాన్ని ప్రారంభించింది.

## మోడీ ప్రభుత్వంలో మారని పేదల స్థితిగతులు

### అంబానీ, అదానీ ఆస్తులు పెరిగాయి

### కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ మహ్మద్ ఇర్ఫాన్ అలీ ప్రమాణస్వీకారంలో మహేశ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మోడీ ప్రభుత్వంలో పేదవాడు పేదవాడిగానే ఉన్నారనీ, అంబానీ, అదానీ ఆస్తులు అమాంతం పెరిగి పోయానీ టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. టిపిసిసి మైనారిటీ విభాగం చైర్మన్‌గా కొత్తగా నియామకమైన మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గాంధీ భవన్, ప్రకాశం హాల్‌లో శనివారం జరిగింది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మైనారిటీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ఎఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ షకీల్ నవాజ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మైనారిటీ ల నుంచి ఎమ్మెల్యే గా గెలవకపోవడం శోచనీయమనీ ఆవేదన చెందారు 2028 లో మెజార్టీ మైనారిటీ మెంబెర్స్ కి టికెట్స్ ఇస్తామని తెలిపారు

రూరల్ ఏరియా నుంచి మైనారిటీ చైర్మెన్ తీసుకురావాలని అనుకున్నామనీ చెప్పారు. మైనారిటీ విభాగాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయాలనీ ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక మైన పార్టీ అని సిక్కు, కిసాన్ ,క్రిస్టియన్ మైనారిటీ ,ముస్లిం మైనార్టీ.. భారత ప్రధాని మోడీ అనేక అమలు ఇచ్చారనీ అధికారంలోకి వచ్చాక వాటిని ఏవి అమలు చేయలేదని విమర్శించారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశాన్ని సమూలంగా చదివారనీ తెలిపారు. తెలంగాణలో ప్రజా స్వామ్యబద్ధంగా మహిళా సెంట్రిక్ గా ప్రజాపాలన జరుగుతోందని చెప్పారు. ఎనిమిది మంది మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్లు నియ మించామని,విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెడుతామని తెలిపారు.

మహ్మద్ ఇర్ఫాన్ అలీ జిల్లాల్లో పర్యటించి సమావేశాలు ఏర్పాటు చేసి మైనారిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని హితవు చెప్పారు. బిఆర్ఎస్ హయంలో అనేక మంది ఆర్టీసీ కార్మికులను పొట్టన పెట్టుకున్న పాపం కెసిఆర్‌దే అని అన్నారు.. ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటానికి ఏం అర్హత ఉందనీ ప్రశ్నించారు. కార్మికుల తో సామరస్య పూర్వంకంగా చర్చలు జరిపి పరిష్కరించడం ప్రజాస్వామ్య పాలన లక్షణమనీ అన్నారు.



## గ్యాస్ పైపులైన్ లీకేజీ

**గీసుకొండ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కీర్తినగర్(కట్ట మల్లన్న)కాలనీ వద్ద శుక్రవారం రాత్రి గ్యాస్ పైప్ లైన్ లీకేజ్ ఏర్పడటంతో మంటలు చెలరేగాయి. వరంగల్ నగరానికి గ్యాస్ సరఫరా చేయడం కోసం మెగా కంపెనీ కొద్ది రోజుల క్రితం పైపు లైన్ ఏర్పాటు చేసింది. కీర్తినగర్ కాలనీలో పైపు లైన్ లీకేజీ ఏర్పడ టంతో మంటలు ఎగిసిపడ్డాయి. స్థానికులు వరంగల్‌లోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నించారు. అయిన మంటలు ఎగిసిపడుతుండడం తో జాన్ పాక్ వద్ద మెగా కంపెనీ నిర్వాహకులు గ్యాస్ సరఫరాను నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. గీసుగొండ తహశీల్దార్, సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షి ంచారు.

# ఆర్థిక స్థిరత్వంలో ఆర్టీసీ

### భారీగా నియామకాలు చేపట్టాం

### అభివృద్ధి దిశగా పయనిస్తున్నాం: టిజిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రజా ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్‌ఆర్‌టీసీ)లో సమగ్ర అభివృద్ధి, ఆర్థిక పునరుద్ధరణ జరుగుతోందని ఆర్‌టీసీ సంస్థ తెలిపింది. ఉద్యోగవకాశాల పెరుగుదల, సేవల విస్తరణ, సేవల విస్తరణ స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొంది. గతంతో పోలిస్తే ప్రస్తుత కాలం అభివృద్ధి దిశగా గణనీయమైన మలుపు తీసుకుందని వెల్లడించింది. 2014 నుంచి 2023 వరకు ఉన్న పరిస్థితిని.. 2023 డిసెంబర్ నుంచి 2026 ఏప్రిల్ వరకు ఉన్న పరిస్థితిని వివరిస్తూ ప్రకటనను ఆర్‌టీసీ సంస్థ విడుదల చేసింది. 2014 నుంచి 2023 వరకు సీసీఎస్ బకాయిలు(వడ్డీతో కలిపి) రూ.1096.90 కోట్లు(నవంబర్ 2023 నాటికి), పిఎఫ్ బకాయిలు రూ.2108.15 కోట్లు, ఎస్ఆర్‌బిఎస్ అండ్ ఎస్‌బిటీ బకాయిలు రూ.513.00 కోట్లు ఉండగా బ్యాంకు రుణాలు రూ.1480 కోట్ల నుంచి (జూన్ 2014 నాటికి) పెరుగుతూ 2023 నవంబర్ నాటికి రూ.2215 కోట్లకు చేరిందని తెలిపింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత 2023 నుంచి 2026 వరకు బకాయిలను తగ్గిస్తూ వస్తోందని తెలిపింది. సీసీఎస్ బకాయిలను గణనీయంగా తగ్గించి రూ.862 కోట్లకు చేర్చిందని తెలిపింది. పిఎఫ్ బకాయిలను తగ్గించి రూ.1714.39 కోట్లకు నియంత్రణ చేసిందని తెలిపింది. ఎస్ఆర్‌బిఎస్ అండ్ ఎస్‌బిటి బకాయిలను తగ్గించి రూ.493.02 కోట్లకు పరిమితం చేసిందని ప్రకటించింది. బ్యాంకు రుణాలను 2026 మార్చి నాటికి రూ.2685.02 కోట్లకు తగ్గించిందని పేర్కొంది. ఆర్థిక నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యల ద్వారా స్థిరత్వం సాధించినట్లు ఆర్‌టీసీ తెలిపింది. 2014 నుంచి 2023 వరకు కేవలం 12 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే నియామకం జరిగినట్లు ప్రకటించింది. 2023 నుంచి 2026 మారినచ వరకు 4538 పోస్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అందులో మెడికల్ ఆఫీసర్లు ఇప్పటికే నియమించద్దారని, ట్రాఫిక్ మెకానికల్ సూపర్‌వైజర్ల రాత పరీక్షలు పూర్తయ్యాయని, ప్రస్తుతం సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపింది. శ్రామికుల నియామక ప్రక్రియ కూడా వెరిఫికేషన్ దశలో ఉన్నట్లు తెలిపింది. డ్రైవరు, కండక్టర్ నియామక ప్రక్రియ వేగవంతం చేయనున్నట్టు తెలిపింది. 2014 నుంచి 2023 వరకు 2556 బస్సులను రూ.700.51 కోట్లతో కొనుగులు చేసినట్టు తెలిపింది. నవంబర్ 2023 నాటికి ఆర్‌టీసీలో 9,074 బస్సులు ఉన్నాయని ప్రకటించింది. 2023 నుంచి 2026 వరకు 2815 బస్సులను కొనుగోలు చేయడానికి రూ.1078.04 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపింది. 2026 మార్చి నాటికి రాష్ట్రంలో 10,100 బస్సులు ఉన్నాయని ఆర్‌టీసీ తెలిపింది. 2014 నుంచి 2023 వరకు తొలగించబడిన ఒక్క ఉద్యోగిని పునర్నియామకం చేయలేదని.. కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలగించబడిన 244 మందిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నట్లు ఆర్‌టీసీ సంస్థ పేర్కొంది.

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్
(CIN:L36911RJ1996PLC011381)
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001

అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన

ఇదిలా ఉండగా, "సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002" క్రింద ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయినందున దిగువ సంతకందారులు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ రిఫరెన్స్ నం: CB/SAR/13-2/BB/JAN-2026/15 ప్రకారం 30/01/2026 తేదీ గల డిమాండ్ నోటీస్ జారీ చేసారు. రుణ ఖాతా నం. 2406261261150696కు సంబంధించి, రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులు అయిన M/s. హరి శ్రీ కంప్యూటర్స్ దాని భాగస్వాములు శ్రీ P V S S బ్రహ్మం మరియు శ్రీ కాకాని గోపాల క్రిష్ణ (రుణగ్రహీత), శ్రీ P V S S బ్రహ్మం S/o. శ్రీ V B వమిడిమర్రుల (హామీదారు), శ్రీ కాకాని గోపాల క్రిష్ణ S/o. శ్రీ జయరామయ్య గోపాల (హామీదారు/ తనఖాదారు)లను ఉద్దేశించి ఈ నోటీసు జారీ చేయబడింది. రుణ ఖాతా సంఖ్య 2406261261150696కు గాను, తేదీ 29-01-2026 నాటికి మొత్తం బకాయిగా ఉన్న రూ. 3,07,72,292/ (మూడు కోట్ల ఏడు లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని ఇందులో అసలు, వడ్డీ, జరిమానాలు మరియు ఇతర అన్ని ఛార్జీలు కలిసి ఉన్నాయి నోటీసు తేదీ నుండి లేదా సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు, పూర్తి చెల్లింపు జరిగే వరకు అదనపు వడ్డీ మరియు ఛార్జీలతో సహా తిరిగి చెల్లించాలని ఈ నోటీసు ద్వారా కోరడమైనది.

రుణగ్రహీత/తనఖాదారు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సదరు నియమాలలో 8వ నియమం ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ వివరించిన ఆస్తిని 21వ రోజు ఏప్రిల్ 2026న సంవత్సరము దిగువ సంతకందారు స్వాధీనంలోకి తీసుకున్నట్లుగా సదరు రుణగ్రహీత/తనఖాదారుడికి మరియు సాధారణ ప్రజానీకానికి దీని ద్వారా తెలియజేయడమైనది. "తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) లోని నిబంధనల వట్ల రుణగ్రహీత దృష్టికి తీసుకరావడమైనది.

"సెక్యూర్ ఆస్తులను పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13, ఉప-సెక్షన్ (8) లోని నిబంధనల వట్ల రుణగ్రహీత దృష్టికి తీసుకరావడం జరుగుతోంది. "రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులు ప్రత్యేకించి, మరియు సాధారణ ప్రజలు, ఈ ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరపవద్దని దీని ద్వారా హెచ్చరించడమైనది. ఈ ఆస్తికి సంబంధించి జరిపే ఎటువంటి లావాదేవీలైనా, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యొక్క ఛార్జీకిలోబడి ఉంటాయి. సదరు ఛార్జీ మొత్తం, రుణ ఖాతా నం. 2406261261150696కు గాను, 17-04-2026 నాటికి రూ. 3,18,70,900/ (మూడు కోట్ల పద్దెనిమిది లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) గా ఉంది; పూర్తి చెల్లింపు జరిగే వరకు దీనిపై అదనపు వడ్డీ మరియు ఇతర ఖర్చులు కూడా వర్తిస్తాయి.

స్థిరమైన ఆస్తుల వివరణ

1. సర్వే నం. 210-A (పాత సర్వే నం. 130/00) లోని, 1183 చదరపు గజాలు లేదా 898.13 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన వ్యవసాయేతర ఖాళీ స్థలం మరియు దానిపై ప్రస్తుతం ఉన్న, భవిష్యత్తులో నిర్మించబోయే కట్టడాలతో సహా ఆస్తికి సంబంధించిన సమస్త హక్కులు. ఇది తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మూడుచింతలపల్లి మండలం, లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న ఈ ఆస్తి శ్రీ కాకాని గోపాల కృష్ణ గారికి చెందినది.

సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: సర్వే నం. 210/Aలోని భాగం, పడమర: రహదారి, ఉత్తరం; మెదక్ జిల్లా సరిహద్దు కరకపట్ల గ్రామం, దక్షిణం : డిజైర్ ఎస్టేట్ ప్లాట్లు.

2. సర్వే నం. 210/A (పాత సర్వే నం. 130/00) లోని, 750 చదరపు గజాలు లేదా 627.09 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన వ్యవసాయేతర ఆస్తి మరియు దానిపై ప్రస్తుతం ఉన్న, భవిష్యత్తులో నిర్మించబోయే కట్టడాలతో సహా ఆస్తికి సంబంధించిన సమస్త హక్కులు. ఇది తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మూడుచింతలపల్లి మండలం, లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న ఈ ఆస్తి శ్రీ కాకాని గోపాల కృష్ణ గారికి చెందినది.

సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: రహదారి, పడమర: శ్రీ బింగి రాజయ్య గారి భూమి సర్వే నం. 203, ఉత్తరం: మెదక్ జిల్లా సరిహద్దు కరకపట్ల గ్రామం, దక్షిణం : డిజైర్ ఎస్టేట్ ప్లాట్లు.

తేది: 21-ఏప్రిల్-2026 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

అడవుల సంరక్షణతో పాటు వన్యప్రాణి సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అడవుల నరికివేత ఒకవైపు జరుగుతుంటే అడవుల్లో ఉండే వన్య ప్రాణాలను వేటగాళ్ల విపరీతంగా వేటాడుతున్నారు. దాంతో అడవుల్లో జింకలు, దుప్పులు,అడవి పందులు ఇతర జంతువుల సంఖ్యతగ్గిపోయి కోతుల సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. అడవుల రక్షణతో పాటు అడవుల్లో ఉండే ప్రతి చిన్నజీవి సంరక్షణకు సంబంధితశాఖతో పాటు ప్రజల్లో కూడా మార్పువచ్చేలా చర్యలు ఉండాలి.ఎవరికివాళ్ళే మనకెందుకులే అనుకుంటే అడవుల్లో వన్యప్రాణాలు అసలు లేకుండాపోతే పులులు వాటి కడుపు నింపుకోవటానికి గ్రామాల్లోకి ప్రవేశించి పెంపుడు జంతు వులను చంపటంతో పాటు మనుషులపై కూడా దాడిచేస్తాయి.ఈ విపత్తును అటవీ ప్రాంతాల్లో ఉండే ప్రజలు కూడా గుర్తించి వన్య ప్రాణులను, అడవుల్లో ఉండే పశుపక్షా దులను వేటాడకుండా వాటి మానాన్నవాటిని వదిలేస్తే వాటి సంతతి పెరిగి పర్యవరణ సమతుల్యత కాస్త మెరుగుపడుతుంది. ఇప్ప టికే రైతులు వ్యవసాయ భూముల్లో చీడ పీడలతో పంటలు నష్టపోతున్నారు.పంట పోలాల్లో ఉండే చిన్నపాటి పురిడూ, కౌజు పిట్టలు,నీటికోళ్ళు, కొంగలను విపరీతంగా చంపటంతో పంటపొలాల్లో పురుగుల శాతం పెరిగింది. పురుగుల నిరోధానికి రైతు రసాయనాలు వాడటం, ఖర్చు భారంగా మారింది. ఇప్పటికైనా పంటపొలాల్లో ఉండే చిన్నపాటి పక్షులను, జంతువులను వేటాడకుండా ప్రతి రైతు చర్యలు చేపట్టాలి. అడవుల్లో ఉండే వన్య ప్రాణుల రక్షణ బాధ్యత అటవిశాఖతో పాటు ప్రజలపై ఉంది అని ప్రతిఒక్కరు గుర్తించాలి. అప్పుడే పర్యవరణ సమతుల్యం,ప్రజా సంక్షే మం పదికాలల పాటు ఉంటుంది.ఎవరి స్వార్థానికి వారు పోతే చివరకు ప్రకృతి తెచ్చి పెట్టే అనర్థాలకు అందరు భాధ్యులు అవ్వాల్సి వస్తుంది.

# వేటకోసం జనారణ్యంలోకి వన్యప్రాణులు

**యస్.కె.మస్తాన్‌జాని**

అభివృద్ధి పేరుతో అడవులను విచ్చలవిడిగా నరికివేయటంతో ఒక వైపు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అడవుల్లో నివసించే పులులు, చిరుతలు, ఏనుగులు వంటి జంతు జాతులకు ఆహార కొరత ఏర్పడి అవి గ్రామాల వైపు పయనించి పంటలను నాశనం చేయటం, వన్యమృగాలు పెంపుడు జంతువులపై దాడిచేస్తున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.ఇటువంటి ఘటనలు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా సంచలనలం సృష్టిస్తున్నాయి. మైనింగ్ పేరుతో అడవులను ధ్వంసం చేయటం, పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చటం కోసం గ్రామాల్లో అడవులను నరికివేసి పోడువ్యవసాయం చేయటం, రహదారుల నిర్మాణం వంటి కారణాలతో రోజురోజుకు అడవులు తరిగిపోతున్నాయి. అడవుల్లో ఉండే మూగజీవాలైన జింకలు,దుప్పులు,కుందేళ్ళు, అడవి పందులను విద్యుత్ ఉచ్చులు పెట్టి చంపటం లేదా, అవి తినే ఆహారంపై పురుగుల మందులు చల్లి వన్య ప్రాణులను మట్టు బెడుతున్నారు. దాంతో అడవుల్లో ఉండే వన్య ప్రాణుల సంఖ్య తగ్గిపోయి వన్యమృగాలు ఆకలి కేకలతో గ్రామాల వైపు పయనించి పెంపుడు జంతువులపై దాడి చేసి వాటిని చంపి తమ ఆకలిని తీర్చుకుంటున్నాయి. అంటే పరోక్షంగా దీనికి కారణం మనుషులే. పంటల పేరుతో మనుషులు అడవులను నరికివేసి ఆ ప్రాంతాల్లో పంటలను సాగు చేయటంతో ఎనుగులు, దుప్పులు, జింకలు వంటి జంతువులు మనుషులు సాగుచేస్తున్న పంటలను తమకు ఆహారంగా భావించి రాత్రి సమయంలో పంటలపై దాడిచేసి తమ కడపు నింపుకోవటంతో పాటు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఎనుగుల చేతిలో మనుషులు మృత్యువాత పడితే మనుషుల చేతిలో ఏనుగులు మృతిచెందిన ఘటనలు చాలా ఉన్నాయి. 2013 నుండి 2024-2025 వరకు చిత్తూరు, తిరుపతి, మన్యం జిల్లా జియం వలస, శ్రీకాకుళం, విజయ నగరం జిల్లాలో ఏనుగుల సంచారం అధికంగా ఉంటుంది.ప్రాథమిక అంచనాల ప్రకారం 2013 నుండి 2025 వరకు ఏనుగుల దాడిలో దాదాపు 26 మంది మృతిచెందారు.మనుషుల దాడిలో 21 ఏనుగులు మృతిచెందినట్టు లెక్కలు చెపుతున్నారు.

కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో అడవి ఆవులు పంటలను ధ్వంసం చేస్తున్నట్టు ఆ ప్రాంతం రైతులు గగ్గోలు పెడుతున్నారు. కృష్ణ, నల్లగొండల జిల్లాల పరిధిలో ఉన్న అడవుల్లో అడవి ఆవులు విస్తరించాయి.వాస్తవానికి వరదల సమయంలో కొట్టుకొచ్చి దారితప్పిన ఆవులు ఆడవుల్లో వాటి సంతతిని వృద్ధిచేసుకోని ఆలనా, పాలన లేక వాటి సంఖ్య ఆ ప్రాం



తంలోని అడవుల్లో విపరీతంగా పెరిగింది.దాంతో పంటలు ధ్వంసం చేస్తున్నాయని ఆ ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నారు. కృష్ణాజిల్లా నందిగామ, చందర్లపాడు ప్రాంతంలో కృష్ణా నదీ తీరాన అడవి ఆవులు ఉన్నాయని ఇటీవల అసెంబ్లీలో ఆ ప్రాంత యంయల్ఏ ప్రస్తావనకు తేవటంతో అడవి ఆవులు ఉన్నాయన్న విషయం బాహ్య ప్రపంచానికి తెలియటం గమనార్హం. అమ్రాభాద్ టైగర్ రిజర్వు తెలంగాణాలోనే అతిపెద్ద టైగర్ రిజర్వుగా ఉంది.ఇది నల్లమల అడవులను ఆనుకోని ఉంటుంది. నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తరించి భారతదేశంలో అతిపెద్ద టైగర్ రిజర్వుగా పేరుగాంచింది. 2024-2025 లెక్కల ప్రకారం ఈ రిజర్వులో 36 పులులు ఉన్నట్టు గుర్తించారు. వాటిలో 13మగవి, 20ఆడ పులులు,రెండు కూనలు ఉన్నట్టు అటవీ శాఖ లెక్కలు తేల్చాయి. నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వులు రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలోకి వస్తాయి. 3728 చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించిన ఈ రిజర్వులో నాగర్ కర్నూల్, నల్లగొండ, ప్రకాశం,పల్నాడు,నంద్యాల జిల్లాల పరిధిలో ఉన్న ఈ టైగర్ రిజర్వులో76 పులులు ఉన్నట్టు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. **కవ్వాల్ టైగర్ రిజర్వ్:** తెలంగాణాలోని మంచిర్యాల,ఆదిలాబాద్ జిల్లాలో ఉంది.ఈ రిజర్వులో 48 పులులు ఉన్నట్టు ప్రాథమిక అంచనా. **పాపికొండలు నేషనల్ పార్క్,టైగర్ రిజర్వు:** పాపికొండలు వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా 2008లో దీనిని జాతీయ పార్క్‌గా గుర్తించారు.ఇది టైగర్ రిజర్వు పరిధిలోకి వస్తుంది. ఎపిలోని అల్లూరి, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో విస్తరించి ఉంది.ఈ ప్రాంతంలో బెంగాల్ టైగర్, చిరుతలు ఉన్నాయి.ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో పట్టుబడిన పెద్దపులిని, చిరుతను పాపికొండల అభయారణ్యంలో వదిలివేశారు. మహారాష్ట్ర తాడోభా టైగర్‌రిజర్వు నుండి దారి తప్పిన పెద్దపులి తెలంగాణా,ఛత్తీస్‌ఘడ్ మీదుగా ఎపిలోకి ప్రవేశించింది. ఈ పెద్దపులి అనేక సార్లు గోదావరి నదిని దాటినట్టు గుర్తించారు. 2025లో తెలంగాణాలోని ఆసీఫాబాద్, ములుగు ప్రాంతాల్లో సంచరించిన పెద్దపులి కొన్ని నెలల క్రితం గోదావరి నదిని దాటిచింతూరు అడవుల్లో సంచరించింది. కూనవరం మండలం బోదునూరులో పశువులపై దాడి చేసి హతమార్చింది. చింతూరు మండల కేంద్రానికి సమీపంలో నర్సింహాపురం గ్రామంలోకి పులి ప్రవేశించిన పాదముద్రలను అటవిశాఖ అధికారులు గుర్తించారు.ఆ తరువాత ఈ పులి శబరి నదిని దాటి పాపికొండల అభయారణ్యంలోకి ప్రవేశించింది.అక్కడి నుండి గోదావరి నదిని దాటి ఏలూరు జిల్లాలోకి అక్కడి నుండితూర్పుగోదావరి జిల్లాలోకి, రాజమండ్రి పట్టణ పరిసరాల్లో హైవేపై ఈ పులి సంచరించి హడలెత్తించింది. చివరకు అటవీ శాఖ అధికారులు పట్టుకొని పాపికొండల రిజర్వు ఫారెస్టులో విడిచిపెట్టారు. అక్కడ నుండి మళ్లీ గ్రామాలవైపు వచ్చిన పెద్దపులి పోలవరం జిల్లాలోని దేవీపట్నం,రంపచోడవరం ప్రాంతాల్లో దాదాపు 8 పశువులను హతమార్చింది.చివరగా ఈనెల 4న రామదుర్గం కొండలపై పులి ఉన్నట్టు గుర్తించారు. **పులులు సంచరించే ప్రాంతం:** పులులు నివసించే ప్రాంతాల్లో వాటిని ఆవాసంగా మార్చుకొని ఒక్కో పులి ఒక్కో రెడియస్(వ్యాసార్ధం) ప్రాంతాన్ని తన ఆవాసంగా భావిస్తుంది. అది ఆహార లభ్యతను బట్టి మారుతూ ఉంటుంది. సాధారణంగా ఆడపులులు 200 నుండి 1000చదరపు కిలోమీటర్ల వరకు తమ పరిధిగా భావిస్తాయి. మగ పులులు ఆడపులి కంటే దాదాపు 15రెట్లు ఎక్కవ పరిధిలో తమ ఆవాసంగా భావిస్తాయి. పెద్దపులి ఒక్క రాత్రిలో 16నుంచి 32కిలో మీటర్లు ప్రయాణిస్తుంది. తెలంగాణాలోని కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పాతశాల తండా సమీపంలో కట్టెలు ఏరుకోవటానికి వెళ్ళిన వ్యక్తిపై పెద్దపులి దాడి చేసింది. ఈ ఘటనలో ఆవ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.తాజా లెక్కల ప్రకారం పులుల దాడిలో 2021నుంచి 2025 వరకు 150మందివరకు ప్రాణాలు కోల్పోయారు. ఒక్క 2022లో 53 మంది మృతి చెందడటం విశేషం.పులుల సంఖ్యను ఎలా లెక్కిస్తారు? పెద్దపులుల సంరక్షణ కోసం భారత్ ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.పులుల సంఖ్య లెక్కించటం పెద్ద టాస్క్.ట్రాప్ కెమెరాల సహాయంతో ఫోటోలను తీసి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో ఫోటోలను గుర్తించి పులుల సంఖ్యను లెక్కిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టైగర్ రిజర్వుగా కాజీరంగా టైగర్‌రిజర్వునుయూనెస్కో గుర్తించింది.ఇది అస్సాం రాష్ట్రంలోఉన్న ఈ రిజర్వులో పెద్దపులులతో పాటు ఖడ్గమృగాలు, బెంగాల్ టైగర్లు,ఏనుగులు,అడవి దున్నలు,నీటి ఏనుగులు, చిత్తడి జింకలను ఈ రిజర్వు పెట్టని కోట.100చదరపు కిలో మీటర్ల పరిధిలో 18 పులులు కలిగిన టైగర్ రిజర్వుగా ఇది ప్రసిద్ధి చెందింది.ఈ రిజర్వు గోలాఘాట్,నాగావ్,సోనిత్‌పూర్ జిల్లాలో విస్తరించి ఉంది.ఈ రిజర్వులో 148 పెద్దపులులు ఉన్నట్టు గుర్తించారు. భారతదేశంలో జిమ్‌కార్బెట్ టైగర్ రిజర్వు (ఉత్తారాఖండ్), బాంధవ్‌ఘర్,పెంచ్ (మధ్యప్రదేశ్), కన్హా, రణథంభోర్ (రాజస్థాన్) ప్రసిద్ధిగాంచినవి. జిమ్‌కార్బెట్ నేషనల్ పార్క్అత్యంత పులుల సాంద్రత కలిగిన టైగర్ రిజర్వు. ఇది హిమాలయాలకు దిగువన ఉంటుంది.భారతదేశవ్యాప్తంగా 58 టైగర్ రిజర్వులు ఉన్నాయి.ప్రపంచ వ్యాప్తంగా70శాతం పులులు భారతదేశంలోనే ఉన్నాయి.రాయల్ బెంగాల్ టైగర్స్‌కు భారతదేశం ప్రసిద్ధి.పులుల సంరక్షణకు చర్యలు చేపడుతున్న ప్రభుత్వాలు వాటికడుపు నిండటానికి అవసరమైన వన్య ప్రాణుల పెరుగుదలకు చర్యలు చేపడితే అడవుల్లో ఉండాల్సిన పులులు బాహ్య ప్రపంచం వైపు రాకుండా ఉంటాయి. ●

# అందలం అందేనా?

పశ్చిమ బెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

పోటీలో ఎందరు ఉన్నా చివరికి గెలుపు వరించేది ఒక్కరినే. ఆ విషయం పోటీకి దిగిన ప్రతి ఒక్కరికి తెలిసినదే అయినా చివరి క్షణం వరకు విరామం లేని పరుగు పెడుతూనే ఉంటారు. గెలుపు ఎవరిదో ఆఖరి క్షణంలో మాత్రమే తెలుస్తుంది కానీ దాని సూచనలు ఎంతో కొంత ముందుగానే కనిపిస్తూంటాయి. తాజాగా ఎన్నికలు జరిగిన పశ్చిమ బెంగాల్లో కూడా కనిపిస్తున్న దృశ్యం అటువంటిదే. ఐదు అసెంబ్లీలకు ఎన్నిలు జరుగుతున్నా, దేశంలో అందరి దృష్టి ఎక్కువగా పడింది బెంగాల్ పైనే. దానికి ప్రధాన కారణం. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వరుసగా నాలుగోసారి తన జాతకాన్ని పరీక్షించుకొంటూండగా, బెంగాల్ జాతకాన్ని ఈసారి తమ చేతుల్లోకి తీసుకొంటామని బిజెపి ధీమాగా చెబుతోంది.గత గురువారం(23,ఏప్రిల్) బెంగాల్లో జరిగిన తొలి విడత పోలింగ్ కూడా దేశ ప్రజలందరి దృష్టిని ఎక్కువగానే ఆకర్షించింది. దానికి కారణం అత్యధిక శాతం (92.72) ఓటింగ్ రికార్డు కావడమే. మరోవంక అదేరోజు తమిళనాడు అసెంబ్లీకి కూడా పోలింగ్ జరిగినా రాజకీయ విశ్లేషకులు ఎక్కువగా బెంగాల్ పైనే దృష్టికేంద్రీకరించారు.16 జిల్లాల్లోని 152 నియోజక వర్గాలలో అనూహ్య రీతిలో నమోదైన ఓటింగ్ వల్ల లాభమెవరికి?అన్నదే ప్రస్తుతంమిలియన్ డాలర్ల ప్రశ్న. ఐదేళ్ల క్రితం ఇదే నియోజక వర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 85శాతం ఓట్లు పోలవగా, ఈసారి మరో 8 శాతం పెరిగాయి. అంటే ఆ మేరకు కొత్తఓటర్లు పెరగడం, మహిళా ఓట్లు ఎక్కువగా నమోదు కావడం జరిగాయన్నమాట. అయితే ఈ పెరిగిన ఓట్ల శాతం ఎవరి ఖాతాలో పడిందనే ప్రశ్నకు రకరకాల సమాధానాలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు జరిగిన 152 సీట్లలో 110 దాకా తమకే వస్తాయని బిజెపి అగ్రనేత అమిత్ షా అంటుండగా, 134సీట్లు తమవేనని మమతా బెనర్జీ అంటున్నారు. ఎన్నికల ముందు 'సర్' ప్రక్రియ ద్వారా దాదాపు 90లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. దానిపైమమతా బెనర్జీ పెద్ద సమరమే చేశారు. ఆ మేరకుతమకు నష్టం వాటిల్లుతుందని ఆమె భావించారు. కానీ అనూహ్యంగా పోలింగ్ శాతం పెరిగింది. తొలగించిన ఓట్లలో ప్రతి 10మందిలోను 8 మంది తమ ఓటర్లేననీ, తనను ఓడించడానికే ఎన్నికల కమిషన్‌తో ఎన్డీయే ప్రభుత్వం కుమ్మక్కయిఓట్లు తొలగించిందనీ మమత ఆరోపణ. కానీ ఆవాదం నిజమనుకుంటే పోలయిన ఓట్ల శాతం తగ్గాలి. కానీ అనూహ్యరీతిలో పెరిగిందంటే అది బిజెపికి అనుకూలం కావొచ్చనే అభిప్రాయంవినిపిస్తోంది. ఈ అదనపు పోలింగ్ రాష్ట్రంలో మార్పు కోరుకునే ఓటర్ల దైతే అది బిజెపికి భారీ మెజారిటీనే కట్టబెట్టవచ్చనే అభిప్రాయంకూడా ఉంది. ఐదేళ్ల లోనే 3నుంచి 77 సీట్లకు ఎగబాకిన బిజెపి ఈ ఎన్నికల్లో ఆ సంఖ్యను రెట్టింపు చేసు కోవచ్చనీ, 29న జరిగే రెండో విడత పోలింగ్‌లో కూడా ఇలాగే అత్యధిక శాతం ఓట్లు నమోదైతే బిజెపి గెలుపు నల్లేరుపై నడకేఅవుతుందనీ విశ్లేషకులు అంటున్నారు. సాధారణంగా తక్కువ స్థాయి పోలింగ్ నమోదయ్యే మాల్డా, ఝార్ గ్రామ్, పశ్చిమ మేదినీపూర్‌లో కూడా ఈసారి 90శాతం పైగా పోలింగ్ నమోద వడం అందరిలో కొత్త అంచనాలను సృష్టిస్తోంది. నాలుగైదు నియోజక వర్గాల్లో ఘర్షణలు జరిగినా చివరికిఅక్కడ కూడా దాదాపు 90శాతం ఓట్లు నమోదు కావడం గమనించవలసిన అంశం.దేశం లోని ఇతర ప్రాంతాల్లో ఉన్న బెంగాలీలందరు ఈసారి అధికంగా తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకొన్నారనీ, అది కూడా పోలింగ్ శాతం పెరగడానికి మరో కారణమనీ అంటున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న బెంగాలీల ఓటు హక్కు తొలగించడానికి బిజెపి కుట్ర పన్నుతోం దని మమత చేసిన ఆరోపణల ప్రభావం ఈసారి ఎక్కువగానే కనిపించిందనీ, ఆ ఓట్లు టిఎంసికే పడి ఉంటాయనీ భావిస్తున్నారు. కొత్త పార్టీ నెల కొల్పిన హుమాయూన్ కబీర్,ముస్లింలీగ్‌ల ప్రభావం చాలా తక్కువేననీ, ప్రధాన పోటీ టిఎంసి, బిజెపి మధ్య మాత్రమేననీ, కాంగ్రెస్ కూడా పక్కకు వెళ్లిందనీ అంటున్నారు. పోలింగ్ సరళి ప్రకారం అదనపు ఓట్లు బిజెపికి లభించి ఉంటే ఆ పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరుగుతుంది. 2021 ఎన్నికల్లో టిఎంసికి దాదాపు 48 శాతం ఓట్లురాగా, బిజెపికి 38శాతం వచ్చాయి.ఆ ఎన్ని కల్లో కాంగ్రెస్‌కు నామమాత్రంగా దాదాపు3శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. కొన్నిదశాబ్దాల పాటు రాష్ట్రంలో ఏకచ్ఛత్రాధిపత్యం చేసిన సిపిఎం ఓట్ల శాతం కూడాఖ్య గత ఎన్నికల నాటికే 4.5కు పడిపోయింది.వాటి ప్రకారం చూస్తే గణనీయంగా లబ్ధి పొందింది బిజెపియే అనే విషయం అర్థమవుతుంది. 2006లో కేవలం 2 శాతం ఉన్న బిజెపి ఓట్లు 2016నాటికి 10 శాతం దాటాయి. తర్వాత 38శాతానికి పెరిగాయి. అదే సమయంలో టిఎంసికి రెండు మూడు శాతం మాత్రమే ఓట్లలో పెరుగుదల కనిపించింది. అంటే ప్రతి ఎన్నికల్లోనూ ఓట్ల శాతం పెంచుకొంటున్నబిజెపి ఈ ఎన్నికల్లో మరో నాలుగైదు శాతం పెంచుకొంటే సీట్ల సంఖ్య కూడా తారుమారై అయితే హంగ్,లేదా బిజెపికి స్వల్ప ఆధిక్యత లభించవచ్చనే అంచనాలు కూడా ఉన్నాయి. బిజెపి ఎంత గట్టి పోటీ ఇస్తున్నా, స్వల్ప మెజారిటీతోనైనా టిఎంసియే విజయం సాధించవచ్చని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. ఆ ప్రకారం మమత పార్టీకి స్వల్ప ఆధిక్యత చేకూరినా, బిజెపి గెలుపు అవ కాశాన్ని పూర్తిగా కొట్టివేయలేమని కొందరు విశ్లే షకులు అంటున్నారు. గతంలో వామపక్షాలు బలంగా ఉన్న నియోజక వర్గాల్లో ఇప్పుడుబిజెపి బలం పుంజుకోవడం ఆపార్టీ నేతల్లో కొత్త ఆశలు పెంచుతోంది. లెఫ్ట్‌కు తగ్గిన ఓట్ల శాతం బిజెపికి పెరగడానికి తోడ్పడిందని వారు అంటున్నారు. గతంలో టిఎంసికి ఆధిక్యత ఉన్న చోట్ల ఇప్పుడు బిజెపి గట్టి పోటీ ఇస్తుండ దంతో, పెరిగిన ఓట్లు బిజెపి ఖాతాలోకి చేరవచ్చని అంటున్నారు. అయితే నిజంగా అందలం ఎవరు ఎక్కుతారో మే 4నే తెలుస్తుంది. ●



మమతా బెనర్జీ

# ఐరాస రేసులో తొలిసారి మహిళ!

చిలీ

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో శాంతి, సామరస్య వాతావరణం ఏర్పాటుకు సంధానకర్తగాను, అవసరమైతే ప్రత్యక్షంగానే జోక్యంచేసుకుంటూ శాంతిపరిరక్షక దళాలను పంపించే ఐక్యరాజ్య సమితి అత్యున్నతపదవికి ఈసారి పోటీపెరిగింది.గతంలో కూడా 13మంది పోటీలో ఉన్నప్పటికీ పదేళ్లపాటు ఈపదవిలో కొనసాగిన సెక్రటరీ జనరల్ఆంటోనియో గ్యుటెరెస్ పదవీకాలం ఈ ఏడాది చివరితో ముగుస్తోంది. వచ్చే ఏడాది నుంచే ఐక్యరాజ్యసమితికి కొత్త సెక్రటరీ జనరల్ ఎన్నిక కావాల్సి ఉంటుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, అటు ఉక్రెయిన్ రష్యా యుద్ధం, ఆఫ్రికా దేశాల్లో కొనసాగే నరమేధం వంటి వాటిని చాకచక్యంగా పరిష్కరించాల్సిన నాయకులు ఈ అత్యున్నత పదవికి ఇప్పుడు అవసరం. ప్రస్తుత సెక్రటరీ జనరల్ అటు ఉక్రెయిన్, ఇటు పశ్చిమాసియా ఉద్రిక్తతలను పరిష్కరించడంలో సఫలం కాలేకపోయారన్న భావన ప్రపంచ దేశాల్లో వ్యక్తంఅవుతోంది. గల్ఫ్‌దేశాలపై దాడులు, అమెరికా ఇజ్రాయెల్‌లు ఒక్కటిగా ఏర్పడి ఇరాన్‌పై జరుపుతున్న దాడులు వంటివి ఇపుడు ప్రపంచదేశాధినేతలకు చిక్కువీడని సమస్యగా మారుతోంది. ఈక్రమంలో ప్రపంచ దేశాలకు పెద్దన్నగా వ్యవహారించే ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్‌పదవికి ఎన్నిక అని వార్యం అయింది. ప్రస్తుతం 193 సభ్యదేశా లున్న ఐక్యరాజ్యసమితి(యూఎన్)లో ఐదుగురు శాశ్వతసభ్యులున్న భద్రతా మండలి, మరో రెండేళ్లకోసారి నామినేట్ అయ్యే పది దేశాలు మొత్తం 15వరకూ ఉన్నాయి. మొదటిసారిగా యూఎన్ అత్యున్నత పదవికి మహిళల పేర్లు బహుళంగా వినిపిస్తున్నాయి. వారిలో చిలీ మాజీ అధ్యక్షురాలు మిచెల్లీ బ్రాచ్‌లెట్, అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ ఛైర్మన్‌రాఫెల్‌గ్రోస్సీ యుఎన్ వాణిజ్యం అభివృద్ధి విభాగం చీఫ్ రెబెకా గ్రిన్ స్పాన్‌లతోపాటు సెనెగల్ మాజీ అధ్యక్షుడు మాకీ సాల్‌లు రేసులో కనిపిస్తున్నారు. వీరందరినీ ఆయా దేశాలు ముందు నామినేట్ చేయాల్సి ఉంటుంది. 800 కోట్లప్రపంచ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు ఈసారి ప్రాతినిధ్యం తప్పనిసరి అన్న వాదన వస్తోంది. ఈసారి ప్రాతినిధ్యం వహించేందుకు సిద్ధం అవుతున్న దేశాల్లో చిలీ, అర్జంటీనా, కోస్టారికా, సెనెగల్ దేశాల పేర్లేఎక్కువ వినిపిస్తున్నాయి. వీరిలో ఎక్కువగా చిలీప్రతినిధి పేరే వినిపిస్తోంది. బ్రాచ్‌లెట్ చిలీ దేశానికి రెండు పర్యాయాలు అధ్యక్షురాలిగా పనిచేసారు. ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించి 81 ఏళ్లు అయింది. ఈకాలంలో అత్యున్నత పదవిలో నామినేట్ అయిన వారు ఎవ్వరూ లేరు. తొలిసారిగా ఈ రేసులోకి మహిళలు వచ్చారు. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు అవసరమని, అగ్రరాజ్యాల ఆధిపత్యమే పెరుగుతోందన్న వాదన ఇటీవలి కాలంలో బలంగాపెరుగుతోంది. దీనికితోడు ఇటీవలి కాలంలో నెలకొన్న ప్రపంచ వ్యాప్త ఉద్రిక్తతలను సర్దుబాటు చేయడంలో సమితి విఫలం అయిందన్న వాదనలే ఎక్కువ ఉన్నాయి. నిజానికి అన్ని దేశాలకు ప్రాతినిధ్యం లభించాలన్న సాంప్రదాయంతో ఈ పదవిని ఆఫ్రికా, ఆసియాపసిఫిక్, తూర్పు ఐరోపా, లాటిన్ అమెరికా, కరీబియన్, పశ్చిమ యూరప్‌దేశాల నుంచి ఎంపికచేస్తారు. ఇప్పటివరకూ పశ్చిమ యూరప్‌లోని పోర్చుగల్ నుంచే గ్యుటెరెస్ 2017 జనవరి నుంచి ఈ పదవిలో ఉన్నారు. రెండుపర్యాయాలుచేసిన ఆయన ఈసారి దిగిపోవాల్సిన అనివార్యపరిస్థితులు ఏర్పడ్డాయి. అగ్రరాజ్యాలు యుద్ధవిరమణ ప్రతిపాదనలపై సహకరించకపోవడం, సైనిక చర్యలకు చెరోవైపు మద్దతు పలుకుతుండటం వంటి పరిణామాలు సమితికి తలనొప్పిగా కూడా మారాయి.దీనికితోడు భద్రతా మండలిలో శాశ్వత ఐదు సభ్యదేశాల జోక్యం అన్ని సందర్భాల్లోను కనిపిస్తోంది లాటిన్ అమెరికా,కరీబియన్ ప్రాంతాలకు ప్రాధాన్యం ఉండాలి.కానీ సెనెగల్ స్వదేశం ఆయనను బురిండీ నామినేట్‌చేస్తోంది. రెండూ ఆఫ్రికన్ దేశాలు మాకిసాల్ అభ్యర్థిత్వానికి సుమారు 20 ఆఫ్రికా దేశాల మద్దతులేదు. సెనెగల్ కూడా ఆయన్ను ప్రతిపాదించడంలేదు. చిలీకి బ్రాచ్‌లెట్ గతంలో యుఎన్ మానవ హక్కుల విభాగానికి హైకమిషనర్‌గా కూడా కొనసాగారు. బ్రెజిల్, మెక్సికో దేశాలు ఈమెను నామినేట్ చేసాయి. ఇక రాఫెల్‌గ్రోస్సీ అయితే అణుఇంధన ఏజెన్సీ ఛీఫ్‌గా కొనసాగుతున్నారు. అర్జెంటీనా, యూఎన్ వాణిజ్యం అభివృద్ధి విభాగం చీఫ్‌గా ఉన్న రెబెకా గ్రిన్‌స్పాన్‌ను స్వదేశం కోస్టారికాలు నామినేట్ చేస్తున్నాయి. ప్రస్తుత పోటీ ఇరువురు మహిళల మధ్యనే కొనసాగుతోంది. ప్రధాన కార్యదర్శి పదవిని భద్రతా మండలి సిఫారసులతోపాటు ఐదేళ్లకాలానికి 193 దేశాలతో సమితి సర్వప్రతినిధుల సభ మెజార్టీ ఓటుతో నిర్ణయించేది. గరిష్టంగా రెండుపర్యాయాలు మాత్రమే కొనసాగడానికి అర్హులు. 2016లో జరిగిన పోటీలో 13 మంది పోటీపడ్డారు. అయితే ఈసారి గణనీయంగా తగ్గింది. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. సమితి ప్రాభవం రానురాను తగ్గిపోవడమే. సభ్యదేశాలు నిధులు అందించడంలో చేస్తున్న జాప్యానికి తోడు, సమితి చేపట్టిన నిర్ణయాల అమలులో తాత్సారం కూడా ఒక ప్రధాన కారణం అని చెప్పాలి. నిధుల లేమితో సతమతం కావడం అగ్రరాజ్యాల నుంచి అందించే వార్షిక నిధుల కేటాయింపులు జాప్యం కావడం వంటి వాటితో సమితి ప్రాభవం తగ్గిపోతోందనే చెప్పాలి. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణ స్థితుల్లో అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు కొత్త సెక్రటరీ జనరల్ ఎంపికలో అత్యంత కీలకం అవుతాయని నిస్సందేహంగా చెప్పాలి. వీటిలో అమెరికాలో ప్రస్తుతం కొనసాగుతున్న పాలక వర్గం అయితే తమ పంతమే నెగ్గి తీరాలన్న మంకుపట్టుతో ఉంటుందన్న సంగతి ప్రపంచానికి తెలిసిందే. ఈ తరుణంలో యుఎన్ సెక్రటరీజనరల్ ఎంపిక ఇప్పుడు ప్రపంచ దేశాలకు ప్రతిష్టాత్మకమనే చెప్పాలి. ●



మిచెల్లీ బ్రాచ్‌లెట్

# యుద్ధం.. ఆధిపత్యాల మధ్య జరిగే నిరంతర పోరాటం

**డా. చిట్యాల రవీందర్**

ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ యవనికపై అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ప్రపంచాన్ని ఒక సరికొత్త మలుపు వద్ద నిలబెట్టాయి. యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, వ్యూహాత్మక ఒప్పందాల చుట్టూ తిరుగుతున్న ఈ పరిణామాలు కేవలం రెండు దేశాల మధ్య ఘర్షణలు మాత్రమే కావు, ఇవి రాబోయే దశాబ్ద కాలపు ప్రపంచ క్రమాన్ని నిర్ణయించే కీలక అంశాలు. ముఖ్యంగా ఉక్రెయిన్ సంక్షోభం, మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలు, పసిఫిక్ రీజియన్‌లో పెరుగుతున్న చైనా ప్రాబల్యాన్ని అడ్డుకోవడానికి ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలను వివిధ వర్గాలుగా విభజించాయి.అమెరికా ఫస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్తున్న ట్రంప్, గతంలో ఉన్న అంతర్జాతీయ సంప్రదాయాలను పక్కనపెట్టి కేవలం అమెరికా ప్రయోజనాలే పరమావధిగా అడుగులు వేస్తున్నారు. ఈనేపథ్యంలో ట్రంప్ యుద్ధ తంత్రాన్ని ఏ దేశాలు సమర్థిస్తున్నాయి? చైనా అసలు వైఖరి ఏమిటి? భారత దేశం అనుసరిస్తున్న తటస్థ ధోరణి వెనుక ఉన్న మర్మమేమిటోలోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ సంబంధాలలో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్న మాట ట్రంప్ హయాంలో అక్షర సత్యంగా మారుతోంది. అమెరికా తన మిత్ర దేశాలైన యూరోపియన్ యూనియన్, నాటో సభ్యులతో సైతం రక్షణ వ్యయం విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది.అయితే ఇదే సమయంలో ఇజ్రాయెల్ వంటి దేశాలకు అప్రతిహతమైన మద్దతు ఇస్తూ మధ్యప్రాచ్యంలో తన పట్టును నిరూపించుకుంటోంది. ట్రంప్ యుద్ధాన్ని లేదా యుద్ధ సన్నద్ధతను సమర్థించే దేశాల జాబితాను పరిశీలిస్తే, అక్కడ భౌగోళిక రాజకీయ ప్రయోజనాలే ప్రాధాన్యత వహిస్తాయి. ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్ కఠిన వైఖరిని తమ ఉనికికి రక్షణగా భావిస్తుంటే, తూర్పు యూరప్‌లోని కొన్ని చిన్న దేశాలు రష్యా ముప్పు నుంచి తప్పించుకోవడానికి అమెరికా అండ కోరుతున్నాయి.కానీ ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ట్రంప్ యుద్ధం కంటే కూడా 'ఆర్థిక యుద్ధానికి' ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఆయన ప్రత్యక్ష సైనిక చర్యల కంటే తీవ్రమైన వాణిజ్య సుంకాలు, ఆర్థిక దిగ్బంధనాల ద్వారా శత్రు దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలో చైనా పాత్ర అత్యంత కీలకంగా మారింది. చైనా యుద్ధానికి వ్యతిరేకమా లేక అనుకూలమా అన్న ప్రశ్నకు సమాధానం చాలా సంక్లిష్టంగా ఉంటుంది. బాహ్యంగా చైనా శాంతి ప్రవచనాలు పలుకుతున్నప్పటికీ, లోలోపల తన సైనిక సామర్థ్యాన్ని పెంచుకుంటూనే ఉంది. రష్యాతో చైనాకు ఉన్న బంధం ట్రంప్ వ్యూహాలకు సవాలుగా నిలుస్తోంది. ఉక్రెయిన్ విషయంలో రష్యాకు పరోక్షంగా మద్దతు ఇస్తూనే, ప్రపంచ వేదికపై తాను ఒక బాధ్యతాయుతమైన మధ్యవర్తిగా కనిపించాలని చైనా ప్రయత్నిస్తోంది. అయితే అమెరికా పెడుతున్న వాణిజ్య ఆంక్షలు చైనాను రక్షణ రంగం వైపు మొగ్గు చూపేలా చేస్తున్నాయి. తైవాన్ విషయంలో చైనా వైఖరి యుద్ధ మేఘాలను సూచిస్తున్నప్పటికీ, అమెరికాతో నేరుగా సైనిక ఘర్షణకు దిగడం తన ఆర్థిక వ్యవస్థకు నష్టమని చైనాకు తెలుసు. అందుకే చైనాది యుద్ధ వ్యతిరేకత కాదు, అది ఒక రకమైన వేచి చూసే ధోరణి. ఇక భారత దేశం విషయానికి వస్తే, ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయిన ప్రతిసారీ భారత్ తన దైన ముద్రను వేస్తోంది. భారతదేశం అనుసరిస్తున్న తటస్థ వైఖరి బలహీనత కాదు,అది ఒక వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి. రష్యాతో ఉన్న చారిత్రక స్నేహాన్ని కాపాడుకుంటూనే, అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని భారత్ బలోపేతం చేసుకుంటోంది. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో నైనా, ఇతర అంతర్జాతీయ ఘర్షణల విషయంలోనైనా భారత్ శాంతియుత చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని స్పష్టం చేస్తోంది. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు చేసుకోవడం ద్వారా తన ఇంధన భద్రతను కాపాడుకుంటూ, అదే సమయంలో అమెరికాకు రక్షణ రంగంలో కీలక భాగస్వామిగా కొనసాగుతోంది. భారత ప్రధాని నరేంద్ర



మోదీ అనేకసార్లు చెప్పినట్లు ఇది యుద్ధాల యుగం కాదు, చర్చల యుగం. కానీ ట్రంప్ వంటి దూకుడు స్వభావంగల నాయకుడితో వ్యవహరించేటప్పుడు భారత్ చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. అమెరికాలో పెరుగుతున్నభారతీయుల ప్రాబల్యం, హెచ్1బి వీసావంటి అంశాలు కూడా ఈ విదేశీ విధానంలో అంతర్భాగంగా ఉన్నాయి. ప్రపంచ ఆర్థికవ్యవస్థ మందగమనంలో ఉన్న తరుణంలో యుద్ధాలు ఏ దేశానికీ మేలు చేయవు. కానీ ఆధిపత్య పోరులో భాగంగా జరిగే ఈ ప్రచ్ఛన్న యుద్ధాలు సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు కొన్ని దేశాలకు ఆశాకిరణంగా కనిపిస్తుంటే, మరికొన్ని దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. ఐరోపా దేశాలు తమ రక్షణ కోసం అమెరికాపై ఆధారపడటం తగ్గించి స్వయం సమృద్ధి సాధించాలని భావిస్తున్నాయి. ఇదే సమయంలో రష్యా తన పట్టుకోల్పోకుండా ఉండటానికి చైనా వైపు చూస్తోంది. ఈ త్రిముఖ పోటీలో ఎవరు మెచ్చిన పనులువారు చేసుకుంటూ పోతుంటే, అంతిమంగా నష్టపోయేది ప్రపంచ శాంతి మాత్రమే. ట్రంప్ ఉద్దేశ్యం యుద్ధం ద్వారా అమెరికాను మళ్ళీ గొప్పగా చేయడంకావచ్చు, కానీ ఆ ప్రయాణంలో ఇతర దేశాల ప్రయోజనాలను పణంగా పెట్టడం వల్ల అంతర్జాతీయ అస్థిరత ఏర్పడుతూ ఉంది. చైనా తన పట్టు వదలకుండా ఆసియాపసిఫిక్ ప్రాంతంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తుంటే, భారత్ మాత్రం ఒక సంతులనకర్తగా వ్యవహరిస్తోంది. ప్రపంచ దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించగల సత్తా నేడు భారత్‌కు ఉంది.అమెరికా, రష్యా రెండింటితోనూ సమానమైన సంబంధాలను కలిగి ఉన్న ఏకైక పెద్ద దేశం భారత్ మాత్రమే కావడంతో, రాబోయే రోజుల్లో ట్రంప్ యుద్ధ వ్యూహాలను అడ్డుకోవడంలో లేదా మలుపు తిప్పడంలో భారత్ పాత్ర కీలకం కానుంది. మొత్తానికి చూస్తే, ఈ అంతర్జాతీయ చదరంగంలో ప్రతి దేశం తన స్వార్థాన్ని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే పావులు కదుపుతోంది. ట్రంప్ నిర్ణయాలు ఒక వైపు ఉద్రిక్తతలను పెంచుతున్నట్లు అనిపించినా, మరోవైపు అవి ప్రపంచ దేశాలను తమ సొంత రక్షణ, ఆర్థిక విధానాలపై పునరాలోచన చేసేలా చేస్తున్నాయి. యుద్ధం అనేది కేవలం ఆయుధాలతో చేసేది మాత్రమే కాదు,అది ఆలోచనల మధ్య, ఆధిపత్యాల మధ్య జరిగే నిరంతర పోరాటం. ఈ పోరాటంలో ఎవరు గెలిచినా, ఓడినా మానవత్వం, ప్రపంచ అభివృద్ధి కుంటుపడకుండా చూడాల్సిన బాధ్యత అగ్రరాజ్యాలపై ఉంది. భారత్ తన తటస్థ వైఖరితో ఇదే విషయాన్ని ప్రపంచానికి చాటిచెబుతోంది. రాబోయే కాలంలో ట్రంప్ చైనా మధ్య జరిగే వాణిజ్య యుద్ధం ఎలాంటి మలుపులు తిరుగుతుందో, ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు ఎలా దొరుకుతుందో వేచి చూడాలి. ఈ పరిణామాలన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. అందుకే వీటిని విడివిడిగా చూడటంసాధ్యం కాదు. ప్రపంచ శాంతి కోసం అమెరికా తన అహంకారాన్ని, చైనా తన దురాక్రమణ బుద్ధిని పక్కనపెట్టి చర్చల మార్గంలో పయనించాల్సిన అవసరం ఎంతైనాఉంది. అదే సమయంలో భారత్ వంటిదేశాలు తమ స్వతంత్ర విదేశీ విధానాన్ని కొనసాగిస్తూ ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలవాలి. ఎవరు మెచ్చిన పనులు వారు చేసినా, చరిత్ర మాత్రం ఎవరు శాంతిని కాపాడారో వారినే గుర్తుంచుకుంటుంది. ట్రంప్ హయాం ముగిసేసరికి ప్రపంచ పటంలో అధికార కేంద్రాలు ఎక్కడికి మారుతాయో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. అంతర్జాతీయ సంబంధాల విశ్లేషణలో ఇదొక అత్యంత క్లిష్టమైన, కీలకమైన సమయం. ప్రతి అడుగులోనూ ఆచితూచి వ్యవహరించాల్సిన బాధ్యత అటు అగ్రరాజ్యాలపై, ఇటు అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఉంది. యుద్ధాల వల్లకలిగే వినాశనాన్ని దృష్టిలో ఉంచుకుని, సహకారం, సమన్వయంతో ముందుకు సాగడమే నేటిఅవసరం. ఈ క్రమంలో భారతదేశం అనుసరిస్తున్న తటస్థ సమతుల్య విధానం మిగిలిన దేశాలకు ఆదర్శంగా నిలవాలి. ప్రపంచ రాజకీయాల్లో నిలకడ లేని ధోరణులు పెరుగుతున్న వేళ, స్థిరమైన, స్పష్టమైన విదేశీ విధానమే ఏదేశానికైనా శ్రీరామ రక్ష. ట్రంప్ యుద్ధ వ్యూహాలు ఏ దిశగా సాగినా, ప్రపంచం మాత్రం ఒక సుస్థిరమైన శాంతిని కోరుకుంటోంది. ఆశాంతి స్థాపనలో ప్రతిదేశం తనవంతుపాత్రను పోషించాలి.అప్పుడే మనం రాబోయే తరాలకు ఒకసురక్షితమైన ప్రపంచాన్ని అందించగలం. ఈ దిశగా జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కావాలని కోరుకుందాం. ●

# కొత్త సిలిండర్ కనెక్షన్లకు బ్రేక్



**పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం**
**గ్యాస్ సరఫరాలో తీవ్రస్థాయికి సమస్యలు**
**ఈ ఆంక్షలు నెలరోజులు ఉంటాయన్న కేంద్రం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా గ్యాస్‌సరఫరాలో ఉన్న అవాంతరాలను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త గ్యాస్ కనెక్షన్ లను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించింది. ఇప్పుడున్న కస్టమర్లకు నిరంతరం గ్యాస్ సరఫరాను కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది. హార్ముజ్ జల సంధి మూసివేతతో భారత్‌లో పరిస్థితులు తారుమారయ్యాయి. ముడిచమురు సరఫరాలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. అరబ్ దేశాల నుంచే భారత్ అత్యధికంగా చమురు, గ్యాస్‌ను దిగుమతి చేసుకుంటుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభం కాకముందు చమురు, గ్యాస్ ట్యాంకర్లు హార్ముజ్ జలసంధి గుండా సులభంగా భారత్ కు చేరేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అమెరికా, ఇరాన్ సైన్యం హార్ముజ్ నుంచి నౌకలను పంపించడం లేదు. దాంతో చమురు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఆ ప్రభావం భారత్ లోని వంట గ్యాస్ సరఫరాపైనా పడింది. దాంతో ప్రభుత్వ చమురు, గ్యాస్ సంస్థలు కొత్త గ్యాస్ కనెక్షన్లు జారీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఒక నెల రోజుల పాటు కొత్త గ్యాస్ కనెక్షన్ జారీ చేయకూడదని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇది తాత్కాలిక నిలిపివేత మాత్రమేనని ఒక్కసారి దేశంలో పరిస్థితులు సద్దుమణిగిన తర్వాత ఈ నిబంధనను తొలగిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇక భారత్ కు ప్రతి ఏటా 3.3 కోట్ల టన్నుల ఎల్పీజీ అవసరం పడుతోంది. ఇందులో దాదాపు 65 శాతం దిగుమతుల నుంచే భారత్ కు చేరు తుంది. అది కూడా అరబ్ దేశాలనుంచే ఈ దిగు మతులకు హార్ముజ్ జలసంధి కీలకంగా మారింది. ఈ జలసంధిని మూసివేసిన కారణంగా ఎల్పీజీ ట్యాంకర్లు భారత్ కు వచ్చేందుకు తీవ్ర అడ్డంకులు ఏర్పడు తున్నాయి. దాంతో భారత్ లోని గ్యాస్ సరఫరాపై ఆందోళన నెలకొంది. సరఫరాలో అంతరాయం కారణంగా దేశంలో గ్యాస్ కొరత ఏర్పడిందని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేస్తు న్నాయి. ఇప్పుడు తమ వద్ద ఉన్న లక్ష్యం ఒకటేనని ప్రస్తుత కస్టమర్లకు ఎలాంటి ఆటంకం లేకుండా గ్యాస్ సరఫరా చేయడమేనని తెలిపాయి. అందువల్ల కొత్త గ్యాస్ కనెక్షన్ లను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు స్పష్టం చేశాయి. అయితే ఇది కొద్దిరోజులు మాత్రమే ఉంటుందని అన్నాయి. ఇక కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ తెలిపిన వివరాల ప్రకారం. దేశంలోని 94 శాతం ఎల్పీజీ సిలిండర్లు అథెంటికేషన్ కోడ్ సిస్టమ్ ద్వారా డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఉన్నా దేశంలో అప్రతిహతంగా ఎల్పీజీ, పీఎన్జీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని అన్నారు.

## హోంమంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకుంటాం..

### బెంగాల్ ఎన్నికల ర్యాలీలో మమతా బెనర్జీ



**కోల్‌కత్తా ఏప్రిల్ 25:** పశ్చిమబెంగాల్ లో హింసను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పై తాము చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జి అన్నారు. కేంద్ర హోంమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం సహేతుకం కాదని ఆమె అన్నారు. హోం మంత్రి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయని విమర్శించారు. అలాంటి వ్యాఖ్యలతో బెంగాల్‌లో గెలవాలనుకుంటే ఎప్పటికీ గెలు వలేరని స్పష్టంచేశారు. బెంగాల్ ప్రజలు అలాంటి వ్యాఖ్యలను ఏమాత్రం అంగీకరించబోరని చెప్పారు. హుగ్లీలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో మమ తా బెనర్జి ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆమె మండి పడ్డారు. ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోం మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బెంగాల్‌లోని టీఎంసీ గూండాలను తలకిందులుగా వేలాడదీస్తామని వ్యాఖ్యానించారు. ఈ ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈనెల 29న రెండో విడత పోలింగ్ జరుగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. బెం గాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ వంటివారు పలుసార్లు బెంగాల్‌లో పర్యటనలు చేసారు. అలాగేప్రధానిమోడీసైతం బెంగాల్‌పై పట్టుకోసం మరిన్ని ర్యాలీల్లో ప్రసంగిస్తూ మమతా బెనర్జీ టార్గెట్‌గా తన ప్రసంగాలు కొనసాగించారు.

# పాకిస్థాన్‌లో 1.1కోట్ల మంది ఆకలికేకలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25:** పాకిస్థాన్‌లో లక్షలాది మందికి కనీసం ఒక పూట తిండి దొరకడం కూడా గగనమైపోతోంది. తాజాగా విడుదలైన 2026 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్ నివేదిక వెల్లడించిన వాస్తవాలు చూస్తే యుద్ధం, అంతర్యుద్ధాలతో అల్లాడుతున్న ఆఫ్ఘనిస్తాన్, సుడాన్, యెమెన్ వంటి దేశాల సరసన పాకిస్థాన్ చేరిపోయింది. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొంటున్న మొదటి పది దేశాల్లో ఒకటిగా పాకిస్థాన్ నిలవడం ఆ దేశ పతనానికి అద్దం పడుతోంది. కేవలం గణాంకాల పరంగా చూస్తేనే పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో అర్థమవుతుంది. సుమారు 1.1 కోట్ల మంది ప్రజలు నేడు ఆకలితో అలమటిస్తున్నారు. కరువుకు అడుగు దూరంలో లక్షలాది మంది.. పాకిస్థాన్‌లోని సుమారు 93 లక్షల మంది సంక్షోభం అనే ప్రమాదకర స్థితిలో ఉండగా, మరో 17 లక్షల మంది పరిస్థితి అత్యవసర సాయంకోసం ఉన్నట్లుగా ఉంది. అంటే వీరు కరవుకు కేవలం ఒక్క అడుగు దూరంలో మాత్రమే ఉన్నారు. బలూచిస్తాన్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రావిన్సుల్లో పసిపిల్లలు పోషకాహార లోపంతో కంటికి రెప్పలా మారుతున్నారు. సరైన వైద్యం అందక, తాగడానికి సురక్షితమైన నీరు లేక, తినడానికి తిండి దొరకక లక్షలాది మంది జీవితాలు అంధకారంలో మగ్గిపోతున్నాయి. పాకిస్థాన్‌ను ఈ దుస్థితికి చేర్చడంలో ప్రకృతి కూడా తన వంతు పాత్ర పోషించింది. గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలు, భీకర వరదలు సుమారు 60 లక్షల మంది జీవితాలను ఛిన్నాభిన్నం చేశాయి. లక్షలాది ఎకరాల్లో పంటలు కొట్టుకుపోయాయి, మౌలిక సదుపాయాలు నాశనమయ్యాయి. అప్పుల ఊబిలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ వరదలు కోలుకోలేని దెబ్బ కొట్టాయి. సొంత దేశ ప్రజలకే అన్నం పెట్టలేని స్థితిలో ఉన్న పాకిస్థాన్, లక్షలాది మంది ఆఫ్ఘన్ శరణార్థులకు ఆతిథ్యం ఇవ్వడం ఆ దేశ వనరులపై పెను భారాన్ని మోపుతోంది. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే దేశంలో అసలు ఎంతమంది ఆకలితో ఉన్నారో చెప్పడానికి ప్రభుత్వ వద్ద సరైనసమాచారం కూడా లేదు. ఇప్పుడు కేవలం 68 జిల్లాల డేటా ఆధారంగానే ఇంతటి ఘోరమైన వాస్తవాలు బయటపడ్డాయి. ఒకవేళ దేశం మొత్తాన్ని విశ్లేషిస్తే ఆకలి కేకలు ఇంకెంత తీవ్రస్థాయిలో ఉంటాయోనన్న భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.



## పార్టీని సవ్యదిశలో నడిపిస్తే ఎంపిలు వెళ్లే వారుకాదు: అన్నా హాజారే

**అహాల్యనగర్, మహారాష్ట్ర, ఏప్రిల్ 25:** ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరు మంది రాజ్యసభ ఎంపీలు ఆ పార్టీని వీడిన విషయం తెలిసిందే. ఆప్‌కు గుడ్‌బై చెప్పిన ఆ ఎంపీలు బీజేపీలో చేరారు. అయితే ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త హన్నా హాజారే మాట్లాడారు. ఒకవేళ ఆమ్ ఆద్మీ పార్టీ సరైన మార్గంలో పయనిస్తే, బహుశా రాఘవ్ చద్దాతో పాటు ఇతర ఎంపీలు కూడా పార్టీని వీడేవారు కాదు అని అన్నాహజారే అన్నారు. ప్రజా స్వామ్యవ్యవస్థలో ప్రతి ఒక్కరికీ హక్కు ఉం టుందని, బహుశా ఆ ఎంపీలు ఏదైనా సమ స్యను ఎదుర్కొని ఉంటారని, అందుకే వాళ్లు పార్టీ వీడినట్లు తెలుస్తోందన్నారు. మహా రాష్ట్రలోని అహల్యనగర్ జిల్లాలో రిపోర్టర్లతో అన్నాహజారే మాట్లారు. అన్నాహజారేతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యనేత కేజ్రీవాల్ అవినీతి ఉద్యమం సాగించిన విషయం తెలిసిందే.

## సిఇసి జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని విపక్షాల నోటీసు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని విపక్ష పార్టీలు శుక్రవారం రాజ్యసభలో నోటీస్ అందజేశాయి. ఈ నోటీస్‌పై 27 మంది కాంగ్రెస్ ఎంపీలు సహా 73 మంది ఎంపీలు సంతకం చేశారు. తన పక్షపాత ధోరణిని సీఈసీ ఇంకా కొనసాగిస్తున్నందున ఆయనను అభిశంసించాలని విపక్షాలు నిర్ణయించాయని ఒక నేత తెలిపారు. అత్యంత వివరంగా నమోదు చేసిన, తిరస్కరించడానికో, కప్పిపుచ్చడానికో వీలులేని విధంగా సీఈసీపై తొమ్మిది నిర్దిష్ట ఆరోపణలతో ఈ నోటీస్ అందజేసినట్టు కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్‌తెలిపారు. అయితే ఆ ఆరోపణలు ఏమిటో ఆయన వివరించ లేదు. గతంలో కూడా ఒకపర్యాయం ఇండియా కూటమి నేతలు అంతా సంతకాలుచేసి జ్ఞానేష్‌కుమార్‌ను తొలగించాలని నోటీసులు ఇచ్చారు. తర్వాత మళ్లీ తాజాగా మరోసారి 73 మంది ఎంపిలు సంతకాలుచేసి రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌లకు అందచేసినట్లు సమాచారం.

# అత్యాధునిక యుద్ధ విమానం తయారీలో పాకిస్థాన్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25:** పాకిస్థాన్ తన రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి అతలాకుతలం అవుతున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ లో ప్రస్తుతం లాక్ డౌన్ పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా కూడా పాకిస్థాన్ తన ఎఫ్17 పిఎక్స్ యుద్ధ విమానం తయారీలో మాత్రం వేగం పెంచుతూనే ఉంది. 2028 నాటికి పాకిస్థాన్ ఈ యుద్ధ విమానాన్ని సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు భారత్ తేజస్ యుద్ధ విమానాల తయారీలో జాప్యం జరుగు తోంది. ఓ వైపు భారత్ ఏటా తన రక్షణ వ్యవ స్థను మరింతగా బలోపేతం చేసుకుంటూ వెళ్తోంది. ఆ మేరకు రక్షణ రంగ వ్యయం గత పదేళ్లలో భారీగా పెరిగింది. ఈ క్రమంలో భారత్ నుంచి ప్రమాదం పొంచి ఉన్నదన్న భావనతో పాకిస్థాన్ సైతం అప్పు చేసి మరీ తన ఆయుధ సామాగ్రిని పెంచుకుంటోంది. ఈ మేరకు పాకిస్థాన్ అభివృద్ధి చేస్తున్న ఎఫ్16పిఎఫ్ఎక్స్ యుద్ధ విమానం 2028 నాటికి సిద్ధం కానుంది. ఇది 4.5 జనరేషన్ యుద్ధ విమానం అత్యాధునిక ఏసా రాడార్, ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ వ్యవస్థలు, ఇన్ ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ వ్యవస్థలను ఈ యుద్ధ విమానం కలిగి ఉంది. అలాగే చైనాకు చెందిన పిఎల్15 క్షిపణులను సైతం ఈ ఫైటర్ జెట్స్ కు అమర్చనున్నారు. ఇది ఏరియల్ ఫైట్ లో పాకిస్థాన్‌కు పై చేయిని ఇవ్వగలదని భావిస్తు న్నారు. మరోవైపు భారత్ కు చెందిన తేజస్ యుద్ధ విమానంతయారీలో జాప్యం జరుగు తూనే ఉంది. అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఎఫ్404 ఇంజిన్ల సరఫరాలో జరుగుతున్న ఆలస్యం కారణంగా భారత్ తేజస్ ప్రోగ్రాంలో ఆలస్యం జరుగుతోంది. భారత్ దాదాపు 180 తేజస్ లీ1తి యుద్ధ విమానాలను ఆర్డర్ ఇచ్చింది. అయితే వీటి ఉత్పత్తిలో మాత్రం జాప్యం జరుగుతోంది. మరోవైపు తేజస్ ప్రాజెక్ట్ లో భారత్ స్వదేశీ సాంకేతికతను ఉపయోగిస్తోంది. ఇదే సమయంలో పాకిస్థాన్ చైనా టెక్నాలజీని వినియో గించుకుని వేగంగా కొత్త వెర్షన్లను అందుబాటు లోకి తెస్తోంది. 2028 నాటికి పాకి స్థాన్ ఎఫ్-17 యుద్ధ విమానం రెడీ అయిపోయి అలాగే భారత్ తేజస్ ఫైటర్ జెట్స్ లో ఆలస్యం అయితే ఇండో పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మ కంగా ఆందోళనలు పెరిగే ప్రమాదం ఉంది.



## మణిపూర్‌లో మళ్లీ పెరిగిన ఉద్రిక్తతలు

**ఇంపాల్, ఏప్రిల్ 25:** మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సీఎం నివాసం వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు నిరసకారులు ప్రయ త్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులతో ఘర్షణ జరగడంతో బాష్పవాయు ప్రయోగించారు. ఈనెల 7న బిష్ణుపూర్ జిల్లాలో ఒక వ్యక్తి ఇం టిపై మోర్టార్ దాడి జరిగినట్లు అనుమాని స్తున్నారు. ఈ దాడిలో ఇద్దరు చిన్న పిల్లలు మరణించగా, వారి తల్లి తీవ్రంగా గాయపడింది. దీంతో మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తతలు తలె త్తాయి. శనివారం ఇంఫాల్‌లో మణిపూర్ సమగ్రతా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆరు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడానికి సీఎం యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ నివాసం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేప థ్యంలో నిరసనకారులను చెదరగొట్టడానికి భద్ర తా దళాలు బాష్పవాయువును ప్రయోగిం చారు. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించారు.

# బుజ్జగించాలనుకునేలోగా పార్టీ మారిన ఎంపీలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** అసమ్మతి ఎంపీలను బుజ్జగించేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సిద్ధమవుతుండగానే, ఆయ నకు ఊహించని రీతిలో భారీ షాక్ తగిలింది. పార్టీపై గుర్రుగా ఉన్న ఎంపీలతో సమావేశమై, వారిని శాంతింపజేయాలని ఆయన వేసిన ప్రణాళిక కార్యరూపం దాల్చక ముందే, ఏడుగురు కీలక రాజ్యసభ సభ్యులు పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీర్థం పుచ్చుకున్నారు. ఈ నాటకీయ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం పార్టీలో అసమ్మతి పెరుగుతోందని గ్రహించిన కేజ్రీవాల్ తన నివాసంలో కీలక ఎంపీలతో సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వారిని బుజ్జగించి, అవసరమైతే ప్రస్తుతానికి రాజీనామా చేయాలని, తదుపరి టర్మ్‌లో మళ్లీ అవకాశమిస్తానని హామీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. కేజ్రీవాల్ వ్యూహాన్ని పసిగట్టిన అసమ్మతి వర్గం ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. గురువారమే పార్టీని వీడాలని రహస్యంగా నిర్ణయించుకుని, శుక్రవారం ఉదయమే బీజేపీ అగ్రనేతలతో మంతనాలు జరిపి, కేజ్రీవాల్ సమావేశానికి కొన్ని గంటల ముందే తమ రాజీనామా నిర్ణయాన్ని బహిరంగపరిచారు. ఈ పరిణామంతో ఆప్ నాయకత్వం పూర్తిగా దిగ్భ్రాంతికి గురైంది. బీజేపీలో చేరిన అనంతరం రాఘవ్ చద్దా మీడియాతో మాట్లాడుతూ ఆప్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకప్పుడు మేమంతా రక్తమాంసాలు ధారపోసి నిర్మించుకున్న పార్టీ ఇది. కానీ, నేడు ఆప్ తన మూల సిద్ధాంతాలను, విలువలను పూర్తిగా విస్మరించింది. అందుకే మేం ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడకుండా ఉండేందుకే రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం మూడింట రెండొంతుల మంది సభ్యులుగా (10 మందిలో 7) తాము విలీన నిర్ణయం తీసుకున్నామని, దీనికి సంబంధించిన పత్రాలను రాజ్యసభ ఛైర్మన్‌కు అందజేశామని చద్దా స్పష్టం చేశారు. రాఘవ్ చద్దా, హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్, సందీప్ పాఠక్ వంటి ప్రముఖులు పార్టీ వీడిన వారిలో ఉన్నారు. ఈ అనూహ్య పరిణామంపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది బీజేపీ కుట్రపూరితంగా అమలు చేసిన "ఆపరేషన్ లోటస్" అని ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు. "పంజాబ్‌లో మా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేకే బీజేపీ ఈ నీచ రాజకీయాలకు పాల్పడుతోంది. మా ఎమ్మెల్యేలను, ఎంపీలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది," అని ఆయన మండిపడ్డారు. మొత్తం 10 మంది రాజ్యసభ సభ్యుల్లో ఏకంగా ఏడుగురు పార్టీని వీడటంతో, 14 ఏళ్ల ఆప్ చరిత్రలోనే ఇది అతిపెద్ద సంక్షోభంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## అనవసరంగా వివాదంలోకి లాగారు: మాజీ ఆర్మీచీఫ్ నరవణే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** పార్లమెంట్ వేదికగా తన పుస్తకంపై తీవ్ర చర్చ జరగడంపై భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె అస హనం వ్యక్తంచేసారు. నరవణె రాసినఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకంపై ఇటీవల తీవ్ర చర్చ జరి గింది. తన పుస్తకం ఇంకా పబ్లిష్ కాకపోయినా అనవసరంగా తనను వివాదంలోకి లాగారని ఓ ఇంటర్వ్యూలో ఆయన వ్యాఖ్యానించారు. పరోక్షంగా రాహుల్ గాంధీ పై ఆయన విమర్శలు చేశారు. నరవణె రాసిన మరో పుస్తకం ద క్యూరియస్ అండ్ ద క్లాసిఫైడ్ అన్‌ఎర్త్ మిలిటరీ మైత్స్ అండ్ మిస్టరీస్ ఇటీవల విడుదలైంది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీని పూర్తిగా పరిశీలించేవరకు ప్రచురణను నిలిపివేయమని రక్షణ మంత్రిత్వశాఖ కోరింది. ఆ విషయం అక్కడితో ముగిసింది.

# కేదార్‌నాథ్‌కు 90వేల మంది భక్తుల రాక



**డెహ్రాడూన్, ఏప్రిల్ 25:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్న తర్వాత భక్తుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఈ యాత్రా సీజన్‌లో ఆలయం తెరిచిన మొదటి మూడు రోజుల్లోనే 90వేల మందికి పైగా యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారని జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ నెల 22న బుధవారం హిమాలయాల్లోని ఈ ఆలయ తలుపులు భక్తుల కోసం తెరుచుకున్న విషయం తెలిసిందే. కేదార్‌పురిలోని యాత్రా ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం రుద్రప్రయాగ్ ఎస్పీ నిహారికా తోమర్ ఈ వివరాలను వెల్లడించారు. ప్రారంభ రోజుల్లో భక్తుల్లో భారీ ఉత్సాహం కనిపించింది. ఇప్పటివరకు 90 వేల మందికి పైగా యాత్రికులు దర్శనం పూర్తి చేసుకున్నారని ఆమె తెలిపారు. అధికారిక గణాంకాల ప్రకారం తొలి రోజైన 22వ తేదీ అత్యధికంగా 38వేల మందిభక్తులు స్వామిని దర్శించుకున్నారు. రెండో రోజు 25వేల మందికి పైగా, మూడో రోజైన శుక్రవారం మరో 30వేల మందికి పైగా యాత్రికులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. భక్తుల భారీ తాకిడి నేపథ్యంలో ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు. జనసందోహాన్ని నియంత్రించేందుకు స్థానిక పోలీసులతో పాటు కేంద్ర పారామిలిటరీ బలగాలను కూడా మోహరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఫైర్ సర్వీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను కూడా సిద్ధంగా ఉంచారు. అంతకుముందు జిల్లా మేజిస్ట్రేట్ విశాల్ మిశ్రా, ఎస్పీ నిహారికా తోమర్‌తో కలిసి ఆలయ ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తీసుకుంటున్న చర్యలను వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యాత్రికులకు వారు కీలక సూచనలు చేశారు. ప్రయాణానికి సంబంధించిన కచ్చితమైన సమాచారం కోసం కేవలం పోలీసులు, జిల్లా యంత్రాంగం తాలూకు అధికారిక సోషల్ మీడియా ఖాతాలను మాత్రమే అనుసరించాలని వారు విజ్ఞప్తి చేశారు. తప్పుడు సమాచారాన్ని నమ్మి ఇబ్బందులు పడొద్దని సూచించారు.

# మంటల్లో పశ్చిమాసియా

## అమెరికాతో ప్రత్యక్ష చర్చల్లేవు: ఇరాన్



**టెహ్రాన్, ఏప్రిల్ 25:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా అమెరికా-ఇరాన్ మధ్య పాకిస్థాన్ వేదికగా మలివిడత చర్చలు నేడు జరగను న్నాయి. ఇందుకోసం ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ నేతృత్వంలోని బృందం ఇస్లా మాబాద్ చేరుకుంది. అయితే, తొలిదశ చర్చల మాదిరిగా ఈసారి రెండు దేశాల ప్రతినిధుల మధ్య నేరుగా చర్చలు జగరబోవట. ఈ విష యాన్ని టెహ్రాన్ తాజాగా వెల్లడించింది. 'ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య సందేశాలను పాక్ అధికారులు బదలీ చేస్తారు. అరాగ్చీ బృం దం పాక్ ఉన్నతాధికారులతోనే సమావేశమవు తుంది. అగ్రరాజ్యానికి మేం చెప్పాలనుకున్న విష యాలను వీరికే వివరిస్తాం' అని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. అరాగ్చీతో అమెరికా ప్రతినిధులు నేరుగా చర్చలు జరుపుతారని అంతకుముందు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ క్రమం లోనే టెహ్రాన్ తాజాగా దీనిపై స్పష్టతనిచ్చింది. ఈ చర్చల్లో అమెరికా తరఫున ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్కాఫ్, జేర్డ్ కుష్నర్ పాల్గొననున్నారు. వీరి చర్చల్లో పురోగతి కనిపిస్తే.. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కూడా పాక్‌కు వచ్చి సంప్రదింపుల్లో భాగ మవుతారని శ్వేతసౌధం తెలిపింది. మరోవైపు, మలివిడత చర్చలకు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ దూరంగా ఉండటం గమనార్హం. అంతర్గత విభేదాల కారణంగా చర్చల బృందం నుంచి ఆయన వైదొలిగినట్లు తెలుస్తోంది. కాగా తాజా పరిణామాలపై ట్రంప్ స్పందించారు. ఈసారి చర్చల్లో అమెరికా డిమాండ్లకు అనుగుణంగా ఇరాన్ ప్రతిపాదనలు చేయనుందని, వాటిని తాము పరిశీలిస్తామని తెలిపారు. అమెరికా షరతులకు అంగీకరిస్తేనే ఏ ఒప్పందమైనా జరుగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. టెహ్రాన్ తమ వద్ద నిల్వ ఉంచిన శుద్ధి చేసిన యురేనియాన్ని వదులుకోవాలని, హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను పునరుద్ధరించాలని ట్రంప్ మరోసారి డిమాండ్ చేశారు.

## సహకరించని వారికి శిక్ష తప్పదు: ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** పశ్చిమాసియాలో గతంలో అమెరికా చేసిన యుద్ధాలకు సహకరించిన నాటో దేశాలు.. ఇరాన్ యుద్ధంలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కొన్ని సభ్య దేశాలైతే అమెరికా దాడిని బహిరంగంగానే తప్పుబడుతున్నాయి. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను తీవ్ర అసహనానికి గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో తమకు మద్దతివ్వని నాటో దేశాలపై చర్యలు ఉపక్రమించేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా తమకు అనుకూల, వ్యతిరేక దేశాలతో రెండు జాబితాలను తయారుచేసింది.

**ఏవి అనుకూలం:** ఐరోపాలో అగ్రరాజ్యానికి అత్యంత విధేయంగా వ్యవహరిస్తున్న దేశాల్లో పోలండ్ ఒకటి. దాదాపు 10 వేల మంది అమెరికా సైనికులకు ఆ దేశం ఆశ్రయమిస్తోంది. వీరికయ్యే ఖర్చులో సింహభాగం కూడా భరిస్తోంది. అంతే కాదు, పశ్చిమాసియాలో అమెరికా నిర్వహిస్తున్న సైనిక ఆపరేషన్లకు అవసరమైన లాజిస్టిక్ మద్దతునూ అందిస్తోంది. రుమేనియా కూడా అమెరికాకు పూర్తిగా సహకరిస్తోంది. తమ వైమానిక స్థావరాల్లో అగ్రరాజ్య విమానాలకు దిగేందుకు అనుమతులిచ్చింది. బాల్టిక్ దేశాలైన ఎస్తోనియా, లాత్వియా, లిథువేనియాలు కూడా అగ్రరాజ్యానికి సంపూర్ణ మద్దతు తెలిపాయి.

**వ్యతిరేక దేశాలేంటంటే..** నాటోలో కొన్ని దేశాలు మాత్రం ఇరాన్‌పై యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్పెయిన్ అయితే బహిరంగంగానే వాషింగ్టన్ వైఖరిని తప్పుబట్టింది. తమ సైనిక స్థావరాలను వినియోగించుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతివ్వబోమని స్పష్టం చేసింది. యుద్ధం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని ఆ దేశ అధ్యక్షుడు పెడ్రో శాంచెజ్ స్వయంగా ప్రకటించారు. మిత్రదేశమైనా.. చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే సహకరించబోమంటూ కుండబద్దలు కొట్టారు. స్పెయిన్ అంత కఠినంగా కాకాపోయినా, బ్రిటన్ కూడా యుద్ధానికి వ్యతిరేకంగానే తన గళాన్ని వినిపిస్తోంది. పోరు ఆరంభంలో తమ సైనిక స్థావరాల నుంచి ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేయడానికి అంగీకరించలేదు. తర్వాత రక్షణాత్మక చర్యల కోసం వాడుకోవడానికి అనుమతించినా.. హార్ముజ్ జలసంధి తెరవడానికి సహకరించాలన్న ట్రంప్ పిలుపునకు మద్దతివ్వలేదు. దీంతో బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌కు ధైర్యం లేదంటూ ట్రంప్ విమర్శలు చేశారు. అంతటితో ఆగలేదు. బ్రిటన్ విమాన వాహక నౌకలను బొమ్మలతో పోలుస్తూ అవహేళన చేశారు.

## ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపే వరకు హార్ముజ్ దిగ్బంధమే



**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** హార్ముజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా కట్టుదిట్టమైన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఈ విషయంపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ మాట్లాడుతూజలసంధిపై నియంత్రణను మరింత కాలం పొడిగిస్తామన్నారు. హార్ముజ్ చుట్టూ అమెరికా నేవీ దిగ్బంధనాన్ని ఉక్కు కవచంతో పోల్చారు. ఇది శాశ్వత దిగ్బంధనంగా మారే అవకాశమూ ఉందని హెచ్చరించారు. టెహ్రాన్ తన అణ్వాయుధాల తయారీని విడనాడే వరకు ఆ దేశంపై ఒత్తిడి తెస్తూనే ఉంటామన్నారు. అంతర్జాతీయ స్థిరత్వానికి ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును తొలగించడానికే తాము ఈ సాహసోపేతమైన, ప్రమాదకరమైన మిషన్‌ను చేపట్టామన్నారు. తమ అనుమతి లేకుండా హార్ముజ్ లోకి ఏ రవాణా నౌక రాదని, బయటకు వెళ్లదని పీట్ హెగ్సెత్ అన్నారు. జలసంధిలోని నౌకలపై దాడులు చేస్తూ.. టెహ్రాన్ సముద్రపు దొంగల ముఠాలా ప్రవర్తిస్తోందన్నారు. తన చర్యలతో సముద్ర భద్రతను అస్థిరపరుస్తోందని ఆరోపించారు. తమ దిగ్బంధనం గల్ఫ్ దాటి విస్తరిస్తోందన్నారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని కాపాడడానికి తాము ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటామన్నారు. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్ పరోక్ష చర్చలకు ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో హెగ్సెత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు హార్ముజ్ దిగ్బంధనం ప్రారంభమైనప్పటినుంచి 34 నౌకలను వెనక్కి పంపినట్లు అమెరికా జాయింట్ చీఫ్స్ ఛైర్మన్ డాన్ కెయిన్ వెల్లడించారు.



## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికే ప్రజాదర్బార్

### 27 నుంచి జిల్లాలలో రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై సమీక్ష

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు గాను ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలకుప్రజలు తిరిగే రోజులు ఇక వద్దని, ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చి, ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికే ప్రజాదర్బార్ అని ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన చెప్పారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శనివారం రాయగూడెంలోని ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించారు. అజయ్ తండా, భైరవునిపల్లి, రాజారాంపేట, రాయగూడెం, చెరువుమాదారం, మంగాపురంతండా, బుద్ధారం, కొంగర, కట్టుకాచారం, అప్పలనరసింహాపురం గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని ఆయన చెప్పారు. ఇది కేవలం ఒకరోజు కార్యక్రమం కాదని, నిరంతరం జరిగే ప్రక్రియ, మీ కష్టాలను వినేచిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. కాబట్టి ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నామని ఆయన చెప్పారు. తక్షణం పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయిస్తామని ఆయన చెప్పారు. ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో అన్ని ఉమ్మడి జిల్లాల్లో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ప్రజా ప్రతినిధులతో మంత్రి పొంగులేటి క్షేత్రస్థాయి సమీక్షలు

### 27న ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తి గా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారుఅంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదోడికి సొంతింటి కల నెరవేరుస్తాం: మంత్రి వివేక్

**నర్సాపూర్ ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ వెల్దుర్తి రోడ్ లో ఉన్న సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగామెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో పటిష్టంగా నిర్వహించానున్నారు.

## ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల బదలీలు షురూ

### తాజాగా ఎంపిడిఒల ట్రాన్స్‌ఫర్లు

### ఆర్థిక శాఖ జిఒ మేరకు ప్రతిపాదనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఇప్పటికే తెలంగాణలోని ప్రభుత్వ శాఖల్లో మూడేళ్లకు పైబడిన ఉద్యోగులను బదిలీ చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు స్వీకరించే కార్యక్రమం ప్రారంభమైంది. తాజాగా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీవో) బదిలీలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఇచ్చిన జీవో మేరకు ఎంపీడీవో బదిలీల ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా ఎంపీడీవోల బదిలీలు, పోస్టింగ్ కోసం ప్రతిపాదనలు పంపించాలని సూచించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు (సీఈవో), తమ పరిధిలో పనిచేస్తున్న ఎంపీడీవోల పూర్తి వివరాలను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అవసరమైన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీల రూపంలో మే 1 లోపు ఈసెక్షన్ మెయిల్ ఐడీకి పంపాలని ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం మే మొదటి వారం తర్వాత బదిలీల తుది జాబితాను వెల్లడించే అవకాశం ఉన్నది. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియను వేగవంతం చేసింది. బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన మరో జీవో మేరకు, గ్రేడ్ వన్, టు, త్రి పంచాయతీ కార్యదర్శుల బదిలీలు, పోస్టింగ్ కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్ని జిల్లాల పంచాయతీ అధికారులు, తమ పరిధి లో పనిచేస్తున్న అర్హులైన పంచాయతీ కార్యదర్శుల పూర్తి వివరాలను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# ఆర్థిక సంక్షోభంలో విద్యుత్ సంస్థలు

### రూ.59,230 కోట్ల అప్పులు

### దివాలాస్థితిలో పంపిణీ సంస్థలు

### దేశంలోనే రుణాల్లో ఆరో స్థానం

### యేటేటా పెరుగుతున్న నష్టాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా అప్పుల్లో కూరుకుపోయి ఉత్తర, దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థలు దివాలా దిశలో పయనిస్తున్నాయి. అలాగే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో, ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ట్రాన్స్కో ల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉన్నది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో, రాష్ట్రం ఎదుర్కొంటున్న విస్తృత ఆర్థిక సవాళ్ల ప్రభావంతో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు అధిక రుణభారాన్ని మోస్తున్నాయి. రాష్ట్రం మొత్తం రూ.82,151 కోట్లకు పైగా రుణాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర డిస్కామ్‌ల రుణాలు, ఫైనాన్స్ కు సంబంధించి కీలక అంశాలు రుణాల స్థితిని చూస్తే తరచుగా డిస్కామ్ రుణాలకు మద్దతు ఇచ్చే తెలంగాణ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన రూ.71,400 కోట్ల ప్రారంభ పరిమితిని అధిగమించి, మొత్తం రాష్ట్ర రుణాలు రూ.80,000 కోట్లకు పైగా చేరాయి. దీంతో ప్రభుత్వం విద్యుత్ రంగ సంస్కరణలకు సిద్ధమైంది. అదనపు రుణ వెసులుబాటును (జీఎస్‌డిపిలో 0.50 శాతం మేర కల్పించేందుకు, నష్టాలను స్వీకరించడం, నియంత్రణ సమ్మతిని బలోపేతం చేయడంతో సహా డిస్కామ్‌ల ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలను అమలు చేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ డిస్కంలు రూ.59,230 కోట్ల అప్పుల్లో ఉన్నట్టు స్వయంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో వెల్లడించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరక ముందు డిస్కంల అప్పులు రూ.35,239 కోట్లు మాత్రమే ఉండేవి. 2023-24లో ఈ అప్పు రూ.46,127 కోట్లకు చేరింది. 2024-25లో రూ.59,230 కోట్లకు పెరిగింది. దేశంలో అధిక అప్పులున్న డిస్కంల్లో తెలంగాణ ఆరో స్థానంలో ఉన్నది. అత్యధిక అప్పులున్న రాష్ట్రాల్లో తమిళనాడు టాప్‌లో ఉండగా, ఆ తర్వాత రాజస్థాన్, మహారాష్ట్ర, ఏపీ, యూపీ వంటి రాష్ట్రాలున్నాయి. వీటి తర్వాత తెలంగాణ ఆరో స్థానంలో ఉన్నది. కాగా రాష్ట్రంలో విద్యుత్తు సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తామని ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన శ్వేతపత్రంలో పేర్కొన్నది. కానీ, గత రెండేండ్లలో అప్పుల భారం మరింత పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో అప్పులు అమాంతం పెరిగిపోయాయి. 2024-25లో రూ.59,230 కోట్లగా ఉన్న అప్పు రూ.2025 మార్చి 31 నాటికి రూ.59,671కోట్లు, 2025 జూలై 31 నాటికి రూ.62,897 కోట్లకు చేరింది. అంటే ఈ రెండేండ్లల్లోనే డిస్కంల అప్పులు రూ. 27,658 కోట్లు పెరిగాయి. ఇదిలా ఉంటే ప్రభుత్వ శాఖలకు చెందిన బకాయిలు రూ.48 వేల కోట్లు కూడా డిస్కంల పాలిట గుదిబండలా మారాయి. అప్పులతోపాటు రావాల్సిన బకాయిలు కూడా పెరుగుతుండటంతో డిస్కంలు సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి చేరుకుంటున్నాయి. విద్యుత్తు సబ్సిడీ తప్ప ప్రభుత్వం ఇతరత్రా నిధులను సమకూర్చడంలేదు. దీంతో డిస్కంలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి.

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

- సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగు
- ప్రధాని మోడీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్
- నారీ శక్తి బిల్లుతో మహిళలకు మేలు: ఎపి సిఎం
- ముఖ్యమంత్రికి ఎకనమిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025' పురస్కారం అవార్డును అందజేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



శనివారం ముంబైలో ఎకనమిక్ టైమ్స్ అవార్డును ఎపి సిఎం చంద్రబాబుకు ప్రదానం చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**విజయవాడ,ఏప్రిల్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. శనివారం సాయంత్రం తరువాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకున్నారు.అవార్డు స్వీకరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు.

# ఎన్నికలప్పుడే మోడీజీ మమతపై విమర్శలు చేస్తారు

### నాపై 36 కేసులున్నాయ్ మరి మమతపై నమోదు చేసారా?

### బెంగాల్ ఎన్నికల ర్యాలీల్లో రాహుల్‌గాంధీ ధ్వజం



**కోల్‌కతా, ఏప్రిల్ 25:** ప్రధానిమోడీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం తనపై ఎన్నికేసులు నమోదుచేసినా అవి నిరూపితం కాలేదని, అయితే మమతా బెనర్జీపై ఎలాంటి కేసులు ఉండవని, ఆమె నేరుగా బిజెపిని కానీ, ప్రధానిమోడీని కాని విమర్శించరని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ సెటైర్లువేసారు. ఈడీ అధికారులు తనను 55 గంటలపాటు ఐదురోజులు విచారించారని, పోతే మమతా బెనర్జీని ఎన్ని గంటలు విచారించారని ఆయన ప్రశ్నించారు. లోక్‌సభలో విపక్ష నేత కూడా అయిన రాహుల్ ఎన్నికల ప్రచారంలో మమతా బెనర్జీ, బిజెపిలే లక్ష్యంగా విమర్శలు సంధించారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిపై ఎలాంటి ఈడీ, సిబిఐ దర్యాప్తులు ఉండవని ఆయన బిజెపిని ఎద్దేవాచేసారు. ఆమెనేరుగా బిజెపితో పోరాటంచేయరని అందుకే ఆమెపై ఎలాంటి కేసులుండవని హుగ్లీజిల్లాలోని సేరంపూర్ ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ విమర్శలుచేసారు. ప్రస్తుతం తాను బెయిల్‌పై ఉన్నానని, నా ఇంటిని కూడా లాగేసుకున్నారని, నా లోక్‌సభ నియోజకవర్గ సభ్యతవం కూడా లాగేసుకున్నారని, మొత్తం 36 కేసులు తనపై నమోదుచేసారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్; గుజరాత్, బీహార్ రాష్ట్రాలకు ప్రతి పక్షంరోజులకు ఒకసారి వెళ్లి తనపై నమోదయిన కేసులకు హాజరయినట్లు తెలిపారు. అదే మమతా బెనర్జీపై నరేంద్రమోడీ ఎన్నికేసులు బనాయించారని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే బిజెపికి ధీటుగా పోరాటంచేస్తుందని రాష్ట్ర ప్రజలు గుర్తించాలని ఆయన సూచించారు. మోడీ తనపై ఆరోపణల దాడులుచేసారని, పార్టీ అధ్యక్షుడ ఖర్గేపైనా 24గంటలు మాపైనే విమర్శలు ప్రస్తావిస్తారన్నారు. టిఎంసి అధినేత్రిని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే విమర్శలుచేస్తారన్నారు. బెంగాల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మోడీజీ మమతాకు వ్యతిరేకంగా ఒక్క మాటకూడా మాట్లాడరని స్పష్టంచేసారు. కాంగ్రెస్ మాత్రమే బిజెపిని ఓడించగలదని మోడీకి కూడా తెలుసునని బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు వారి సిద్ధాంతాలను ఎదుర్కొనేది కాంగ్రెస్ మాత్రమేనని టిఎంసి కానేకాదని అన్నారు. పరిశ్రమలకు విఘాతం కలిగిస్తూ బెంగాల్‌లో యువతకు ఉపాధిలేకుండాచేసారని మమతా బెనర్జీని దుయ్యబట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో శివకుమార్‌కు సిట్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్25:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. సాక్ష్యాధారాల సేకరణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తాజాగా మరో కీలక వ్యక్తికి నోటీసులు జారీ చేసింది. టిటిడి మాజీ సభ్యులైన కె.శివకుమార్‌ను సిట్ విచారణ చేయనుంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక సమాచారం సేకరించేందుకు శివకుమార్‌కు అధికారులు నోటీసులు పంపారు. మే 28వ తేదీన విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ విచారణ జరగనుందని సిట్ అధికారులు తెలిపారు. కేసీఆర్ హయాంలో రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీల ఫోన్లను ట్యాపింగ్ చేశారనే ఆరోపణలపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ కాగా, తాజాగా సాక్షుల విచారణలో భాగంగా శివకుమార్‌ను పిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్యాపింగ్ బాధితుల్లో శివకుమార్ పేరు ఉందా..? లేదా..? దీనికి సంబంధించిన ఇతర వివరాలు ఏమైనా ఆయనకు తెలుసా..? అనే కోణంలో అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వేదికగా చేసుకుని జరుగుతున్న ఈ విచారణ, ఈ కేసును మరింత సమగ్ర సమాచారాన్ని ఛేదించే దిశగా ఈ విచారణ సాగనున్నట్లు తెలుస్తోంది. మే 28వ తేదీన శివకుమార్ ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో ఎవరి పాత్రను బయటపెడుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




### దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో

## ఐదుగురు పోలింగ్ అధికారులు సస్పెన్షన్

### వీరిలో ఒక ఐపిఎస్ అధికారి కూడా..

**కోల్‌కతా, ఏప్రిల్ 25:** కేంద్ర ఎన్నికలసంఘం బెంగాల్‌కు చెందిన ఐదుగురు పోలింగ్ అధికారులను సస్పెండ్‌చేసింది. వారిలో ఒక ఐపిఎస్ అధికారి కూడా ఉన్నారు. దక్షిణ 24 పరగణాలజిల్లాల్లో నైతిక ప్రవర్తన సక్రమంగా లేదని, నిష్పాక్షికతను పాటించలేదని ఎన్నికల విధుల్లో పక్షపాతంగా వ్యవహరించారన్న అభియోగాలపై వారిని సస్పెండ్‌చేసారు. రెండో విడత ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈసస్పెన్షన్లు టిఎంసిని కలవరపెడుతున్నాయి. రాష్ట్రంలో తొలిసారి ఐపిఎస్ అధికారిని సస్పెండ్‌చేసారు. అదనపు ఎస్‌పి డైమండ్ హార్బర్ సాజల్ మోండల్; ఎస్‌డిపిఒ మౌసమ్ చక్రవర్తి, ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాగ్, ఐసి ఫాల్టా పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్‌ఛార్జిగా కూడా ఉన్నారు. ఉస్థి పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జిసుభేఛ్ఛా బాగ్‌లు సస్పెన్షన్‌కు లోనయ్యారు.

డైమండ్ హార్బర్ ఎస్‌పి ఇషన్నాని పాల్ ఎన్నికల సమయంలో తన తోటి అధికారులు, సిబ్బందిపట్ల క్రమశిక్షణ పాటించేవిధంగా పర్యవేక్షించడంలో విఫలం అయ్యారని సస్పెండ్‌చేసారు. పశ్చిమబెంగాల్‌ప్రధాన కార్యదర్శి డి.నారియల్ ఇసిఐ కార్యదర్శి సుజీత్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ అన్ని ఫిర్యాదులపై విచారణజరిపిన తర్వాత కమిషన్ ఈ అధికారులను సస్పెండ్‌చేయాలని సిఫారసుచేసినట్లు వెల్లడించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలుచేసి సిఇసికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజకవర్గం టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పరిధిలో ఉంది. దీనితో ఎన్నికల సంఘం కూడీ తీవ్రంగానే పరిగణించింది. అలాగే సందీప్ గారాయ్ అనే అధికారిని కూడా సస్పెండ్‌చేయాలనికేంద్ర హోంశాఖకు పంపించింది. అలాగే పోలింగ్‌రోజు కూడా సందీప్ సర్కార్ అనే అధికారిని సస్పెండ్‌చేసారు. ఎన్నికలసంఘం బిజెపి హైకమాండ్ చెప్పినట్లు నడుచుకుంటున్నదని, వారిచేతుల్లో పావులా మారిందని టిఎంసి అధినేత్రి ఆరోపించారు. మమతా బెనర్జీ కూడా ఈసీఐకి అనేక లేఖలు రాసారు. ఆకస్మిక బదలీలపై ఆమె తీవ్రనిరసన వ్యక్తంచేసారు.

# త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్

### విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తాం

### సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ సమావేశంలో ప్రకటించిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** మహిళా సంఘ సభ్యుల్లో ఎవరూ నిరక్షరాస్యులుగా మిగలకుండా చర్యలు తీసుకుంటు న్నామని, అక్షరజ్ఞానంతోపాటు వారి విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. మహిళా సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్స్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బి.ఆర్.కే భవన్‌లోని సెర్ప్ కార్యాలయంలో శనివారం పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్‌తో కలిసి.. సెర్ప్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం, నూతన సభ్యుల చేరిక, 'అమ్మకు అక్షం మాల' కార్యక్రమం, సెర్ప్ అమలు చేస్తున్న పథకాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. నిర్మల్ జిల్లా వంద శాతం లోన్ రిపేమెంట్ చేయగా..జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గంగవ్వను మంత్రి సీతక్క సన్మానించి చీరెతో సత్కరించారు. అన్ని జిల్లా సమాఖ్యలు గంగవ్వను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమీక్ష సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘ భవనాల నిర్మాణం యజ్ఞంలా కొనసాగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8,227 గ్రామ మహిళా సంఘ భవనాలకు అనుమతులు మంజూరు కాగా, 5,239 భవనాల కోసం స్థలాల ఎంపిక పూర్తయి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇప్పటికే కొన్ని భవనాలు పూర్తై ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

ఇప్పటికే ఆరు లక్షలకుపైగా మహిళలకు చదువు నేర్పించామని, త్వరలో మరో 6 లక్షల మందికి గ్రామస్థాయిలోనే విద్యాబోధన చేపడతామని చెప్పారు. మహిళా సంఘ సభ్యులలో ఎవరూ నిరక్షరాస్యులుగా మిగలకుండా చర్యలు తీసుకుంటున్నామని, వారి విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. త్వరలో మహిళా రిజర్వేషన్లు అమలు లోకి రానున్న నేపథ్యంలో మహిళలు రాజకీయ నాయకులుగా ఎదగాలని ప్రోత్సహించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొంటూ, ప్రతి మహిళా సంఘం ఆర్థిక క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. కేవలం రుణాలు పొందడం కాకుండా, ఆ రుణాలను లాభదాయక వ్యాపారాలుగా మార్చుకునే మార్గాలను మహిళలకు నేర్పించాలని అన్నారు.

# అగర్వాల్ శిక్షాసమితి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ఎన్‌బి సైన్సు కళాశాల, ఎస్‌డిఎస్ కళాశాల సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి బాగా చదువుకుని కళాశాలకు, ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకటర్‌రెడ్డి అన్నారు.పాతబస్తీ చార్‌కమాన్‌లోని అగర్వాల్ శిక్షా సమితి ఆధ్వర్యంలో నడుస్తునన్న ఎన్‌బి సైన్సు కళాశాల,ఎస్‌డిఎస్ కళాశాల సిల్వర్ జూబ్లీ కార్యక్రమం శనివారం సెడ్‌మల్ హాల్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుకున్న ఎన్‌బి సైన్సు కళాశాలకు మంత్రి హోదాలో రావటం ఎంతో సంతోషంగా ఉందని,ఉన్నత స్థాయిలో ఆలోచనలు కలిగించే విధంగా ఎన్‌బి సైన్సు కళాశాల నాకు తోడ్పడిందని తెలిపారు.ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును తీర్చిదిద్దిన విద్యా సంస్థ ఎన్‌బి సైన్సు కళాశాల అని,విద్యా ప్రావీణ్యం,మంచి క్రమశిక్షణకు అగర్వాల్ శిక్షా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యా సంస్థలు నిలువుటద్దంగా నిలిచాయని ఆయన తెలియజేశారు.అగర్వాల్ శిక్షా సమితి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సిల్వర్ జూబ్లీ భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలవాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. నేను చదివిన ఎన్‌బి సైన్సు కళాశాలకు 50 అత్యాధునిక సాంకేతికతతో కూడిన కంప్యూటర్లను అందజేస్తానని, కళాశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియజేశారు.కాగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని అగర్వాల్ శిక్షా సమితి ఘనంగా సన్మానించింది.

# వెండి జుమ్కీల చమక్కులు

భారతీయ ఆభరణాలలో వెండి జుమ్కీలు మహిళల అందాన్ని ప్రతిబింబించే శాశ్వత ఆభరణాలు. సంప్రదాయాన్ని ప్రేమించే వారికి, ఆధునిక శైలిని అనుసరించేవారికి ఒక అద్భుత ఎంపిక. పాశ్చాత్య దేశాల్లో భారతీయ జుమ్కాలపై ఆసక్తి ఇటీవలి కాలంలో ఎక్కువైంది. ముఖ్యంగా వెండి జుమ్కీలు (Silver Jhumkas) మహిళల అందాన్ని మరింత మెరుగు పరుస్తూ, సంప్రదాయం, ఆధునికతను సమన్వయం చేసే అద్భుతమైన ఆభరణాలు. ఇవి పాతకాలం నుండి ఇప్పటి వరకు ఫ్యాషన్‌లో ఎప్పటికీ వెలసిపోని ట్రెండ్‌గా కొనసాగుతున్నాయి.



వెండి ఒక పవిత్ర లోహం. ఆరోగ్యానికి కూడా మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. వెండి జుమ్కీలు ధరించడం వల్ల చర్మానికి ఎలాంటి హానీ కలగదు, అందువల్ల అన్ని వయస్సుల మహిళలు వీటిని సులభంగా ధరించవచ్చు. వీటి మెరుపు సున్నితంగా ఉండి, ఎక్కువ ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

వెండి జుమ్కీలు అనేక రకాల డిజైన్లలో లభిస్తాయి. సంప్రదాయ టెంపుల్ డిజైన్‌లు, ఆక్సిడైజ్డ్ స్టైల్, ట్రైబల్ మోటిఫ్‌లు, ముత్యాలతో అలంకరించిన జుమ్కీలు ఇలా ఎన్నో రూపాలలో ఇవి అందుబాటులో ఉంటాయి. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకతను కలిగి ఉండి, వివిధ సందర్భాలకు అనుకూలంగా ఉంటాయి.

### సాంప్రదాయం, ఆధునికతల మేలు కలయిక

పెళ్లిళ్లు, పండుగలు, పూజలు వంటి సంప్రదాయ వేడుకలలో వెండి జుమ్కీలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయి. అదే సమయంలో, ఇవి ఆధునిక దుస్తులతో కూడా అద్భుతంగా సరిపోతాయి. కుర్తీలు, చుడీదార్లు, శారీలు, లేదా వెస్ట్రన్ డ్రెస్సులు. ఏదైనా దుస్తులతో జత చేసినప్పటికీ ఇవి స్టైలిష్ లుక్‌ను అందిస్తాయి.

### తక్కువ ఖర్చు.. మన్నిక హెచ్చు

వెండి జుమ్కీలు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండటం, దీర్ఘకాలం మన్నే గుణం, ఎప్పటికీ ఫ్యాషన్‌లో ఉండటం.. వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఇవి రోజువారీ ఉపయోగానికి కూడా అనువైనవి. ప్రతి మహిళ ఆభరణాల సేకరణలో తప్పక ఉండాల్సిన ఒక ప్రత్యేకమైన అలంకారం .

### మెలోనీ సెల్ఫీతో 'జుమ్కా'



ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక సెల్ఫీ ఇప్పుడు భారత సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వెండి జుమ్కాలు (చాంద్ బాలీ తరహా) ధరించి ఆమె తీసుకున్న ఈ ఫొటో ఇంటర్నెట్లో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన భారతీయ నెటిజన్లు ఆనందంతో స్పందిస్తూ, బాలీవుడ్ సినిమా 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ'లోని 'వాట్ జుమ్కా' పాటను గుర్తుచేసుకుంటూ మీమ్స్, కామెంట్లతో హోరెత్తించారు. భారతీయుల దృష్టి మాత్రం ఆమె సందేశం కంటే ఎక్కువగా ఆమె ధరించిన జుమ్కాలపైనే నిలిచింది.



జార్జియా మెలోనీ జుమ్కాలు ధరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఆమె తన ఇన్స్టాగ్రామ్‌లో పవర్ సూట్పై జుమ్కాలు ధరించిన వీడియోలను పంచుకున్నారు. ఇది భారతీయ సంప్రదాయ ఆభరణాలపై ఆమెకున్న ఇష్టాన్ని తెలియజేస్తోంది.

గత నెలలో పారిస్ ఫ్యాషన్ వీక్‌లో ప్రముఖ బ్రాండ్ రాల్ఫ్ లారెన్, తమ కలెక్షన్‌లో భాగంగా జుమ్కా తరహా చెవిపోగులను ప్రదర్శించింది. అయితే, వెస్టర్న్ దుస్తులతో జుమ్కాలను ఎలా స్టైల్‌గ్గా ధరించవచ్చో మెలోనీ తన సెల్ఫీతో చూపించారు. ఆఫీస్ వేర్ లేదా వెస్టర్న్ దుస్తులతో సంప్రదాయ ఆభరణాలను జత చేయడం ఇప్పుడు ఒక ట్రెండ్‌గా మారింది. షార్ప్ సిల్హౌట్ దుస్తులతో ఇలాంటి జుమ్కాలు ధరిస్తే ప్రత్యేక ఆకర్షణ వస్తుంది. గోల్డ్ జుమ్కాలు లేత రంగులు, ఆలివ్ గ్రీన్ వంటి వాటిపై, సిల్వర్ జుమ్కాలు నలుపు, నీలం వంటి ముదురు రంగులపై చక్కగా నప్పుతాయి.

పెళ్లిళ్లకు వాడే బరువైన జుమ్కాలను ఆఫీసులకు వేసుకోకపోవడమే మంచిదని ఫ్యాషన్ నిపుణులు సూచిస్తున్నారు.

## ఖర్జూరాలతో ఆరోగ్యం

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పండ్లలో ఖర్జూరాలు ఒకటి. ఇవి ప్రధానంగా ఎడారి ప్రాంతాల్లో పెరుగుతాయి. తీపి రుచితో పాటు అధిక పోషక విలువలు కలిగి ఉంటాయి. ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో మనం తినే ఆహారం పోషక విలువలు తగ్గిపోయాయి. ఈ సందర్భంలో ఖర్జూరాలు ఒక మంచి సహజ ఆహారంగా పనిచేస్తాయి.

మన ఆరోగ్యానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాలు ఇందులో సమృద్ధిగా లభిస్తాయి. ఖర్జూరాలు సహజంగా లభించే అత్యంత పోషక, ఔషధ గుణాలు కలిగిన పండ్లు. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన మోతాదులో ఖర్జూరాలను మన రోజు వారీ ఆహారంలో చేర్చుకుంటే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇవి శరీరానికి శక్తిని ఇవ్వడమే కాకుండా, వివిధ శరీర క్రియలను సక్రమంగా నిర్వహించడానికి సహాయపడతాయి. ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. ఖర్జూరాల్లో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనత (అనీమియా) సమస్యను తగ్గించడంలో సహాయ పడుతుంది.



వీటిలో పొటాషియం ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. మాగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకలకు బలం ఇస్తాయి. ఖర్జూరాలు గర్భిణీలకు శక్తిని ఇస్తాయి. ప్రసవ సమయాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

ఖర్జూరాలు ఖర్జూర చెట్లపై పెరుగుతాయి. ఇవి చిన్నవిగా, పొడవుగా ఉండి తీపి రుచిని కలిగి ఉంటాయి. తాజా ఖర్జూరాలు (Fresh Dates), ఎండబెట్టిన ఖర్జూరాలు (Dry Dates) అనే రెండు రకాలుగా అందుబాటులో ఉంటాయి. సహజ చక్కెరలు ఉండటం వల్ల వెంటనే శక్తిని అందిస్తాయి. అలసట, బలహీనత ఉన్నప్పుడు ఉపయోగకరం. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణక్రియ సక్రమంగా ఉంటుంది.

ఖర్జూరాల్లో ముఖ్యమైన పోషకాలు: సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్), ఫైబర్ (ఆహార తంతువు), ఐరన్ (లోహం), పొటాషియం, మాగ్నీషియం విటమిన్ B కాంప్లెక్‌లు లభిస్తాయి. ఖర్జూరాలు ప్రధానంగా మధ్య ప్రాచ్య దేశాలలో విస్తృతంగా పండిస్తారు. ఉదాహరణకు: సౌదీ అరేబియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్; భారతదేశంలో రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాల్లో ఖర్జూరాలను పండిస్తున్నారు.

రమజాన్ సమయంలో ఖర్జూరాల వినియోగం మరింత పెరుగుతుంది.

## బామ్మగారూ.. జాగ్రత్తండోయ్!

వృద్ధాప్యంలో చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు. పట్టణంలో సీతమ్మ అనే వృద్ధ మహిళ (72). పిల్లలు అందరూ బయట పట్టణాల్లో ఉండేవారు, కాబట్టి ఆమె ఎక్కువ సమయం ఇంట్లో ఒంటరిగానే గడిపేది. సీతమ్మ చాలా జాగ్రత్తగా ఉండే వ్యక్తి. కానీ ఒకరోజు చిన్న తప్పిదం ఆమెకు పెద్ద పాఠం నేర్పింది.



ఒక ఉదయం, సీతమ్మ స్నానం చేయడానికి బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. నేల కొంచెం తడిగా ఉండడంతో ఆమె జారి పడిపోయింది. అదృష్టవశాత్తూ పెద్ద గాయం ఏమీ కాలేదు, కానీ ఆమెకు భయం వేసింది. "ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకూడదు" అని ఆమె నిర్ణయించుకుంది. ఆ రోజు నుంచే సీతమ్మ కొన్ని మార్పులు చేసుకుంది:

మొదటిగా.. ఆమె బాత్ రూమ్ స్లిప్ కాకుండా ఉండే మ్యాట్ వేసుకుంది. తడి నేలపై నడిచేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని గుర్తు చేసుకుంది. రెండవది.. గోడలకు పట్టుకోడానికి గ్రాబ్ బార్స్ (పట్టీలు) అమర్చించింది. వాటిని పట్టుకుని నడవడం వల్ల ఆమెకు ధైర్యం వచ్చింది. మూడవది.. బాత్ రూమ్‌లో మంచి వెలుతురు ఉండేలా చూసుకుంది. చీకటిలో అడుగు జారే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమెకు తెలుసు. నాలుగవది.. స్నానం చేసే సమయంలో తొందరపడకుండా, నెమ్మదిగా కదలాలని అలవాటు చేసుకుంది. ఐదవది.. ఎప్పుడైనా అవసరం అయితే సహాయం కోసం ఒక బెల్ లేదా ఫోన్ దగ్గర ఉంచుకుంది.

కొన్ని రోజుల తర్వాత ఆమె పొరుగింటి లక్ష్మమ్మతో మాట్లాడుతున్నప్పుడు. "మన వయసులో జాగ్రత్తలు చాలా ముఖ్యం. చిన్న జారిపడటం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది" అని చెప్పింది. ఆ మాటలు విన్న లక్ష్మమ్మ కూడా తన ఇంట్లో అలాంటి మార్పులు చేసుకుంది. ఒంటరిగా ఉన్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉండేది

ఆ తర్వాత సీతమ్మ బాత్ రూమ్‌కి వెళ్లేటప్పుడు ధైర్యంగా, జాగ్రత్తగా ఉండేది. తన అనుభవం వల్ల ఇతరులకు కూడా అవగాహన కలిగించగలిగిందనే సంతోషం ఆమెకు కలిగింది.

## వేసవి చిట్కాలు

సాధారణ సమయాల్లో కంటే ఎండా కాలంలో పిల్లలకు, పెద్దలకు ఇలా.. ఏ వయస్సు వారికైనా దాహం అధికమవుతుంది. వేసవి పిల్లల దాహార్తి తీరాలంటే..



- కాచి చల్లార్చిన నీటిని బాటిల్స్ లో పోసి చంటి పిల్లలకు తాగించండి.
- ఎండ అధికంగా వున్న సమయంలో కాస్త పంచదార, ఉప్పు కలిపిన నీళ్ల తాగించండి.
- కొన్ని ఖర్జూరం పండ్లను నీళ్లలో నానబెట్టి ఆ నీటిని తాగిస్తే దాహం తీరుతుంది.
- పిల్లలకు అప్పుడప్పుడు కొబ్బరినీళ్ళు, పండ్లరసాలు, నిమ్మరసం తాగించడం మంచిది.
- పండ్లు తినగలిగిన నెలల పిల్లలకు పండ్లు తినిపించండి. తద్వారా వేసవి దాహం తీరుతుంది.
- బార్లీ గింజలను బాగా ఉడకబెట్టి ఆ నీళ్లలో పాలు, పంచదార వేసుకొని రోజూ రెండు పూటలా తాగితే వేడి ఎక్కువగా వున్నవారికి మంచి ఫలితాలుంటాయి.
- వడదెబ్బకు గురవకుండా వుండేందుకు పచ్చిమామిడి తొక్కలు నీటిలో మరిగించి, చల్లార్చి వడగట్టి పంచదార కలిపితీసుకుంటే వడదెబ్బ తగ్గుతుంది.

## చిన్నవయసులోనే క్రమశిక్షణతో పెంచాలి..

"బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు (వృద్ధుడైనప్పుడు) దాని నుండి తొలగిపోడు" (సామెతలు 22:6), "చిన్నబిడ్డలను నాయొద్దకు రానియ్యుడి, వారి నాటంకపరచవద్దు, దేవునిరాజ్యము ఈలాటివారిదే" (మార్కు 10:14). ప్రస్తుతం విద్యార్థులకు వేసవి సెలవులు ఆరంభం అయ్యాయి.

దీంతో అనేక చోట్ల విబిఎస్ (వెకేషన్ బైబిల్ స్కూల్) జరుగుతున్నాయి. పిల్లలు చిన్నవయసులోనే యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలి. అందుకే ప్రతి చర్చిలోనూ పిల్లలకోసం ప్రత్యేక "సండే స్కూల్ ఉంటుంది. పిల్లలు అక్కడ బైబిల్ కథలు, మిషనరీల కథలు వినడం, యాక్షన్ సాంగ్స్, బైబిల్ వాక్యాలను నేర్చుకోవడం వంటివన్నీ ఉంటాయి. ప్రస్తుతం విబిఎస్ గురించి ప్రత్యేకంగా చిన్నపిల్లల కోసం ఏర్పాటు చేసినవి. కాబట్టి పిల్లల్ని విబిఎస్కు తప్పనిసరిగా తల్లిదండ్రులు పంపాలి. దేవుడియందు భయభక్తులు, క్రమశిక్షణ గల జీవితం, నైతిక విలువలు వంటివెన్నో నేర్చుకునే అవకాశం ఉంటుంది.



పిల్లలు చిన్నవయసులో ఏదైతే నేర్చుకుంటారో పెద్దవారైనప్పుడు దాన్ని మర్చిపోరు. అందుకే బాలుడు (పిల్లలు) నడవాల్సి న మార్గంలో వారిని నేర్పించాలి. పెద్దవారైనప్పుడు ఎంత చెప్పినా వినిపించు కోరు. దేవుడు పిల్లల్ని ఎంతో ప్రేమిస్తున్నాడు. కాబట్టి ప్రతి పిల్లవారిపట్ల మనం శ్రద్ధకలిగి, పిల్లలకు దేవుడి వాక్యాన్ని బోధిస్తూ, వారు రక్షణ పొందేలా మనవంతు కృషి చేద్దాం.

**- పి.వాణిపుష్ప**

## ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టుపైన'



సుమంత్ ప్రభాస్, సుభాష్ చంద్ర, రెడ్ పప్పర్ ప్రొడక్షన్స్ గోదారి గట్టుపైన ట్రైలర్ ఏప్రిల్ 27న రిలీజ్ యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా గోదారి గట్టుపైన తో అలరించబోతున్నారు. సుభాష్ చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే టీజర్, సాంగ్స్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు. గోదారి గట్టుపైన ట్రైలర్ ఏప్రిల్ 27న లాంచ్ చేయనున్నారు. ట్రైలర్ అనౌన్స్మెంట్ పోస్టర్ లో సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ క్యూట్ రొమాంటిక్ వైబ్ తో కనిపించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి నాగ వంశీ కృష్ణ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని సాయి సంతోష్, ప్రొడక్షన్ డిజైన్‌ను ప్రవాల్య, ఎడిటింగ్‌ను అనిల్ కుమార్ పి, సౌండ్ డిజైన్‌ను నాగార్జున తల్లపల్లి నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం మే 8న వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది.

## 'కన్న' టీజర్ లాంచ్

మాధురి ప్రజెంట్స్, పాషనేట్ ఫిలిం మేకర్స్, సినిమాటిక్ విజువల్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం కన్న.



ఎస్ఎన్ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం కన్న టీజర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మఖ్యఅతిథిగా హీరో చైతన్య రావు, హీరో కార్తిక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, మంజు వెంకట్, సినిమా యాక్టర్స్, టెక్నీషన్స్ తదితరులు పాల్గొన్నారు. చైతన్యరావు చేతులు మీదుగా విడుదలైన కన్న టీజర్ విడుదల అయింది. ఈ చిత్రాన్ని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ టీజర్ లాంచ్ కార్యక్రమంలో హీరో కార్తీక్ శివన్, హీరోయిన్ గీతికా రథన్, కిట్టయ్య, రూపేష్, ప్రేమ్ కృష్ణ , సూరజ్, రామ్ పటాస్, వేణు, డైరెక్టర్ నాని కాసరగడ్డ, రవీంద్ర, వెంకీ, మురళి, బంటు, మంజు వెంకట్, దేవా, బృందావనం మూవీ టీమ్, మేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాక్టర్ వెంకీ మాట్లాడుతూ... ఇది చిన్న సినిమా కావచ్చు కానీ అందరు గుర్తు పెట్టుకునే సినిమా అవుతుంది అన్నారు. ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. హీరోయిన్ గీతికా రథన్ మాట్లాడుతూ..టీజర్ చుస్తే చిన్న సినిమాలా అనిపించడం లేదన్నారు. ఈ సినిమాలో తాను సత్య పాత్ర పోషించినట్లు చెప్పారు. ఈ మూవీ చూసిన తరువాత అందరూ తనను సత్య అని గుర్తుపెట్టుకుంటారు అని చెప్పారు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి కి థాంక్స్ చెప్పారు. అందరు సినిమాకు సపోర్ట్ చేయాలని కోరారు. హీరో కార్తిక్ శివన్ మాట్లాడుతూ.. పిలవగానే వచ్చిన హీరో చైతన్య రావుకు థాంక్స్ చెప్పారు. ప్రస్తుతం తనకు ఏ సినిమా బ్యాగ్రౌండ్ లేదన్నారు. ఇప్పటి వరకు తన వెన్నంటి నడిపిన తన తండ్రినే తనకు బ్యాగ్రౌండ్ అని చెప్పారు. అలాగే సినిమా చుసిన తరువాత ఈ మూవీ తనకు బ్యాగ్రౌండ్ అవుతుందని చెప్పారు. ఈ సినిమా అందరికి కనెక్ట్ అవుతుందని చెప్పారు. క్రికెట్, లవ్, ఎమోషనల్ స్టోరీ ఈ మూడు ఎమోషన్స్ ప్రధానంగా సినిమాలో చూపించినట్లు చెప్పారు. ఇక ఈ కన్న చిత్రం పరిశ్రమలో నిలిచిపోతుంది చెప్పారు.

## తెర



## వాలా హౌస్‌ఫుల్ రన్ కావడం ఆనందం

### సక్సెస్ మీట్ లో సుప్రీం హీరో సాయి దుర్గతేజ్

వాలా థియేటర్స్ లో చూసి చాలా ఎంజాయ్ చేశాను. సినిమా ఇంకా పెద్ద విజయాన్ని సాధిస్తుంది: హీరో నిఖిల్ సిద్ధార్థ్ కేరళ బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన మలయాళ సంచలనం ఖివాలా ఖి ఇప్పుడు తెలుగులోనూ యూనానిమస్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. సావిన్ శీతి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హాషీర్ బీ, అలన్ బిన్ సిరాజ్, అజిన్ జాయ్, వినాయక్ జు వంటి యువ నటీనటులు ఆకట్టుకున్నారు. సాహు గారపాటి తన ఖిషైన్ స్క్రీన్స్ఖి బ్యానర్‌పై, విపిన్ దాస్, హారిస్ దేశం, శి.తీ. అనిష్, ఆదర్శ్ నారాయణ్, ఐకాన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మించిన ఖివాలా 2ఖి తెలుగులో ఈ నెల 24న థియేటర్లలో విడుదలై అద్భుతమైన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ యూనానిమస్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ లో నిర్వహించారు. ఈ వేడుకకు సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్, హీరో నిఖిల్ సిద్ధార్థ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సక్సెస్ మీట్ లో సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. ˇవాలా2౹ టీమ్ అందరికీ అభినందనలు. ఈ సినిమా వర్డ్ ఆఫ్ మోత్‌తో పికప్ అయింది. షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఇలాగే అన్ని షోలు ఫుల్ కావాలని కోరుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులకు చాలా మంచి మనసుంది. అన్ని సినిమాలు చూస్తారు, ప్రోత్సహిస్తారు. మంచి సినిమాకి ఎలాంటి సరిహద్దులు ఉండవు. మంచి సినిమాను అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సాహు గారు ఈ సినిమాతో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. మీ అందరి సపోర్ట్ తో తెలుగులో కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ త్వరలోˇస్వయంభూ౹తో వస్తున్నారు. ఆయనకు కూడా ఆల్ ది వెరీ బెస్ట్. నిఖిల్ సిద్ధార్థ్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. నేను ఈ సినిమా థియేటర్‌లో చూసాను. ప్రతి క్యారెక్టర్‌ను చూసి చాలా ఎంజాయ్ చేశాను. థియేటర్‌కు వెళ్లినప్పుడు.. మెల్లగా థియేటర్ మొత్తం హౌస్‌ఫుల్ అయింది. ఇది పెద్ద సక్సెస్. ఒక ప్రేక్షకుడిని థియేటర్‌కు తీసుకురావడం అంత ఈజీ కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల హౌస్‌ఫుల్స్ పడుతున్నాయి. నేను కడుపుబ్బ నవ్వుకున్నాను. కొన్ని కామెడీ బ్లాక్స్ అదిరిపోయాయి. ప్రతి క్యారెక్టర్ చాలా సహజంగా కనిపించింది. హ్యాపీడేస్ మలయాళంలో మంచి ఆదరణ పొందింది. అక్కడకి వెళ్ళినపుడు ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. అది మంచి జకాలేజ్ స్టోరీ. వాలా కూడా కాలేజ్ బ్యాక్ డ్రాప్ లో వచ్చి ఆదరణ పొందడం ఆనందంగా వుంది. మలయాళంలో పెద్ద హిట్. తెలుగులో కూడా అదే స్థాయిలో ఆడాలని కోరుకుంటున్నాను.

## 'మందాడి' శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు..

సుహాస్, సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మండాడ్గి. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టైటిల్ పోస్టర్లతో అందరిలోనూ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ఈ సినిమా అంతా కూడా తీరప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో సాగుతుంది. ఇక ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మిస్తోంది. మదిమారన్ పుగళేంది తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఎంతో సుదీర్ఘమైన, సవాలుతో కూడిన షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు. ప్రతీదీ రియలిస్టిక్‌గా ఉండాలన్న ఉద్దేశంలో రియల్ లొకేషన్స్‌లో ఎంతో శ్రమించి షూటింగ్ చేశారు. ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ సీన్స్, ఒళ్లుగగుర్పొడిచే సెయిల్‌బోట్ రేస్ సన్నివేశాలు ఇలా ఎన్నెన్నో ఈ చిత్రంలో ఉన్నాయి. ఇప్పుడు షూటింగ్ కంప్లీట్ అవ్వడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని ప్రారంభించారు. సూరి, సుహాస్‌లు పాత్రలకు తగ్గట్టుగా తమ శరీరాకృతిని, లుక్స్‌ను మార్చుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీతో సుహాస్ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోన్నారు. ఇందులో సుహాస్ ఓ డిఫరెంట్ పాత్రను పోషించారు. ఇక ఈ ప్రాజెక్ట్ కోసం సుహాస్ ఏకంగా వంద రోజుల్ని కేటాయించారు.





## హీరో పుట్టినరోజున చిత్ర కాన్సెప్ట్ పోస్టర్ విడుదల

భజరంగి క్రియేషన్స్, ఆర్ ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ సంయుక్తంగా పాపిరెడ్డి కాలవపల్లి, రామిరెడ్డి అల్లూరి నిర్మాతలుగా రాయలసీమ కడప బ్యాక్ డ్రాప్ లో జరిగిన సరికొత్త ప్రేమ కథతో నూతన చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏపీ04 రామాపురం సినిమాతో ప్రేక్షకుల మన్నన పొందిన దర్శకుడు యు హేమారెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ కేశవ కాలవపల్లి అనే కొత్త హీరోని పరిచయం చేస్తున్నారు. ఈ సినిమాకి వినోద్ వైలా సంగీతం అందిస్తున్నారు. హీరో పుట్టినరోజు సందర్భంగా సినిమా కాన్సెప్ట్ పోస్టర్ను మూవీ టీం విడుదల చేసింది. ఇతర నటీనటులు,

సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని జూన్ మొదటి వారం నుంచి షూటింగ్ మొదలవుతుందని మూవీ టీం పత్రికా ముఖంగా తెలియజేసింది.

## పూరి జగన్నాథ్ స్లమ్ డాగ్ స్పెషల్ ఫిల్మ్

సినీ పరిశ్రమలో 26 ఏళ్లు పూర్తి చేసుకున్న డైరెక్టర్ పూరి జగన్నాథ్ స్లమ్ డాగ్ స్పెషల్ ఫిల్మ్ గా గుర్తుండిపోతుందని ప్రశంసల వర్షం కురిపించిన విజయ్ సేతుపతి ఫుల్ స్వింగ్ లో జరుగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ రిలీజ్ కు రెడీ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ స్టార్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ స్లమ్ డాగ్ షూటింగ్ పూర్తైంది. ప్రస్తుతం అన్ని భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 33 టెంపుల్ రోడ్ అనే గ్రిప్పింగ్ ట్యాగ్‌లైన్‌తో ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి మోహన్ పిక్చర్స్ జెబి నారాయణరావు కొండ్రోల్లాతో కలిసి నిర్మిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బద్రీ సినిమాతో దర్శకుడిగా పరిచయమైన పూరి జగన్నాథ్, ఆ సినిమా విడుదలై 26 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ సేతుపతి తన దర్శకుడిని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో స్పెషల్ పోస్ట్ షేర్ చేశారు.



# రన్స్ తుఫాన్‌లో పంజాబ్ రారాజు




**ఢిల్లీ:** 265 రన్స్ టార్గెట్... ఇక పంజాబ్ కింగ్స్‌కు తొలి ఓటమి ఖాయమని అంతా భావించారు. కానీ ఛేజింగ్‌లో 265 రన్స్‌ను ఉఫ్‌మనిపించింది. మొదట ప్రభ్ సిమ్రాన్‌సింగ్ (76; 26 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లు), ప్రియాంశ్ ఆర్య (43; 17 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) విధ్వసంకు శ్రేయాస్ అయ్యర్(36 బంతుల్లో 71నాటౌట్; 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్ తోడవడంతో అసాధ్యం సుసాధ్యమైంది. ప్రత్యర్థి 265 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినా.. ఏ మాత్రం బెదరకుండా 7 బంతులు మిగిలుండగానే టార్గెట్‌ను పూర్తి చేసింది. ఐపీఎల్ చరిత్రలో ఇదే రికార్డు ఛేదన. ఆరు వికెట్ల తేడాతో గెలుపొందిన పంజాబ్ కింగ్స్.. ఈ సీజన్‌లో ఓటమి ఎరుగని జట్టుగా కొనసాగుతోంది.

పంజాబ్‌కు ప్రభ్‌సిమ్రాన్, ప్రియాంశ్ అదిరే ఆరంభం ఇచ్చాడు. ఎడాపడా సిక్స్‌లతో విరుచుకుపడడంతో పవర్‌ప్లేలో ఏకంగా 116 రన్స్ వచ్చాయి. ఇన్నింగ్స్ తొలి బంతికే ప్రియాంశ్ సిక్స్ బాదితే.. చివరి బంతికి ప్రభ్‌సిమ్రాన్ స్టాండ్స్‌లోకి ఆడాడు. తొలి ఓవర్లో 15, రెండో ఓవర్లో 21, మూడో ఓవర్లో 20, నాలుగో ఓవర్లో 27, అయిదో ఓవర్లో 9 రన్స్, ముకేషన వేసిన ఆరో ఓవర్లో పభ్ర్ సిమ్రాన్ ఆరు ఫోర్లు బాది 24రన్స్.. ఇలా పరుగుల వరద పారించారు. ఇక్కడే పంజాబ్ కింగ్స్ విజయానికి బాటలు పడ్డాయి. ఆ తర్వాత శ్రేయాస్ కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో 18.5 ఓవర్లలోనే4 వికెట్లు కోల్పోయి బిగ్ టార్గెట్ అందుకుంది.

**67 బంతుల్లో 152; 16 ఫోర్లు, 9 సిక్స్‌లు**
**29 బాల్స్ తొలి ఫిఫ్టీ, 18 బాల్స్ రెండో ఫిఫ్టీ**
**19 బంతుల్లో మూడో ఫిఫ్టీ**

ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ విశ్వరూపం ప్రదర్శించాడు. పంజాబ్ బౌలర్లను రఫ్ఫాడించాడు. బౌండరీలు, సిక్స్‌ల వరం కురిపించాడు. అతడు బ్యాటింగ్ ధాటికి పంజాబ్ ఫీల్డర్లు కేవలం ప్రేక్షక పాత్ర మాత్రమే పోషించాల్సి వచ్చింది. రాహుల్‌ను ఔట్ చేయడం ఎవరి తరం కాలేదు. ఈ క్రమంలో రాహుల్ కేవలం 47 బంతుల్లోనే ఆరో ఐపీఎల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఈఐపీఎల్ సీజన్‌లో రాహుల్‌కు తొలి సెంచరీ. ఓవరాల్‌గా కేవలం 67 బంతుల్లో 152 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ విధ్వంసకర సెంచరీతో రాహుల్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించాడు. ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన భారత క్రికెటర్‌గా రాహుల్ నిలిచాడు. ఈ క్రమంలో అభిషేక్(141)ను అధిగమించాడు. క్రిస్ గేల్(175 నాటౌట్), బ్రెండన్ మెకల్లమ్(158) ముందున్నారు. ఓపెనర్ నిశ్శంక 11 పరుగులకే ఔటైన దశలో క్రీజులోకి వచ్చిన నితీష్ రాణా(44 బంతుల్లో 91)తో కలిసి కేఎల్ రెండో వికెట్‌కు ఏకంగా 204 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పవర్‌ప్లేలో 68 రన్స్ చేసిన ఈ జోడీ, ఆ తర్వాత కేవలం 9 ఓవర్లలోనే 189 పరుగులు పిండుకున్నారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 2వికెట్లకు 264రన్స్ చేసింది. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇదే అత్యధిక స్కోరు.

## ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

| చెన్నై చిదంబరం స్టేడియం | | లక్నో ఏకనా స్టేడియం | |
|---|---|---|---|
| చెన్నై సూపర్ కింగ్స్ V/S గుజరాత్ టైటాన్స్ | మధ్యాహ్నం 3.30 గం.లకు | లక్నో సూపర్ జెయింట్స్ V/S కోల్‌కతా నైట్‌రైడర్స్ | రాత్రి 7.30 గం.లకు |

# వైభవ్ సెంచరీ మోత



**జైపూర్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జైపూర్ వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(37 బంతుల్లో 103 రన్స్; 5 ఫోర్లు, 12 సిక్స్‌లు) విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. మరోసారి విశ్వరూపాన్ని చూపుతూ ఎస్ఆర్‌హెచ్ బౌలర్లను ఉతికారేశాడు. హింజ్ వేసిన తొలి ఓవర్లోనే సిక్స్‌ల మోత మోగించాడు. డీప్ మిడ్‌వికెట్ మీదుగా సిక్స్ బాది పరుగుల ఖాతా తెరిచిన వైభవ్.. ఆ తర్వాత మూడు బంతుల్ని కూడా స్టాండ్స్‌లోకి పంపాడు. ప్యాట్ కమిన్స్‌కు సైతం చుక్కలు చూపించాడు. అతని తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు. ఆ తర్వాత సకిబ్ బంతిని సిక్స్ బాది 15 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. వైభవ్ ఈ ఏడాది సీజన్‌లో హాఫ్ సెంచరీ కేవలం 15 బంతుల్లో పూర్తి చేయడం ఇది మూడోసారి.

ఆ తర్వాత కడా అదే జోరు కొనసాగిస్తూ ఫోర్లు, సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. 14వ ఓవర్లో 6, 4, 6తో శతక్కొట్టాడు. 36 బంతుల్లో మెరుపు సెంచరీ సాధించాడు. సవాయి మాన్‌సింగ్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో వైభవ్ పలు అరుదైన రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు.

ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో 1000 పరుగుల మైలురాయిని అందుకున్న అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఐపీఎల్‌లో అత్యధిక సార్లు 15 లేదా అంతకంటే తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా వైభవ్ రికార్డులకెక్కాడు. అదేవిధంగా ఇది ఐపీఎల్‌లో మూడో ఫాస్టెస్ట్ సెంచరీ. తొలి స్థానంలో క్రిస్ గేల్(30) ఉండగా.. సెకెండ్ ప్లేస్‌లో సూర్యవంశీ(35)నే ఉన్నాడు.

## క్యాచ్ జారిందా.. మ్యాచ్ ఫాయే!

(వార్త క్రీడా విభాగం)

అరుణ్ జైట్లీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన షార్ట్ డెలివరీని కేఎల్ రాహుల్ పుల్ షాట్ ఆడాడు. డీప్ స్క్వేర్ లెగ్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న శశాంక్ సింగ్ వైపు ఆ బంతి నేరుగా వెళ్ళింది. అత్యంత సులభమైన ఆ క్యాచ్‌ను పట్టుకోవడంలో శశాంక్ విఫలమయ్యాడు. క్యాచ్ వద లడమే కాకుండా ఆ బంతి కాస్తా బౌండరీకి వెళ్లడంతో పంజాబ్ జట్టుకు డబుల్ షాక్ తగిలింది. ఈ తప్పు చూసిన అర్ష్‌దీప్ తీవ్ర నిరాశకు గురవ్వగా, స్టాండ్స్‌లో ఉన్న ప్రీతి జింటా ముఖం కూడా వాడిపోయింది. డగౌట్‌లో కోచ్ రిక్కీ పాంటింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. శశాంక్ ఇచ్చిన లైఫ్ లైన్‌తో కేఎల్ రాహుల్ ఏకంగా 152 రన్స్ చేశాడు. గుజరాత్ బౌలర్లను చెడామడా బాదుతూ 67 బంతుల్లోనే ఈ స్కోరు చేశాడు. నితీష్ రాణాతో కలిసి 220 రన్స్ భాగస్వామ్యంతో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఏకంగా 264 రన్స్ సాధించిపెట్టాడు. గత లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో కూడా శశాంక్ ఏకంగా మూడు క్యాచ్‌లు వదిలేశాడు.

గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లోనూ ఇలాగే జరిగింది. విరాట్ కోహ్లీ.. మహ్మద్ సిరాజ్ వేసిన తొలి ఓవర్లో ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను మిడాన్‌లో వాషింగ్టన్ వదిలేయడం మ్యాచ్ ఫలితాన్నే మార్చేసింది. అప్పటికి కోహ్లీ పరుగుల ఖాతా కూడా తెరవలేదు. క్యాచ్ పట్టి వుంటే కోహ్లీ గోల్డెన్ డకౌట్ అయ్యేవాడు. సుందర్ ఇచ్చిన లైఫ్ లైన్‌తో విరాట్ కోహ్లీ ఆ తర్వాత చెలరేగిపోయాడు. 44 బంతుల్లోనే 81 రన్స్ సాధించాడు. 206 పరుగుల లక్ష్య ఛేదనలో కోహ్లీకి దొరికిన ఈ లైఫ్.. ఆర్సీబీకి 5 వికెట్ల విజయాన్ని అందించింది. సాయి సుదర్శన్ సెంచరీ వృధా

## ఆర్బీఎల్ డిపాజిట్లు 1.39 లక్షల కోట్లు
## నికరలాభం 234శాతం హైక్

**ముంబయి, ఏప్రిల్ 25:** ప్రైవేటు రంగంలోని ఆర్బీఎల్ బ్యాంకుశనివారం త్రైమాసిక ఫలితాలుప్రకటించింది. నాలుగో త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం రూ.230 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 69 కోట్లుమాత్రమే ఆర్జించిన బ్యాంకు ఈసారి 234శాతం లాభాలు పెంచుకోగలిగింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం ఈ త్రైమాసికంలో ఏడు శాతం పెరిగి రూ.1671 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్ కూడా 4.41 శాతంగా ఉంది. అదే గత ఏడాది నాలుగో త్రైమాసికంతో పోలిస్తే తగ్గింది. గత ఏడాది 4.89శాతంగా ఉంది. మూడో త్రైమాసికంలో అయితే 4.63శాతంగా నమోదయింది. బ్యాంకు కేటాయింపులు కూడా 14శాతం తగ్గాయి. రూ.639 కోట్లకు చేరినట్లు బ్యాంకు ఈడీ జైదీప్ ఐయ్యర్ తెలిపారు. ఇక బ్యాంకు డిపాజిట్లు 25శాతం పెరిగి రూ.1.39 లక్షలకోట్లుగా ఉంది. కరెంటుఖాతా, సేవింగ్స్ ఖాతా డిపా జిట్ల కూడా 23శాతం పెరిగి 46,723కోట్లుగా ఉంటే కాసా నిష్పతి 33.6 శాతంగా ఉంది. అడ్వాన్సులు కూడా 23శాతంపెరిగి రూ.1.14 లక్షల కోట్లుగా ఉన్నాయి. రిటైల్ అడ్వాన్సులు 20శాతంపెరిగి రూ.67,119 కోట్లు వరకూ ఉన్నాయి. హోల్‌సేల్ అడ్వాన్సులు 28శాతంపెరిగి రూ.47,112 కోట్లు కాగా రిటైల్ నుంచి హోల్‌సేల్ వరకూ మిశ్రమంగా 59.41శాతం ఉన్న ట్లు తెలిపింది. ఇక బ్యాంకు నిరర్థక ఆస్తులుపరంగా జిఎన్‌పిఎలు 1.45శాతంగా ఉంటే నికర నిరర్థక ఆస్తులు 0.39శాతంగా ఉన్నాయి. బ్యాంకు క్యాపిటల్ అడక్వసీ రేషియో 14.25 శాతంగా ఉంది. బ్యాంకులో ఎమిరేట్స్ ఎన్బీడీ వాటా కొనుగోలుతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టి పెరిగింది. మూలధనం పెరగడంతో విలువలు, పరిమాణం పరంగా కూడా ఆస్తి అప్పులపట్టీ మరింత స్థిరంగా కొనసాగిందని ఎండిస ఇఇఒ సుబ్రహ్మణ్య తెలిపారు

## రహేజా డెవలపర్లపై ఇడి దాడులు

**ముంబయి, ఏప్రిల్ 25:** ఇళ్లకొనుగోలు దారులనుంచి వసూలుచేసిన సొమ్ముకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రహేజా డెవలపర్స్ రియల్ ఎస్టేట్ కంపెనీపై ఈడీ అధికారులు దాడులు సమగ్ర సోదాలునిర్వహించారు. మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తుచేపట్టింది. ఢిల్లీ, ఎన్సీఆర్ పరిధిలోని కంపెనీ కార్యాలయాలు బోర్డుసభ్యుల ఇళ్లు కార్యాలయాల్లో ఓదాలునిర్వహించింది. ఇళ్లకొనుగోలుదారులనుంచి సొమ్ములు తీసుకుని వారికి ఫ్లాట్లు కేటాయించలేదని రహేజా రేవంత నిర్మా ణాలపై స్పష్టత లేదన్న ఆరోపణలు ఫిర్యాదులు రావడంతో ఢిల్లీ జోన్ ఈడీ తనిఖీలుప్రారంభించింది. మొత్తం ఏడు నివాసాల్లో ఈడీ తనిఖీలుజరిపింది. రహేజా డెవలపర్లు, డైరెక్టర్లు, అనుబంధ సంస్థలపైనా దాడులు నిర్వహించారు. అయితే ఈ జాప్యానికి సంబంధించి రహేజా ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వపరమైన మౌలికవనరుల కొరతతో కొంతమేర జాప్యం జరిగిందని తెలిపింది. రేవంత ప్రాజెక్టులో ఎలాంటి అవినీతిలేదని కస్టమర్లనుంచి వచ్చిన వసూళ్ల కంటే ఎక్కువే కంపెనీ పెట్టుబడులుపెట్టిందని రెరా పర్యవేక్షణతో కూడిన ఫోరెన్సిక్ ఆడికూడా నిర్వహించినట్లు తెలిపింది. 61 అంతస్తుల రేవంత ప్రాజెక్టులో మంచినీరు, విద్యుత్; సీవరేజి, ఫైర్‌ఫైటింగ్ వ్యవస్థలు పూర్తిస్థాయిలో కాలేదని అధికారులు ఇందుక సంబంధించి మౌలికవనరులు అందించాలని కోరింది.

## 9శాతం క్షీణించిన యాక్సిస్ లాభం

**ముంబయి, ఏప్రిల్ 25:** దేశంలోని మూడో అతిపెద్ద ప్రైవేటు బ్యాంకుగా నిలిచిన యాక్సిస్‌బ్యాంకు నికర లాభాల్లో క్షీణించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.7117 కోట్లు ఆర్జించిన బ్యాంకు ఈ త్రైమాసికంలో రూ.7071 కోట్లు సాధించి 9 శాతం క్షీణతను నమోదు చేసింది. బ్లూంబర్గ్ వంటి సంస్థల అంచనాలను మాత్రం బ్రేక్‌చేసింది. రూ.6958 కోట్లు రాగలదని ఈ సంస్థ అంచనావేసింది. ఈ త్రైమాసికంలో పన్నుల చెల్లింపులు కూడా తగ్గాయని, రూ.2193.2 కోట్లు తగ్గినట్లు బ్యాంకు ప్రకటించింది. నికరవడ్డీ మార్జిన్ ఐదుశాతంపెరిగి రూ.14,457 కోట్లకు చేరితే గత త్రైమాసికం కంటే స్వల్పంగా తగ్గి 3.62గా నమో దయింది. బ్యాంకు స్థూల నిరర్ధక ఆస్తులు మొత్తం అడ్వాన్సుల్లో 1.23శాతంగా ఉన్నాయి అలాగే నికర నిరర్ధక ఆస్తులు కూడా 0.37శాతంగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది. బ్యాంకు తక్షణ కేటా యింపులకింద గత ఏడాది రూ.1359 కోట్లుకేటాయిస్తే ఈసారి రెట్టింపు మొత్తం అంటే రూ.3522 కోట్లు కేటాయించింది. బ్యాంకు అడ్వాన్సులు కూడా రూ.12,33,570 కోట్లుగా ఉన్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.